చూస్తుంటే అవి కోపరేటివ్ సంస్థలా లేక కోపరేటివ్ ఎస్టేటులా అనే అనుమానం నాకే కాక ఇక్కడ వున్నవారందరకూ కలుగుతున్నది. అసలు షేర్‌హోల్డర్ అనే వానికి ఒకసారి షేర్ కట్టిన తరువాత కోపరేటివ్ సొసైటీలు నడపటంలో కాని, విధానాలు నిర్ణయించటంలో కాని ఒక పాత్ర వున్నదా, వానిని కన్‌సల్ట్ చేస్తున్నారా అని అడుగుతున్నాను. సంవత్సరానికి ఒకసారి జనరల్ బాడీ మీటింగ్ పెడుతున్నారు. తమకు అవసరమైనప్పుడు, బైలాస్ పెట్టవలసివచ్చినప్పుడు జనరల్ బాడీని పిలవటం తప్ప ప్రధానమైన పాలసీలను నిర్ణయించటానికి పిలవటంలేదు. ఈ విధంగా కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు వున్నాయని చెప్పటానికి విచారిస్తున్నాను. ఇక డైరెక్టరుగా ఎన్నిక కావటానికి ప్రతి షేర్‌హోల్డర్‌కు అవకాశం లేదు. పది షేర్స్ కట్టగల్గిన ఆస్థిపరునికే డైరెక్టరుగా ఎన్నికయే అవకాశం వుంది. ఆ తేడా ఎందుకు చూపవలసివచ్చిందని అడుగుతున్నాను. బీద రైతుకు డైరెక్టరుగా నిలబడే హక్కు లేదని ప్రభుత్వం ఎందుకు భావించాలి? సామాన్యమైన రైతు ఎంతో జాగ్రత్తగా చెరుకును పండించుకొంటూ ఫ్యాక్టరిని సక్రమమైన పద్ధతిలో నడపాలనుకొన్నా అతనికి చోటు లేకుండా కేవలం డబ్బు వుండి పది షేర్లు కట్టగల్గిన వారికే డైరెక్టరుగా ఎన్నికయి సర్వహక్కులు ధారాదత్తం చేసే అవసరం ఎందుకు కల్గిందని అడుగుతున్నాను. ఇది ప్రధానమయిన లోపం. ప్రతి షేరు హోల్డర్‌కు డైరెక్టరుగా నిలబడే హక్కువుండాలని కోరుతున్నాను. దానికి బైలాస్‌లో చూద్దామని కాకుండా ఈ బిల్లులోనే సవరణ తీసుకువచ్చి ఒక్క షేర్ వున్నా డైరెక్టరుగా పోటీ చేసే హక్కు ఆ షేర్‌హోల్డర్‌కు కల్గించటానికి ప్రభుత్వం అంగీకరించాలని కోరుతున్నాను.

ఇక సీక్రెట్ బాలట్ విషయం వుంది. సెలక్ట్ కమిటీలో సీక్రెట్ బాలెట్ వుండాలనే సవరణ పెట్టినప్పుడు అది త్రోసివేయబడిందని డిసెంట్ నోట్ చదివితే తెలిసింది. మిగతా అన్ని సొసైటీలకు సీక్రెట్ బేలట్ ఎంత అవసరమో షుగర్ ఫాక్టరీలకు అంతకంటె ఎక్కువ అవసరమని నేను అనుకొంటున్నాను. నాకు తెలిసినంతవరకు మెంబర్స్ కాని వారిని, ఫ్యాక్టరీకి సంబంధం లేనివారిని కొన్ని వందలమందిని తీసుకువచ్చి ఎదురుగా కూర్చోపెట్టి వారికి రాంగ్ పాసెస్ ఇచ్చి బోగస్ పాసెస్ ఇచ్చి వారు చెప్పిన వారికి చేతులు ఎత్తేటట్లుగా ఏర్పాట్లు చేసుకొంటున్నారు. అటువంటి పరిస్థితులలో సీక్రెట్ బాలట్ పెట్టకపోతే కోపరేటివ్ ఉద్యమం యొక్క లక్ష్యమే దెబ్బతింటుంది; అది సక్రమంగా నడవటానికి అవకాశం వుండదని నేను ఫీల్ అవుతున్నాను.

ఇక, ఎక్కౌంట్స్ విషయం చూస్తే చాలా అన్యాయంగా అక్రమంగా తప్పులతో కూడి వుంటున్నాయి. నాకు కొన్ని సంఘటనలు తెలుసు. ఒకచోట ఒక డైరెక్టరుగారు నాలుగు సంవత్సరాల క్రితం నేను షేర్స్ కట్టించేటప్పుడు 2,500 రూపాయలు నాకు ఖర్చు అయినది కాబట్టి ఆ బిల్లును నాలుగు సంవత్సరాల తరువాత పాస్ చేయించుకొన్నాడు. అదేవిధంగా మరో సందర్భంలో బాధ్యత గలిగిన ఒక డైరెక్టరు, ఒక పెద్దమనిషి షేర్ కాపిటల్‌లో 1,300 రూపాయలు తన దగ్గర పెట్టుకొని వడ్డీలకు ఇస్తూ నాలుగు సంవత్సరాల తరువాత ఆఫీసర్లు చెక్ చేస్తారనే భయంతో జమచేసిన సంగతి మా దృష్టికి వచ్చింది. మొలాసిస్‌ను బానెస్ తమ స్వంత వ్యాపారంగా ఉపయోగించుకొంటున్నారు. ఒకచోట ఒక షుగర్ ఫ్యాక్టరీలో వున్న మొలాసిస్ ఇంకిపోయిందని చెప్పాడు ఒక ప్రబుద్ధుడు. మొలాసిస్ అంతా ఇంకిపోయిందంటే అది వూహించలేని విషయం. మిషనరి పర్చేజింగ్ విషయంలో కమీషన్ తీసుకొంటున్నారని తెలుస్తున్నది.

ఇక, ఆడిట్ విషయంలో కోపరేటివ్ రిజిష్ట్రారు ఆధీనం క్రింద ఒక చీఫ్ ఆడిటర్‌ను వేసి ఆయన క్రింద ఒక డిపార్టుమెంటు వుంటుందని బిల్లులో వుంది. నేను వినయపూర్వకంగా మనవిచేసేది దానివల్ల ఏమాత్రం ప్రయోజనం లేదని, ఫ్యాక్టరీలోని బాస్ ఆయనకున్న అధికారంతో, బలుకుబడితో అక్కడ వున్నప్పుడు ఆ జెయింట్ ఎదుట ఈ చిన్న ఆడిటర్ వెళ్లి నిలబడే స్థోమత వుండదు. అందువల్ల ఈ రోజు మొత్తం గవర్నమెంటు ఆడిట్ ఏవిధంగా జరుగుతున్నదో అదేవిధంగా చేయాలి. క్వాజి గవర్నమెంటు అయినా, సంస్థలలో అయినా కోపరేటివ్ వింగ్ క్రింద కొంతమంది ఆడిటర్స్‌ను వేసి వారిపై అజమాయిషీ మొత్తం ఎక్కౌంటెంట్ జనరల్ క్రింద పెట్టినప్పుడే బాగుంటుంది. పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటీకి కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ యొక్క ఎక్కౌంట్స్ చూసే అవకాశం లేదు. లక్షలకొలది కోట్లకొలది డబ్బు దుర్వినియోగం కాకుండా చూడటానికి ఆవిధంగా చేయటానికి ప్రభుత్వం పూనుకొని దానికి అవసరమయిన ఎమెండ్‌మెంట్ తీసుకువచ్చి అంగీకరిస్తారని నమ్ముతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ కె. వెంకటరత్నం (వుయ్యూరు) : అధ్యక్షా, కోపరేటివ్ మంత్రిగారు ఇప్పుడు ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను పూర్తిగా బలబరుస్తున్నాను. ఇదివరకు అసందిగ్ధంగా వున్న విషయాలన్నిటిని సవరించి సమగ్రమైన బిల్లు, ప్రజలందరకూ ఉపయోగపడే బిల్లు మంత్రిగారు ప్రవేశపెట్టారు. అన్నీ సమగ్రంగా వున్నాయని నేనూ అనను. అయినా మొత్తం మీద ప్రజలకు సంబంధించిన వ్యవహారాలలో, ప్రజలలో ఎక్కువ వ్యాప్తి పొందటానికి, సభ్యత్వం ప్రతివారికి కలుగచేయటానికి,

అనేక అవకతవకలు చేస్తున్న సొసైటీలపై అజ్మాయిషీ వుండటానికి అవసరమయిన క్లాజులు దీనిలో వున్నాయి. దీనిలో కొన్ని లోట్లు గురించి కొంతమంది మిత్రులు చెప్పారు. సహకార రంగంలో పాత చట్టాన్ని అనుసరించి కొందరు కొన్ని చేసివుండవచ్చు. అటువంటివారి మీద యాక్షన్ తీసుకోటానికి ఈ చట్టంలో కొన్ని క్లాజులు ఏర్పాటు చేశారు. దీనిలో అధికారులకు హెచ్చు ప్రాధాన్యత ఇచ్చారన్న దానిలో యదార్థం వున్నప్పటికీ సహకార రంగంలో జరిగే అవినీతిని కంట్రోల్ చేయాలంటే వారికి కొన్ని అధికారాలు వుండవలసినదే. దానిని ఉపయోగించే విధానములో ఎక్కడ అవినీతి వున్నదో అక్కడ వారిని పెట్టుకోవాలి. కాని అట్లా కాక వారు విచ్చలవిడిగా; స్వేచ్ఛగా విహరిస్తున్నారు. అందుకొరకే ఈ చట్టములో Registrar కు అదనంగాఅధికారాలు యిచ్చే clause లను పెట్టారు. వాటిని వీరు; ప్రభుత్వమూ సద్వినియోగం చేయవలసిన అవసరం వున్నదని మనవి చేస్తున్నాను. ఒక్కొక్క గ్రామంలో ఒక్కొక్క సొసైటీ మాత్రమే వుండాలి. రెండు సొసైటీలు వుంటే రేపు మూడు కావాలంటారు. ఆ విధంగా చెత్తచెత్తగా సొసైటీలను పెడితే ప్రయోజనం లేదు. సహకార రంగంలో అనేక రకాలైన సొసైటీలు వున్నాయి. ఒక్కొక్క వెరైటీకి ఒక్కొక్క సొసైటీని పెట్టవచ్చు, అంతేగాని ఒక్కొక్క వెరైటీకి రెండేసి సొసైటీలను పెట్టినందువల్ల లేనిపోని దెబ్బలాటలకు దారితీస్తవి. కృష్ణాజిల్లాలో ఒకే గ్రామంలో రెండు లేబరు కంట్రాక్ట్ సొసైటీసును పెట్టినందువల్ల గందరగోళం జరిగింది. అందువల్ల సొసైటీల మీద కొంత అజమాయిషీ లేకపోతే దుర్వినియోగం అవుతుంది. కొన్నికొన్ని సొసైటీల విషయంలో వేల, లక్షల డబ్బు కాజేసి అమాయకమైన సభ్యులపేర వ్రాసిన ఘటనలు వున్నాయి, నిజానికి సహకార క్రెడిట్ సొసైటీలు గ్రామంలోని రైతులకు ఎంతో ఉపయోగపడతవి. కాని అక్కడ సర్వీసు చేసే మనుషులు వుండాలి. అలాంటివారు ఉన్నచో నాట్ల సమయంలో కోతల సమయంలో శిస్తులు చెల్లించే సమయంలో ఈ క్రెడిట్ సొసైటీలు సెంట్రల్ బ్యాంకు నుంచి డబ్బు తీసుకొనివచ్చి రైతులకు అప్పులు యిచ్చి ఆ తరువాత వాటిని వసూలు చేసుకొనుటకు అవకాశం వున్నది. అందుచేత డిపార్ట్మెంటువారు డబ్బు దుర్వినియోగం చేయనియకుండా జాగరూకతతో వుండాలి. డబ్బు కాజేస్తున్నప్పుడు అధికారులు ఏమాత్రం మీనమేషాలు లెక్కవేస్తున్నా అమాయక ప్రజల పేర్లమీద అప్పులు వ్రాయబడడం వారు అనవసరంగా శ్రమపడడం జరుగుతుంది. ప్రస్తుతం ఈ డిపార్టుమెంటులోని అధికారులు సత్వరచర్యలు తీసుకొనడం జరుగనందున ఈ కోపరేటివ్ డిపార్టుమెంటుకు చెడ్డపేరు వచ్చింది. కంట్రోలు వస్తువుల పంపకం విషయంలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నవి. అందుచేత ఈ సొసైటీలను సక్ర

మంగా నడిపించి యిప్పుడున్న చెడ్డపేరును పోగొట్టుటకు ప్రయత్నం చేయాలి. దావాల విషయంలో ఈ బిల్లులో చక్కని క్లాజులను ఏర్పాటుచేశారు. కాన వెంటనే చర్యతీసుకోడానికి అవకాశం వున్నది. యిక సభ్యత్వం విషయంలో కూడా తప్పనిసరిగా చేర్చుకొనుటకు అవకాశం వున్నది. ఒక ప్రెసిడెంటు చేర్చుకోను అంటే సభ్యత్వం కొరకు అప్లికేషను పెట్టుకున్న రెండు మాసాలలోపల సభ్యత్వం వస్తుంది. కో ఆపరేటివ్ కాన్ఫరెన్సులో జవహర్లాల్ నెహ్రూగారు మాట్లాడుతూ అధికారుల పెత్తనం సహించకూడదని మొన్న ఢిల్లీలో చెప్పారు. నిజమే. కాని అవకతవఃలు చేసి ప్రజలకు ద్రోహం చేస్తూ డబ్బు కాజేసే పెత్తందార్లపై తగిన చర్య తీసుకొనుటకు అధికార్లు వుండవలసిందే. వారు తమ అధికారాలను చలా యించవలసిందే. యిప్పుడు కో–ఆపరేటివ్ డిపార్ట్మెంటు మీద చాలా చెడ్డపేరు వున్నదని బహిరంగంగా చెప్పుటకు నేను విచారిస్తున్నాను. కాబట్టి యిలాంటి అవకతవకలు జరుగకుండా కట్టుదిట్టంగా ఈ సంస్థను నిర్వహించాలని మనవి చేస్తూ ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను.

Sri Ramachandrra Rao Deshpande: Mr. Speaker, Sir, the first and foremost thing that I would like to place before this august House regarding the Bill is that it is the most unconstitutional piece of legislation that has been brought here regarding which I will speak in detail. Apart from the constitutionality of the particular legislation there are also certain provisions which do not sound reasonable and practical. Sir, in this connection I would like to give my impression about the bill by saying that it is the most retrograde type of measure that is being brought for the reason that it is something like concentrating all the powers and functions in the all-powerful Registrar ; not only that ; all the functions of the executive, the legislature, the judiciary and also the hangman are all concentrated together in the Registrar and that cannot be a perfect and valid piece of legislation and I am afraid the very name of the legislation will have to be changed ; instead of calling it a Cooperative Societies Bill, it would be better if we rename it as the Registrar's Estates Bill. Here I would just quote with the advantage certain quotations of V.I.Ps, in connection with cooperation. Sri S.K. Dey,

the Union Minister, while inagurating the 19th Andhra Pradesh Cooperative Conference at Eluru on 13th March, 1960 said: "Andhra Pradesh has shown the way to the rest of the country in the implementation of the democratic decentralisation of power in the sphere of panchayats, samithies and parishads. In the sphere of cooperation also, Andhra Pradesh should set an example to the rest of country by inducing the State Government to divert the powers in favour of the non-official organisations as in the Panchayat Raj." Therefore in view of the expectation and hope that the Union Minister has expressed let us not set a bad example to the country. I am also pointing out certain things which are unconstitutional. This is a piece of legislation which rather tries to take away the Fundamental Rights that have been guarnteed under Article 19 (1) and (4) of the Constitution of India; it also indirectly takes away all the fundamental rights of association and freedom of unions. That being the question, the fundamental thing is as to what exactly is the unconstitutionality of the particular Bill. There should be every possible freedom to every citizen to have associations and unions, without any possible restrictions upon the unions of the society whatsoever and herein we have got a Bill wherein in every possible section at each and every stage we have got restrictions imposed upon the particular society and its functioning to the greatest extent. I will quote Chief Justice Patanjali Sastry as to what are reasonable restrictions that can be imposed by the State in matters of legislation and also regarding curbing of fundamental rights. This is exactly what has not been done in this case. Here I will quote 1952 Supreme Court p. 196, i. e.; the case of The State of Madras vs. V.G. Rao-wherein a full Bench including the Chief Justice Patanjali Sastry has given a decision. This is what the Chief Justice says:

"The right to form associations or unions has such wide and varied scope for its exercise and its curtail-

ment is fraught with such political reactions in the religious, political and economic fields, that the vesting of authority in the Executive Government to impose restrictions on such right without allowing the grounds of such impositions, is a strong element which must be taken into account in judging the reasonableness of the restrictions imposed on the exercise of the fundamental right under Art. 19 (1) (c)."

Then they further laid down a particular policy as to what type of reasonable restrictions should be there and they said further :

"The formula of subjective satisfaction of the Government or its officers with an Advisory Board thrown in to review the materials on which the Government seeks to override a basic freedom guaranteed to the citizen, may be viewed as reasonable only in very exceptional circumstances and within the narrowest limits and cannot receive judicial approval, as a general pattern of reasonable restrictions on Fundamental Rights."

And then again. sir, in the very words of the Supreme Court, I will quote what is the test of reasonableness and after quoting a few things I will give a list of the clauses wherein every type of restriction is sought to be imposed. The test of reasonableness as is enunciated by the Judiciary has been very clearly stated. In 1950 S.C. p. 27- Gopalan versus State of Madras, Justice Das says: "Whether any law has in fact transgressed these limitations is to be ascertained by the court, who is to be the judge of the reasonableness of the particular restrictions." It is not for the Government or the Executive to say what type of restrictions should be there and what curtailment of Fundamental Rights should be there. Here also regarding curtailment of the independent functioning of particular

associations or societies, their Lordships said in the case of Dr. Khare vs. State of Delhi, that the interference or the intermeddling of the Executive of the Government authorities or its officers can be justified only when particular instances and particular exceptional circumstances are given. The conditions are :

Besides both involve an element of emergency requiring prompt steps to be taken to prevent apprehended danger to the public tranquility and authority has to be vested in the Government and its officers to take appropriate action on their own responsibility. These features are however absent in the grounds on which the Government is authorised under Sec. 15 (2) (b) to declare the association unlawful.

Of course, this was in a different context wherein it was an amendment to a different Act and it was declared *ultra vires* and *null and void.* But the principles are very much the same wherein we do not find any reason for this Cooperative Bill and therefore I do not think we have circumstances which can be justified to curtail restrictions or impose restrictions on fundamental rights guaranteeing free functioning of the units and societies. And then sir, I will quote, in the case of Dr. Khare's case, the words of the Supreme Judiciary...one more principle laid down therein specifically for the guidance of the Legislature Department of the States :

"What may be regarded as reasonable restrictions imposed will not be necessarily considered as reasonable under such a statute ..the impugned Act, as the latter is a permanent measure and any declaration made thereunder

would continue in operation for an indefinite period until the Government of India should think it fit to cancel. What is envisaged is for a temporary measure or a temporary enanctment and certain restrictions have been justified. But here we have a piece of legislation which is going to be permanent and which will continue indefinitely and naturally unless the Government comes forward saying that it may be cancelled or that it is not worth continuing. Then only they can do and until then it is the mercy of the Government of India. Therefore, it is not a temporary measure. It is a permanent measure and likely to be continued for an indefinite period. Therefore these reasonable restrictions being put upon these fundamental rights of functioning of the units separately and independently cannot be continued. In this context, I will also bring to the notice of the Speaker and through you Sir, to this House what has been said by Sri J.B. Patel, the Hon' Gen. Secretary of the All India Cooperative Union. I am not quoting any words of mine. But these are the words of experienced and competent men in the cooperative field. While inaugurating the second session of Mysore State Cooperative Concerence, he said: "Every occasion for the revision of the Cooperative Act was taken advantage of for tightening the official control. This would only stultify the cooperative movement". And this was said on 20th October, 1958. Then again I may quote Mr. A. P. Jain former Food Minister. While addressing the 3rd Indian Cooperative Congress at New Delhi on 13th April, he said; "If the cooperative movement in India had to flourish, it must be allowed to function independently". Here is a classic example wherein every section we have got restrictions imposed upon and and where the whole freedom of the society to function, as it liked in an independent manner has been taken away.

When we read the Bill we feel that it is not a cooperative movement but it is something like an administrative movement that is being carried out and again in the words of Sri A. P. Jain, "this is all because although the Britishers have gone, the legacy of their methods still binds us. Finally I will quote the various sections of the Bill wherein we find there are restrictions which are not reasonable but are imposed. These Clauses are 7, 12, 15, 16 (2), 23, 31, 34, and the proviso to Clause 45, Clause 60, 64 and 109. Here again I would just throw some light upon those particular clauses to show to what extent there are restrictions and to prove there is no independence allowed in the functioning of such societies. For example Clause 7 regarding registration of a particular society wherein it is stated that after certain prescribed conditions are fulfilled, the registrar may give the registration. But therein also the discretion is put and even after all these things are completed the Registrar has got the discretion to refuse registration. I fail to understand why there should be the discretion. And if I go on with the list of clauses and the restrictions that are imposed, it would take much longer time, but before I conclude, I would once again bring it to the notice of this House and particularly the Legislature Department and request through you, Sir, that the whole matter may be examined because what I feel is we are not going towards a cooperative movement but we are going in the wrong direction. It may be something else, but it is not cooperative movement. In this connection, I will quote the words of our Prime Minister Pandit Jawaharlal Nehru. Because we have determined to follow the leadership of Nehru, let us not repeat the mistake he committed in respect of this cooperative movement. This is what Mr. Nehru said inaugurating the Third Indian Cooperative Congress in Vignan Bhavan in New Delhi on 12th April, 1958. "His Government was wrong in accepting the recommendations of the All India Rural Credit Survey Committee, namely

that a greater association of the State or interference with the cooperative movement in the country is needed to vitalise it". He further said "the fault is mine" and he has said that he had now realised that the approach of the committee in some respects was not a good or a sound one" "It tended to push the cooperative movement in the wrong direction. There was a tendency of the committee to distrust the common people thinking that they were not competent enough and therefore the Government officials should help them. He further said, "that the Survey Committee Report which the Government had unfortunately accepted, encouraged the tendency on the part of the officials to boss over the people" "We should try to get of it as quickly as we can and aim at small co-operatives without official interference. Again I would quote here from what I read about in the speech of K. D. Malvya, President of the Third Indian Cooperative Conference held in New Delhi. He has specifically given some directions or indications as to what the cooperative movement should be and the cooperative Act should be. I am just reading from his speech: "Secondly the Government assistance given to the cooperatives in every sphere we feel that when the Government gives particular assistance to the societies and unions, it feels as though they are having over-all control over the societies without allowing to function independently......"the Government assistance given to the cooperatives in pursuance of the State policy should not be made a condition for interference directly or indirectly in the affairs of the cooperatives and the guardian aider must not assume the role of a money lender, but should be free to take whatever decision they consider right and must assume full responsibility for the decisions and total changeover in the approach of the Government assistance is thus called for" In this connection, I would only say that not only from the point of view of constitutionality of the Bill that is before us that it should be withdrawn, but also for sound

reasons. I, therefore, feel that the Bill either should be withdrawn and then reframed and redrafted or in the alternative at least it should be referred to a Select Committee afresh to go into the matter and examine it in the light of what I have said and then after inviting public opinion particularly the opion of the cooperators in the field, that the whole matter may be taken up.

There are certain provisions which have power to take away, rather substitute executive justice for judicial justice and which is against the fundamental principles of law. Here we are giving the judicial powers to the Registrar and it is a known principle that the executive justice cannot be a substitute for judicial justice.

(The bell was rung.)

One more submission, Sir. When I spoke about the Village Panchayat Bill, I referred to the rule making power that is given under the provision and that without prejudice to whatever has been done and whatever action has been taken under those rules, those rules will be placed before the House and it is only after the House has either approved or confirmed it or rescinded in that it will take effect. But it is said that these rules will take effect irrespective of the approval or disapproval of the House and therefore what I feel is that the rules should come into force after the approval of the House. I would once again request that the Bill be withdrawn and redrafted or in the alternative be circulated for public opinion and referred to a fresh Select Committee as it is unconstitutional.

Shri P. Anthony Reddy (Anantapur): Our Friend, Mr. Deshpande has been rather very severe in his criticism of the Bill. No doubt there are certain clauses which to a great extent restrict the working of the cooperative societies in this State at all levels, but we should not

forget that unfortunately some of our societies--I mean a great percentage of the societies — have not yet come to that stage when thay can realise their own responsibilities, their own civic responsibilities, their civic rights, and that the need and the benefit of the community is more important than their own personal benefits. Till a stage comes when our citizens realise that the community benefits are more important than the self, that every man has a right as also a duty and responsibility—till that stage is reached—I am sure and I think it is necessary that certain restrictions are necessary for the smooth functioning of the Cooperative societies. But the Departments should not think that they are police just to prosecute and impede the smooth working of the society. They should be there more as guides and some sort of directors by which they could help the society work smoothy and guide them when they are likely to go wrong and interefere only when their help would aid the normal functioning of the society.

I think the Cooperatives to a great extent should try to be of help to the ryots rather than cause frustration to the ryots. At present, Sir, the Cooperative Credit societies usually give short term loans. These short term loans are not helpful to the poor ryots, especially in those areas where failure of crops takes place as in Rayalaseema and some parts of Telangana. At the end of the year when they have to repay the loan, they do not have crops. They must go to a money lender to borrow at high interest and then repay the loan and after two or three months take loan from the Bank. This does not help the poor ryots. I have known cases where the directors of a particular credit society go to big towns and borrow at two, three or even five per cent from money lenders upto 10 or 20 thousands which are dues to the Central Bank and pay to the man and again after two or three months get loan and manage. Does this is

any way help the poor ryot? Therefore, I request the Government that hereafter at least they should see that when they give the loans to the credit societies, they are reduced to the minimum. The only short term loans they would advance are the produce loans. Usually what happens is that when the ryot gets the produce and as he is in need of money, he sells it to a middleman at low prices. After two or four months the very same ryot has to pay much more to buy back the same produce. There is liberal provision in the Central Bank Funds for produce loans. This will go to a great help to the poor ryots. At present 10 to 15 per cent of the credit capacity of the particular society is given as a sort of produce loan. I request the Government hereafter to raise the produce loan provision to at least 30 or 40 per cent to every credit society so that they may come to the rescue of the poor ryot at the time when he needs it most and if this is done, the ryot can wait to sell his produce for a longer period and he can always afford to wait for two or three months for getting a better price for his produce. I therefore, request the Government to make greater provision for produce loans. At present the medium term loans are not even upto 10 per cent .For instance, in our own society where we have credit facilities for 1,50,000, the medium term loan provision is only 10,000. The medium term loan has great advantage to the ryot because every two or three years he can manage to clear the loans. But to pay two thousand at a time is very hard and to pay 600 or 650 a month by selling some of his produce and clear the loan may not be hard for him and he can carry on with the cultivation work. Therefore, there should be greater provision for medium term loan for the existing credit societies. At present the Central Banks are not helping and are not encouraging the rural cooperative stores. Nowadays the Central Banks are diffident to lend any loan to the Cooperative

sales societies in rural areas and for what reasons I cannot understand. In cases where they give some loan they put lot of restrictions and levy an usual interest and then a fee called supervision fee is collected at the rate of 4 annas per cent for the full turnover. For example, if a small society borrows one thousand rupees from the Central Bank and if it does business upto 25,000 rupees, in addition to the interest they pay for the one thousand, they will have to pay at the rate of 4 annas per cent for the 25,000. This works out at the rate of one per cent per month. This means all the cooperative societies in most of the villages are not able to run on well. I, therefore, request the Government that these cooperative sales stores which are working in the rural areas may be encouraged by giving better loan facilities--may not be greater amounts, but with low interest— and easy instalment payments so that they may thrive well and at the same time help to reduce the prices of various articles in the rural areas. If these three suggestions of mine are taken. I am sure, they will to a great extent benefit the poor ryots in the village and will to a great extent help the successful working of the Cooperative movement in the State.

శ్రీ ఎస్ శింగయ్య (అమ్మనబ్రోలు) : అధ్యక్షా, ఈ Andhra Pradesh Co-operative Soeieties Bill 1963 సంర్భంలో చాలామంది సభ్యులు మాట్లాడారు. ఇది గతముకంటె ఎంతో మేలుచేస్తుందని. గతములో ఏలాంటి సౌకర్యాలు, సదుపాయాలు అందని జనానికి, గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి కష్టజీవులకు ఉత్పత్తిదారులకు ఇలాంటివారికి ఎంతో మేలు చేస్తుందని, అట్లా చేయకుండా నిరోధిస్తున్న ఈ క్లాజు లన్నిటినీ అనేక రకాలుగా సవరించి అందరికి అందుబాటులో ఉండేటట్లు మేము చేశామని మంత్రిగారు చెప్పారు. కాని ఆలాంటిదేమీ ఇందులో కన్పడడం లేదు. ఈ సందర్భంలో కొన్ని విషయాలు ప్రభుత్వానికి సభవారికి తెలియపరచదలచుకొన్నాను.

(1) సభ్యుని అర్హతలు :— దీనిలో ఒక వర్గము లేకపోతే ఒక వృత్తి కలిగి ఉండాలి చేర్చుకోడానికి అవేది ప్రధానం, మరి, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలలో

ఉన్న అందరికి అందుబాటులో ఉండాలి, అందరిని చేర్చుకోవాలి అనేది మన ప్రధాని ఉద్దేశము. అటువంటప్పుడు, ఒక వర్గము, లేక ఒక వృత్తి అయినా ఉండాలి అన్నప్పటికీ, గ్రామాలలో అనేకమైన వృత్తిదారులు ఉన్నారు. కుమ్మరి, మంగలి, చాకలి, వ్యవసాయ కూలీలు ఇంకా ఇతరులు అనేక రకాలు ఉన్నారు. మరి వారందరికి అనేక రకాలైన సొసైటీలో చేరడానికి అవకాశం ఉన్నదో లేదో ఈ clause ద్వారా అలాంటి అర్హతను కోల్పోతున్నాము అనే అనుమానం అనే భయము మాత్రము ఉన్నవి. దీనికి సరియైన సమాధానము మంత్రిగారు ఇవ్వాలని నేను ఆశిస్తున్నాను.

(2) ఈ సొసైటీ వల్ల service పొందడానికి సభ్యులకు హక్కు:— అవకాశాన్ని బట్టి అందరికి సర్వీసు పొందడానికి వీలుంటుంది. "అవకాశాన్ని బట్టి" అన్నప్పుడు, మనం ప్రధానంగా ఆలోచించడం ఒకటి ఉన్నది. గత 25, 35 సంవత్సరముల నుంచి మన అనుభవములో ఒకటి చూస్తున్నాము. కొంతమంది అక్కడ అవకాశం ఉన్నవారు, పెత్తనం ఉన్నవారు, పలుకుబడి గలిగినవారు, ఒక సాలె గూడులాగ ఒక గూడు కట్టుకొని వారి అనుచరులకు వారి బంధువులకు అక్కడ అవకాశాలు ఇచ్చి, అంతవరకే అది పరిమితము అవుతుంది; ఈ అప్పులు సొప్పులు వగైరా ఇచ్చేదంతా కాబట్టి అవకాశాన్నిబట్టి అన్నప్పుడు, అలాంటి కొంత మందికే పరిమితం అవుతుంది గాని, విస్తృత ప్రజానీకానికంతకు అందేదానికి ఎక్కడా కూడా guarantee లేదు. విస్తృత ప్రజానీకానికి అలాంటి guarantee ఇవ్వడానికి మనము ఆలోచించాలని నేను చెప్పుతున్నాను. దానిలో ఇంకొకటి ఉన్నది. ఈవేళ అవకాశాన్నిబట్టి, ఆ వచ్చిన డబ్బును 500/- ను పదిమందో పాతికమందో తీసేసుకొంటారు. కాని ఆ గ్రామంలో 500, 5000, 4000 జనాభా ఉన్నప్పుడు, మరి వాళ్ళందరికి కూడా అందవలసిన అవసరం ఉన్నది. మరి ఈ పదిమంది, పాతికమంది ఆ డబ్బు కాస్తా తీసుకొన్నతరువాత, ఇతరులకు అవకాశం లేదు, వారికి అందేది లేదు, వారి బాధ పోయేది లేదు. అసలు 3½ కోట్ల జనాభా ఉంటే, అందుతున్నదేమో 33 లక్షలే. దాదాపు 10 per cent మాత్రమే అందుతున్నది. ఆ 10 per cent అయినా అందన్నందువలన అనేకమంది బాధ పడుతున్నారు. ఒక ఉదాహరణ మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అమ్మనబ్రోలులో చీరాల కోటయ్య అనే అయన కుండలు చేసుకొంటాడు. ఆయన కుండలు చేపుకుంటూ తినాలి. ఆయనకు భార్య, 2, 3 పిల్లలు ఉన్నారు. వాళ్ళు ఏమీ పని చేసేవాళ్ళు కాదు. ఆయనకు loan కావలసి వచ్చింది. ఎవరు ఇస్తారు? ఎవరు ఇవ్వరు, అందుకని ఆయన దగ్గరఉన్న ఒక సవరన్ బంగారు గొలుసును

నాదగ్గర State Bank లో పెట్టమని, loan తెప్పించుకొన్నాడు. కాని, అది తీసుకొన్నతరువాత, తీరా అది చూస్తే, వర్షం పడి ఆ ఆము కాస్తా పోయిందన్న మాట. దానిని మళ్ళీ చేసుకోవాలి, తినాలి. పైగా ఈ అప్పు తీర్చుకోకపోతే, ఆ గొలుసు కాస్త పోతుంది. అందుకని అతను గిద్దలూరు ప్రాంతానికి పోయి అక్కడ ఇంకేదో పనిచేసి ఆ డబ్బును పొదుపుచేసుకొని నాకు ఇస్తే, Gold Control Order ఉన్నదని భయపడి నేను అది తీసుకువెళ్ళి అక్కడ కట్టి, ఆ సొత్తు తీసుకు వచ్చి అతనికి ఇవ్వడం జరిగింది. అట్లాగే అనేకమంది వృత్తిదారులు అంతాకూడా ఈవేళ బ్రతకడం చాలా కష్టంగా ఉన్నది. ఏ వృత్తిలో కూడా వారు బ్రతకడం లేదు. ఒక బర్రెనో, ఒక దున్నతుపోనో మేపుకొని, ఆవిధంగా వచ్చిన 10 రూ. లతో వారు ఏవిధంగా బ్రతుకుతున్నారో, ఏవిధంగా బ్రతకాలో ఆలోచించండి. మరి మనమేమొ socialism అంటున్నాము. క్రిందివాళ్ళను పైకి తీసుకొనివస్తాము అంటున్నాము, అందరికి సమానావకాశాలు ఉండాలని అంటున్నాము. మరి, అటువంటప్పుడు, ఈ క్లాజుద్వారా అందరికి సహాయం అందించడానికి వీలుంటుం దేమో ఆలోచించవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను.

పోతే, కమిటీ ఏర్పాటు :- అందులో ఒక 6, 7 గురు ఉన్నారు. వారే చేరుకొంటారు: వారే ఎన్నికలు జరుపుతారు. దీనికి ప్రత్యేకంగా ఒక body ఉండి జరపడం లేదు. ఈ వేళ పంచాయితీ ఎన్నికలు జరపడం, రేపు ఇంకొకటి జరపడం, అటువంటి పద్ధతిలో ఇదేమీ జరగడంలేదు. నేను చెప్పేది, దామాషాప్రకారం ఈ ఎన్నికలు జరపవలెనని. ఈవేళ గ్రామాలలో అనేకరకాలైన గ్రూపులు, రాజ కీయాలు ఉన్నాయి. వాటికి అతీతంగా ఉండడానికి జనానికి వీలులేదు. అటువం టప్పుడు అక్కడ కాంగ్రెసువారు ఉండవచ్చు, స్వతంత్రులు ఉండవచ్చు, ఇంకా అనేక రకాలవారు ఉండవచ్చు. మరి అందులో minority వారికి కూడ అవకాశం ఉండాలన్నట్లయితే, దామాషా పద్ధతి ఉన్నప్పుడే, వారికి కూడా కొంత అవకాశం ఉంటుంది. అది ఏరూపములోనైనా ఉపయోగపడుతుంది. వారుకూడా అందులో చర్చించడానికి, విషయములు తెలుసుకోడానికి అన్నిటికి వీలుగా ఉంటుంది. అందు వల్ల దామాషా పద్ధతిని పెట్టాలని నా మనవి. తరువాత ఎన్నికల వివాదాలకు సంబంధించిన విషయం ఉన్నది. ఇష్టంలేనివాళ్ళకు వాళ్ళు minority అయినందున పేచీపెట్టారు. దానిని చూచేది D. R. గారు. ఆయనమీద కూడా తప్పనిసరిగా పాలకవర్గము యొక్క ప్రభావము ఉంటుంది. ఈ పల్లెకోనలో మూడు సంవత్స రాల నుంచి ఉన్నది, ఈ వివాదము. మూడు సంవత్సరాల నుంచి ఆ సొసైటీ పనిచేయడం లేదు. అట్లాగే ఆ రేపల్లెలో Rural Bank ఒకటి ఉన్నది. అక్కడ

కూడా అదేవిధముగా ఎన్నికలు జరిపించారు. ఆ minority వర్గము రాలేక పోయినారు. ఇక లాభములేదని, తరువాత వారు పేచిపెట్టారు. అది వివాదములో ఉన్నది. నేను చెప్పేది ఏమిటంటే, ఈవేళ పంచాయితీలలో ఏవిధంగా మనము న్యాయ సంస్థలకు వివాదాలను అప్పగిస్తున్నామో, అట్లాగే వివాదాలకు అక్కడ ఉన్న మునసబు కోర్టుకు అప్పగించవచ్చు. వారు పరిశీలిస్తారు. ఆ వివాదాన్ని తేలుస్తారు. అంతేగాని, అక్కడ దాదాపు 3 సంవత్సరాలు, వివాదములో ఉండిపోయి, ఆ కమిటీ పనిచేయకుండా మూలపడి ఉంటె ఏమి ప్రయోజనము. వారికి అధికారము ఉన్నదని మొదట 2 సంవత్సరాలని, తరువాత ఇంకొక సంవత్సరం ఈ విధంగా 3 సంవత్సరాలు ఆ సొసైటీనో, బ్యాంకో లేకుండా చేస్తే దాని ఫలితంగా మనము అందరికి మేలు కలుగజేయగలమో, న్యాయము చేయగలమో ఆలోచించండి. ఇది మంత్రిగారు ఆలోచించి సరిఅయిన నిర్ణయము తీసుకోవలెనని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. తరువాత కమిటీ రద్దుచేయడం అనేది ఉన్నది. ఇది అన్యాయమైనదని, అది రద్దుచేస్తే, తిరిగి 3 నెలలలోనో 6 నెలల లోనో ఎన్నికలు జరపాలి. కాని, Registrar ఆయన ఇష్టంవచ్చినట్లు దానిని వాయిదావేసి ఎంతో కాలము అది పనిచేయకుండా పడేసి పెట్టడానికి అవకాశాలు ఉన్నాయి. పోతే, ఇంకొకటి ఉన్నది. మా పొగాకు area లో చూచుకొంటే, నాకు తేలిన 10 రూ. 15 రూ.. లు వడ్డీఉంటె, అదే బ్రహ్మాండం అనుకొన్నాను. కాని అక్టోబరు 19, 20 తేదీలలో నా నియోజకవర్గములో రావూరు area లో అది డెల్టా ప్రాంతము—అక్కడవారు చెప్పినదేమిటంటే, మేము ఇవాళ పంటకు నాట్లు వేసినతరువాత, ఎరువులు వేసుకొనే సందర్భములో మాకు ఋణసౌకర్యములు లేక, మేము బస్తా యిస్తె 20 రూ.లు ఇస్తామంటున్నారు. కాబట్టి ఒక బస్తా ఇస్తే మాకు ఒక 20 రూ.లు అప్పు దొరుకుతుంది అన్నారు. అంటె, 5 బస్తాలకు వంద రూపాయలు దొరుకుతుందన్నమాట. ఆ వంద రూపాయలకు వడ్డి 50 రూ.లు తీసుకుంటారు. అక్కడ సాగుచేసుకొంటున్నారు. వ్యవసాయ కార్మికులు ఎటువంటి ఆస్తిపాస్తులు లేనివారు, వారికి వేరే మార్గాలు లేవు. ఈవేళ రైతాంగం, ఈధరల పెరుగుదల, ఈ హడావిడులు, ఇబ్బందులు గురించి, వాళ్లు స్వయంగా సాగుచేయకుండా, కౌలుకు ఇచ్చుకొంటూ హాయిగా కూర్చొంటున్నారు. మరి చేసేవారిని ఎందుకయ్యా మీరు చేస్తున్నారు, మీకు మిగిలేది ఏమున్నది అంటే, కనీసం ఆ గడ్డివరక అయినా మిగిలితే, దానితో, రెండు పశువులు మేపుకొని పాడి అమ్ముకొని బ్రతుకుతాము, ఆవిధంగా అయినా బ్రతకడానికి వీలుంటుంది, అందుకనే ఇది మేము చేస్తున్నాము అని వారు చెప్పడం జరిగింది. అంత కష్టపడి చేస్తే ఈ పేదలకు ఈ ముంపుకు అది కాస్తా కొట్టుకొని

పోయింది. అటువంటి పరిస్థితిలో, వారు ఏమి తినాలో, ఇవ్వవలసింది ఏవిధంగా చెల్లించుకోవాలో తెలియడంలేదు. ఇంకొకటి కూడా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. స్వాతంత్ర్యపోరాటం సందర్భంలో, మహాత్ముడు మనమంతా, అతి సామాన్యుడికి కావలసినటువంటి ఉప్పు గురించి సత్యాగ్రహం చేయడం కూడా జరిగింది. మీరు గంజాము దిగి ఒక ఫర్లాంగు వెళ్ళితే, మోమగారిపాలెం అని ఉంటుంది. అక్కడ ప్రజలు ఈ ఉప్పుమీద ఆధారపడతారు. వారు ఉదయమే లేచి దున్నపోతులమీద నీళ్లు చల్లుకొని మళ్ళీ వాళ్ళు అక్కడ ఉప్పు పని చేయాలి. అది ఎండలో చేయాలి. ఉప్పు పని అంటె, నేల దిగదొక్కడం, నీళ్ళు పెట్టడం, ఉప్పును ప్రోగుచేయడం అవంతా ఎండలో చేసే పని, కాలే నేలలో చేసే పని. వారు ఈ ఉప్పు నుండి వాడుకొనే సందర్భంలో ఏమైనా ఋణసౌకర్యాలు పరపతి సౌకర్యాలు ఉన్నాయా అంటె అవి వారికి అందడంలేదు. ఉప్పు పంట కాళ్ళమీద బస్తా 0–12–0, 0-8-0 కి ఇస్తామంటె, అప్పు పట్టుతుంది. షావుకార్ల వద్ద ఆవిధంగా అప్పు తీసుకోవడం జరుగుతుంది. అక్కడకు ఉత్పత్తిదారుకు సరిఅయిన ధర రావడంలేదు, ఇక్కడ ఈ ప్రాంతానికి వచ్చేటప్పటికి, సేట్లు బెజవాడ నుంచి, వరంగలు నుంచి, తీసుకువచ్చి అమ్ముతున్నారు. ఇక్కడ కొనుక్కొనేవారికి కిలో ఏ ధర పడుతుందో మీకంతా తెలిసినవిషయమే. కనుక, అధ్యక్షా, ఈ పరిస్థితి అంతా అటు ఉత్పత్తిదారుకు, ఇటు వాడకందారుకు బాధాకరంగా తయారైంది. వాటివల్ల లాభాలు మాత్రము షావుకార్లకో ఎవరికో అందుతున్నాయి. ఎవరో బాగుపడుతున్నారు. ఎవరో సౌకర్యాలు అనుభవిస్తున్నారు. అది కాంగ్రెసు ఉప్పు, దానిని నమ్మి, దానిమీదైనా బ్రతుకుదామనుకొంటె, ఈపరపతి సౌకర్యాలు లేనిదానివలన, షావుకార్లు ఆవిధంగా అడిగిన రేటుకు ఇచ్చి, తరువాత మళ్ళీ బాకీలు చేసుకొని బ్రతకలేని పరిస్థితిలో ఉన్నారు. కనుక గ్రామీణ ప్రాంతాలకు విస్తృతంగా ఋణ సౌకర్యాలు కల్పించాలి. అట్లాగే ప్రతి ఒక్కరికి అది అందాలి. ఆస్తి ఉన్నా లేకపోయినా ఒక వర్గము, ఒక వృత్తి అనేది కాకుండా గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రతి ఒక్కరికి ఆ అవకాశాలు కల్పించినప్పుడే మన **Socialism** జయప్రదమవుతుంది. కనుక మంత్రిగారు ఇది ఆలోచించి ఆవిధముగా ఈ బిల్లులో పొందుపరచాలని, ఆవిధంగా దీనిని ప్రజారంజకంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ. కె. అప్పలనాయుడు (రేవిడి) : అధ్యక్షా, గౌ. మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు ప్రవేశ పెట్టిన బిల్లును నేను మనస్ఫూర్తిగా బలపరుస్తూ కొన్ని విషయములు మనవిచేస్తున్నాను. ఈనాటి ప్రపంచ పరిస్థితులదృష్ట్యా యీ కోఆపరేటివ్

మూవ్ మెంటుకు చాలా ప్రాధాన్యత ఉన్నది. ఆ ప్రాధాన్యతను యీ బిల్లు సాధిస్తుందని నేను అనుకొంటున్నాను. పెద్దల దయవల్ల యీ జాయింటు సెలక్టు కమిటీలో ఉండే అవకాశం నాకు కలిగింది; ఆ కమిటీలో నాలాక్షుణ్ణంగా ఆలోచించి సూచనలు చేయడం, పరిశీలించడం జరిగింది. అందుచేత యీ బిల్లు సూచనలమేరకు బాగానే ఉన్నప్పటికి ఆచరణ విషయంలో మాత్రం ప్రభుత్వం చాలా బాధ్యత వహించాలని మనవిచేస్తున్నాను. అయితే కొంతమంది అధికారుల అలక్ష్యముచేత యీ కో-ఆపరేటివ్ మూవ్ మెంటులో చాలా అవకతవకలు జరుగుతున్న పరిస్థితులు కొన్ని ఉన్నవి. ఉదాహరణకు విశాఖ జిల్లాలో శృంగవరపు కోట తాలూకా లాండ్ మార్టిగేజ్ బ్యాంకు వ్యవహారం ప్రభుత్వానికి తెలుసు. అక్కడ స్థానికంగా ఉన్నటువంటి మెంబర్స్ యావన్మంది ఒక చక్కని సంఘాన్ని, ఒక ఉత్తముడైన ప్రెసిడెంట్‌ను ఎన్నుకొందామని ఎలక్షన్స్‌కు మెంబర్స్ అందరు హాజరైతే మొదట వచ్చిన మెంబర్స్ అందరిచేత సంతకాలు చేయించుకొని "ఎలక్షన్స్ 3 గంటలకు" అని ప్రకటన చేసి, రెండు గంటలకే, ఆఫీసు విడిచిపెట్టి, అసలు ఎలక్షన్స్‌ప్లేస్ యెమార్చి, సినిమాహాలులోకి వెళ్ళి తలుపులు వేసుకొని వాళ్లచేతిలోవున్న మినిట్స్ బుక్కులో వారిష్టంవచ్చిన కమిటీని వ్రాసుకొని ఎన్నికలు అయిపోయాయి అని ప్రకటించటం జరిగింది. ఇది స్థానికంగా ఉన్న డిప్యూటీ రిజిష్ట్రార్‌కు అప్పీలు చేయుటం జరిగింది. రెండు సంవత్సరాలు అయినప్పటికి, ఇంతవరకు ఆ తగవు తేల్చటంగాని, విచారణ చేయటంగాని చేయలేదు. ఈ విషయం మొదట్లో నేను పూజనీయ మంత్రిగారికి మనవి చేయుటం జరిగింది. ఆ విషయం అలక్ష్యం చేయటంతోటి, స్థానికంగా ఉన్న కో-ఆపరేటివ్ సోదరులకు కో-ఆపరేటివ్ సంఘాలమీద విశ్వాసం పోతున్నదని నేను భావిస్తున్నాను. ఈ రకమైన పరిస్థితులు ఇకమీదట లేకుండా చేయాలని ప్రభుత్వాన్ని పదేపదే కోరుతున్నాను. కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో పది షేర్స్ ఉంటేగాని, అతడు ఎగ్జిక్యూటివ్ బాడీకి పనికి రాడనే కారణం తీసివేసి, సామాన్యమైన మెంబర్‌కు కూడా అందులో అధికారం ఇవ్వటం సబబు అయినదని నేను భావిస్తున్నాను. కో-ఆపరేటివ్ సొసైటీలను చాలా విస్తృతంగా చేసి, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రైతుకు చాలా సదుపాయాలు చేయవలసిన బాధ్యత ఇప్పుడు కో-ఆపరేటివ్ మూవ్ మెంటు మీద ఉంది కాబట్టి యీ కో-ఆపరేటివ్ లోన్స్ విభాగంలో కొన్ని మార్పులు చేయాలని నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈ మీడియం టరమ్ లోన్స్ ఇప్పుడు సెంట్రల్ బ్యాంకునుండి కొన్నికొన్ని సొసైటీలుచేస్తూండటం జరుగుతున్నది. అవి మూడేళ్లనుండి ఐదేళ్ళ వరకు తీర్మానం చేయాలని నిబంధన ఉంది, సామాన్యంగా 4 ఎకరాలు ఉన్నటువంటి రైతు ఒక వెయ్యో, రెండు వేలో తీసుకువచ్చి ఒక బావి

త్రవ్వుకోవటం, ఒక ఇంజన్ కొనుక్కోవటం చేస్తే, యీ రెండు వేల రు. లు 3 సంవత్సరాలలో తీర్చటం కష్టంకాబట్టి, ఇటువంటి యీ లోన్స్‌కు 10 సంవత్సరాలు గాని, 15 సంవత్సరాలుగాని టైమ్ యివ్వటం చాలా మంచిదని నేను భావిస్తున్నాను. ఈ ప్రొడ్యూస్ లోన్స్ విషయంలో—ప్రతి సొసైటీలో కూడా యీ ప్రోడ్యూస్ మీద రైతులు లోన్స్ తీసుకోవటం ఇప్పుడిప్పుడే ప్రారంభిస్తున్నారు. ఈ ప్రోడ్యూస్ లోన్స్‌కు రైతులకు అవకాశం కలిగే విధంగా ప్రతి సొసైటీకి ఒక గోడౌన్ ఏర్పాటు చేసినట్లైతే అక్కడ స్థానికంగా ఉన్నటువంటి కో-ఆపరేటివ్ మెంబర్స్‌కు చాలా సదుపాయం కలుగుతుందని ఆశిస్తున్నాను. ప్రస్తుతం బ్లాకు లెవెల్‌లో, అక్కడ ఉన్న ఫుడ్ ప్రొడక్షన్ డిపార్టుమెంటులో జరిగిన కాంట్రాక్టులు కూడా యీ సొసైటీలకు అప్పగించినట్లైతే ఆ గ్రామాలలో ఉన్న పనులు ఉపయోగకరంగా చేయటానికి సరైన మార్గం అవుతుందని నేను భావిస్తున్నాను. ఈ రకమైన అభివృద్ధిని సాధించటానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతూ యీ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ వి. రామచంద్రరావు (మేడ్చల్) : అధ్యక్షా, రాజ్యాంగంలో ఆర్టికిల్ 38 లో డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌కు సంబంధించింది-ఒక నవీన సమాజాన్ని నిర్మించుకొందామని అనుకొన్నాము. అ నవీన సమాజ స్వరూపం ఎట్లా ఉన్నదంటే— అదే డైరెక్టివ్ ప్రిన్సిపల్స్‌లో ఆర్టికిల్ 40, ఆర్టికిల్ 43 లో— దాని స్వరూపం కనబడుతున్నదని అనుకొంటున్నాను. ఆర్టికిల్ 40 లో యీ గ్రామ పంచాయితీల నిర్మాణం గురించి నిర్దేసింప బడింది. ఆర్టికిల్ 43 లో గ్రామాలలో కాటేజ్ ఇండస్ట్రీస్ కో-ఆపరేటివ్ సొసైటీలద్వారా నడిపించబడాలని నిర్దేశించబడింది. అంటే మనం నిర్మించ వలసిన నూతన సమాజం స్వరూపం యీ రెండింటి పైన ఆధారపడి ఉంటున్నదన్న మాట, ఒక వైపు పంచాయితీ రాజ్యం ; ఇకొక వైపు కో-ఆపరేటివ్స్. కో-ఆపరేటివ్స్ అన్నది ఒక కొత్తపంథా ఏమాత్రంకాదు. పంచాయితీరాజ్యం చిన్నపసిపిల్లఅయి వుండవచ్చును గాని, మనదేశంలో సుమారు 50, 53 సంవత్సరాలనుండి యీ కో-ఆపరేటివ్ మూవ్‌మెంటు ఉన్నది. పసిపిల్ల కాబట్టి పంచాయితీరాజ్యం తప్పు చేస్తుంది అంటే—ఇంకా ముదుసలి అయిపోయిన యీ కో-ఆపరేటివ్ మూవ్‌మెంటులో ఇంతవరకు తప్పులు లేకుండా చేశారని సక్రమంగా జరిగిందని అనుకోడానికి వీలులేదు. అయితే దానిలో తప్పులు దూరం చేద్దామనే దృష్టితో, దానికి సరైన మార్గం చూపిద్దామనే ఉద్దేశంతో ఒక బిల్లు తయారుచేశారు. ఈ బిల్లులో 127 సెక్షన్స్ ఉన్నవి ; 14 అధ్యాయాలు ఉన్నవి ; ఈ 14 అధ్యాయాలు తిరిగి రీ-డ్రాఫ్టు చేస్తే బాగుంటుందని అనిపిస్తున్నది. కో-ఆప

రేటివ్ సొసైటీలకు సంబంధించి-సొసైటీలు ఒక వైపు-రిజిస్ట్రార్ గైడెన్స్‌కు ఒక వైపు అలాగే మెంబర్స్ వారికి సంబంధించిన ఇతర మిస్‌లేనియస్ విషయాలు ఉంటాయి. మనం ఒక్కొక్క అంశం తీసుకొని దానికి సంబంధించిన సెక్షన్స్ అన్నీ ఒకచోట ఏర్పాటు చేయకుండా, సొసైటీ నిర్మాణం గురించి ప్రథమంగా సెక్షన్ ఏర్పాటుచేసి, దానిని లిక్విడేట్ చేసేందుకు-కొరకు ఎక్కడో ఇంకో సెక్షన్ ఏర్పాటు చేశారు. ఈ బిల్లు అర్థంచేసుకోవాలంటే సులభ గ్రాహ్యంగాలేదు, ఎవరైనా దీనిలో ప్రాముఖ్యత సంపాదించాలంటే చాలా ప్రయాసకు గురికావలసి వస్తున్నది. ఈ బిల్లుయొక్క డ్రాఫ్టింగ్ లోనే లోటు ఉన్నదని అనుకొంటున్నాను. ఏ బిల్లుఅయినా ఒక సక్రమమైన పద్ధతి పైన డ్రాఫ్ట్ చేయబడకుండా: ఒక విషయం ఒకచోట చెప్పబడి ఉంటుంది. ఇంకో విషయం ఇంకోచోట చెప్పబడి ఉంటుంది అట్లా కాకుండా ఇప్పుడు తీసుకువచ్చిన బిల్లును వారు విత్‌డ్రాచేసుకుని, రీ-డ్రాఫ్టు-చేసి రిజిష్ట్రార్ యొక్క ఫంక్షన్ ఏమి, మెంబర్‌షిప్ ఎలాగుండాలి, వారియొక్క రైట్స్ అండ్ ప్రివిలేజస్ ఏమిటి? సొసైటీల యొక్క రైట్స్ అండ్ ప్రివిలేజస్ ఏమిటి, దాని ఫండ్స్ ప్రాపర్టీస్ ఎలాగు ఉండాలి?—ఇవన్నీ సొసైటీయొక్క శీర్షిక క్రింద ఉంచి అట్లాగే రిజిష్ట్రార్ అనే శీర్షిక క్రింద రిజిష్ట్రార్ ఫంక్షన్స్ అండ్ పవర్స్ విస్తరించి వ్రాసి మెంబర్స్ యొక్క ప్రివిలేజస్ వారియొక్క రైట్స్-వాటికి సంబంధించిన సెక్షన్స్ అన్నీ ఒక అధ్యాయంలో వ్రాస్తే బాగుండేది. అట్లా వ్రాయకుండా విడివిడిగా ఎక్కడోచోట వ్రాసి యీ బిల్లు తీసుకువచ్చారు, ఈ బిల్లు కలగూరగంప మాదిరిగా తయారైనది కాబట్టి ఒకసారి దీనిని పునరాలోచిస్తే బాగుంటుందని నేను కో-ఆపరేటివ్ మినిష్టర్ గారిని కోరుతున్నాను, అట్లా వ్రాయకుండా విడివిడిగా ఎక్కడో ఒకచోట కలగూరగంప మాదిరిగా తయారైంది. కాబట్టి పునరాలోచిస్తే బాగాఉంటుందని కోఆపరేటివ్ మంత్రి గారిని కోరుతున్నాను. **Co-operative Society** ని నిర్మించదలచుకున్నట్లయితే-ఒక యింటికి సంబంధించిన వాళ్ళు 10 మంది ఒకచోట కూడి సొసైటీ నిర్మించుకోవచ్చు. ఆ లక్ష్యం ఏదిఉన్నా సరే **Co-operative** లక్ష్యం మాది అని కాగితంపైన వ్రాసుకున్నంతమాత్రాన, దానిని **register** చేస్తున్నాము. **Registration** లో యిబ్బందులు ఉండవచ్చు. కాని **Co-operative** కు సంబంధించిన ఆఫీసరో, యింకెవరో **interested** అయి ఉన్నట్లయితే **registration** లో ఏమి గొడవలు అవకతవకలు కలగవు. విలంబన కలగదు. **Registration** లో విలంబన జరుగుతూ ఉన్నది. దానిని **eliminate** చేద్దామనే ఉద్దేశ్యంతో ఈ బిల్లులో క్రొత్త పంథా త్రొక్కుదామని చెప్పినప్పటికీ **eliminate** చేయలేదు. ఇంకా విలంబన జరిగేందుకు అవకాశం ఉన్నదని నేను స్పష్టంగా చెప్పగలుగుతాను. సొసైటీ నిర్మించే

మునుపు: promoters అందరు ఒకచోట కలిసి సొసైటి నిర్మిద్దాము అనుకున్నప్పుడు అక్కడ Co-operative department కు సంబంధించిన అధికారి ఉంటాడు.

(Mr Speaker in thc Chair)

Requirements for registration, rules లో విస్తరించి, ఆ rules ను fulfil చేసేందుకు proforma ఒకటి తయారుచేసి ఉండిన తరువాత, దాని basis పైన registration కు promoters meeting జరిపి, అట్లాగే సొసైటి నిర్మించుకుందామని ఉద్దేశించిన తరువాత registration లో ఎందుకు విలంబన జరగాలి అని అడుగుతున్నాను. విలంబనకు అవకాశం లేనేలేదు. విలంబన కలిగింపచేయాలని ఎవరికైనా ఉద్దేశ్యం వున్నట్లయితే తప్పకుండా విలంబన చేసేందుకు అవకాశం ఉన్నది. దానిని eliminate చేస్తే బాగా ఉంటుందని మనవిచేసుకుంటున్నాను. Department కు సంబంధించిన ప్రతినిధి ఒకరు ఉంటాడు. మనం ఒక proforma తయారుచేయవచ్చు. ఆ proforma ప్రకారం rcgister అయినదా లేదా అని ఆ అధికారి చూసుకోగలుగుతాడు. చూసుకొన్నతరువాత రిజిస్ట్రేషన్‌కు విలంబన ఎందుకు జరగాలి ? ఇది యిలా ఉన్నది. Registrar కు కొన్ని powers యివ్వబడ్డాయి. ఈ బిల్లులో offences ఏవి నిర్ణాయికంగా చెప్పకుండా ఉన్నప్పటికి రిజిష్ట్రార్ దృష్టిలో అది offensive గా ఉండినట్లయితే, ఏ సెక్షన్ అయినా infringe అయిందని అనుకోడానికి అవకాశం ఉండినట్లయితే section 84 ప్రకారం ఆయన పెనాల్టి విధించవచ్చు. తుదకు ఒక సొసైటీ తన ఆఫీసుపైన, సొసైటీ పేరు వ్రాసి ఉన్న పలకబద్ద పెట్టుకున్నా కూడ పెనాల్టి విధించవచ్చునని ఉన్నది. చిన్నవిషయం నుంచి పెద్దవిషయం వరకు పెనాల్టి విధించేందుకు అవకాశం ఉన్నట్లు ఈ బిల్లులో రిజిష్ట్రార్‌కు full powers యివ్వబడ్డాయి. Registrar తన యిష్టంవచ్చినప్పుడు ఒక సొసైటీ దగ్గరకు వెళ్ళవచ్చు. Papers call for చేయవచ్చు. Call for చేయడమేగాక ఏదైనా rule ను amend చేయాలని చెప్పవచ్చును, Amend చేసేందుకు వీళ్ళను consult చేయడం కూడ అవసరం లేదన్నట్లుగానే బిల్లులో విధించారు. Consultation కొరకు, representation కొరకు తావు వున్నప్పటికి, society ఏమైనా represent చేస్తే ఆ representation కు తగిన weight యివ్వవలెనా, లేదా అనేది కూడ బిల్లులో ఎక్కడా వ్రాయబడలేదు. Representation కు తగిన weight యివ్వకుండా amendment ఒప్పుకున్నారా లేదా, ఒప్పుకోకపోయినట్లయితే ఒప్పుకోవలసి వస్తుంది. తప్పకుండా విధ్యుక్తధర్మంగా దానిని పాటించవలసివస్తుందని

కూడ బిల్లులో స్పష్టంగా వ్రాశారు. అంటే—Registrar అనేవాడు Cooperative movement లో friend and guide గా గాక యించుమించుగా ఒక dictator గా తయారయ్యాడు. ప్రొద్దున మనం పత్రికలలో చదివినాము. జవహర్‌లాల్ నెహ్రూగారు, cooperative movement లో non-official elament కే ఎక్కువ అధికారాలు యిస్తే బాగా ఉంటుంది. ఇంచుమించుగా ఎక్కువ freedom యివ్వాలని స్పష్టంగా తెలియజేశారు. ఒకవైపు పంచాయితీరాజ్యం అని మనం అనుకున్నాము. అక్కడ పూర్తిగా వాళ్ళకు freedom యిచ్చాము. కొంతవరకు executive powers కూడ యిచ్చాము. ఇంచుమించుగా అదే lines పైన economic field లో పనిచేసే cooperative movement లో కూడ ఎక్కువ అధికారాలు ఎందుకు యివ్వకూడదు అని అడుగుతున్నాను. Registrar ను పూర్తిగా dictator క్రింద తయారుచేసి పెట్టడం అనేది అంత బాగుండదేమో. మంత్రిగారు ఒకసారి ఈ విషయాలు పునరాలోచిస్తే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను. Cooperative movement దాని సిద్ధాంతాలు చక్కగా ఉండవచ్చు. ఒకవైపు individualism, రెండవవైపు statism. ఈ రెండింటికి మధ్య మార్గం అని ఒకటి మనం అనుసరిస్తున్నామని కూడ ప్రభుత్వం తరఫునుంచి లేక ప్రభుత్వ పక్షం తరఫునుంచి ప్రచారం జరుగుతూ ఉండవచ్చు. Statism ను, individualism ను avoid చేసి క్రొత్త పంథా త్రొక్కుదాము అంటున్నారో ఆ మార్గం కంటకాకీర్ణమై ఉన్నదా? దానివల్ల ప్రజలకు సంక్షేమం కలుగుతున్నదా అనే విషయం ఏమైనా ఆలోచించారా? ఇటీవలనే Co-operative క్షేత్రంలో ఉండే Sugar mills చూసే అవకాశం నాకు ఏర్పడ్డది. వాటి పరిస్థితి యింతా అంతా అని చెప్పడానికి వీలులేదు. కోట్లకొలది రూపాయలు ప్రభుత్వ ధనం వాటికొరకు వ్యయ పరచబడింది. కాని ఒక్కటికూడ యింతవరకు సక్రమంగా జరగడంలేదు. ప్రశ్నోత్తరాల సమయంలో ఛీఫ్ మినిస్టర్‌గారు కూడ చెప్పారు. పాలకొల్లు Co-operative Sugar mill ఎలా ఉన్నది! ఎలక్షన్స్ జరిగి 3, 4 సంవత్సరములు అవుతుంది. ఇంతవరకు 1000 tons of Sugarcane కూడ crush కాలేదంటే దాని crushing capacity 1600 tons per day వుండినప్పటికీ 1100 tons, 1200 tons crush అయింది అంటే దానిని గురించి యింక నేను యేమీ చెప్పనవసరం లేదు. I need not pass any remarks on that Society. ఆముదాలవలస, యితర Sugar mills వున్నాయి. అవి సక్రమంగా జరుపబడుతున్నవా లేవా? Inspections జరుగుతున్నవా? Enquiries జరిగేవా? Co-operative movement Sugar industry లో సక్రమంగా నాటుకుపోయిందా, దానివల్ల ప్రజలకు ఏమైనా క్షేమం కలుగుతోందా అనే విషయం ఒకసారి తమరు investigate చేసి చూస్తే

నేను చెప్పనక్కరలేదు. It is a failure in the sugar industry అని మీరు చెప్పేందుకు సాహసిస్తారని కూడ నేను అనుకుంటున్నాను. Co-operative farming అనుసరించి చెవుతున్నారు. ఇటీవల కాంగ్రెసు సంస్థ, తదితర సంస్థలు cooperative farming మన దేశంలో వుండాలని ప్రచారం చేస్తున్నారు. ఇదివరకు కొన్ని Co-operative farming societies నెలకొల్పాము అంటున్నారు. కాని సక్రమ మైన పద్ధతులపైన యింత వరకు Co-operative farming societies మన రాష్ట్రంలో గాని భారతదేశంలో యింకెక్కడైనా గాని వున్నవా లేవా అనేదే పెద్ద సందేహం. ఒక information మంత్రిగారికి నేను యివ్వదలంచాను. హైదరాబాద్ రాష్ట్రంలో 1950 లో నల్లగొండ జిల్లాలో మలకాపురం అనే గ్రామంలో ఒక Co-operative forming society నెలకొల్పబడింది. దానిలో 220 families members గా వున్నారు. ఇప్పటికి కూడ 220 members వున్నారు. ఆ సొసైటీ క్రింద 3000 ఎకరాలవరకు సాగుచేసే భూమి వున్నది. అంత పెద్ద సొసైటీ వున్నది. ఆ సొసైటీ యిప్పుడు nominal గా వున్నది. ఆ సొసైటీకి కలిగిన యిబ్బందులను దూరం చేసేందుకు Co-operative department తరఫునుంచి యింతవరకు ఏమైనా ప్రయత్నాలు జరిగినాయా? ఇంతవరకు జరగలేదు. ఆ కాలపు Co-operative Registrar ఆ సొసైటీని నిరీక్షించాడు. నిరీక్షించి యింత మంచిగా run అయ్యే సొసైటీ యింకొకటి యేదీ లేదని కూడ remarks pass చేశాడు. Central Government అధికారులు కూడ ఆ సొసైటీని నిరీక్షించారు. నిరీక్షించిన తరువాత యింత మంచి సొసైటీ ఇంకెక్కడా మన దేశంలో లేదు అన్నారు. పండిత హృదయనాథ్ కుంజ్రూగారు కూడ ఒకసారి యిక్కడికి వచ్చి దానిని నిరీక్షించారు. హైదరాబాద్ గవర్నమెంటుకు సంబంధించిన పెద్దమనుష్యులు కూడ వచ్చి చూశారు. చాల బాగా run అవుతున్నది. Co-operative basis పైన పెద్ద ఎత్తున farming society ప్రప్రథమంగా run అవుతున్నది యిది ఒక్కటేనని remarks pass చేసినారు. గవర్నమెంటుయొక్క నిరాదరణవల్ల ఆ సొసైటీ యిప్పుడు పాడైపోతున్నది. కొంతమంది వ్యక్తులు, నేడు వారు గవర్నమెంటులో కూడ వుండవచ్చు, Ruling party కి సంబంధించినవాళ్లు అయి వుండవచ్చు. వాళ్లు దానిని నాశనం చేద్దాము, విధ్వంసపరుద్దాము అనే వుద్దేశ్యముతో ఆ సొసైటీ run కాకుండా చేసేందుకు ఎన్నో తగాదాలు, litigations కలిగించారు. కో-ఆపరేటివ్ మంత్రిగారితో నేను సవినయంగా ప్రార్థన చేసేది యేమిటంటే — ఒకసారి అవకాశం కలిగించుకొని ఆ సొసైటీని వారే వెళ్ళి ప్రత్యక్షంగా నిరీక్షించండి. నిరీక్షించి ఆ సొసైటీ మంచిగా run అవుతుందని వారికి విశ్వాసం కలిగినట్లయితే దాని

work ను facilitate చేసేందుకు ప్రయత్నం చేయండి. Co-operative farming societies కొరకు ప్రభుత్వం డబ్బు ఖర్చు పెట్టదలచినది. వేలకొలది రూపాయలు loan గా యిద్దాము అంటున్నారు. ఆ society loan అడగదు, ఒకసారి వెళ్ళి ఆ సొసైటిని పరీక్షించండి. అది గవర్నమెంటుయొక్క నిరాదరణకు గురైనది. గవర్నమెంటు నిరాదరణను దూరంచేసి దాని work ను facilitate చేసేందుకు ప్రయత్నం చేస్తే బాగా ఉంటుంది. ఈ అవకాశం యిచ్చినందుకు తమకు కృతజ్ఞత తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రంగదాస్ (కొల్లాపుర్): అధ్యక్షా, సహకార శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ బిల్లును బలపరుస్తూ యీ సందర్భంలో కొన్ని విషయాలు మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు రావలయునను కుంటున్నాను. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి సంబంధించి నేను మనవి జేస్తాను. చాలా గ్రామాలలో క్రెడిట్ సొసైటీలున్నాయి. కాని, యిందులో సభ్యులకు యిచ్చే అప్పు వారి అవసరాలకు ఏమాత్రం సరిపోవడంలేదు. 10 సంవత్సరాల క్రిందట ఏర్పాటు చేసిన పరిమితులే యింకా యిప్పుడు కూడా కొనసాగుతున్నాయి. అందువలన వారి అవసరాలు తీరడంలేదు. వ్యవసాయ అవసరాలకొరకు డబ్బు కావలసి వచ్చినప్పుడు వారు షావుకార్ల వద్దకు వెళ్ళి వడ్డీకి డబ్బు తెచ్చుకుంటు న్నారు. ఇంక కో-ఆపరేటివ్ సొసైటీలో తనఖా పెట్టిన తరువాత: యింకా డబ్బు అవసర పడడం, బయట కూడా షావుకార్ల వద్ద ఏమీ చూపించలేక డబ్బు సంపాదించలేక పోవడం జరుగుతున్నది. కో-ఆపరేటివ్ సొసైటీక్రింద భూములు న్నాయి కనుక ఏ షావుకారు యింక వారికి డబ్బు యిస్తాడు. ఈ విధంగా వారి అవసరాలు యీ సొసైటీలు తీర్చలేక పోతున్నాయి. మనమాశించిన ప్రయోజనం వారికి కల్గడం లేదు. దీని వలన షావుకారు మిత్తి పద్ధతి తీసివేసి కొన్ని ఒప్పందాల ప్రకారం యిస్తున్నారు, నూరు రూపాయిలు గనుక ఏ వ్యవసాయదారుడికైనా యిస్తే, పంటలో యిరవై, ముప్పై రూపాయిలు విలువచేసే ధాన్యం వారు ఉచితంగా తీసుకుంటారు. ఈ పద్ధతి వలన రైతులు ఎంతో దెబ్బ తింటున్నారు. అందువలన యీ సొసైటీలు వీరికి వుపయోగకరంగా వుండే నిమిత్తం మెంబర్స్‌యొక్క borrowing limit ఎక్కువ చేసి రైతులకు సౌకర్యం చేయవలసిందిగా కోరుతున్నాను. అంతేగాక, యివి short term loans. ఒక సంవత్సరం మద్దతు మాత్రమే వుంటుంది. దురదృష్టవశాత్తు ఆ ప్రాంతంలో కరువు కాటకం సంభవిస్తే, రైతు ఆ సంవత్సరం డబ్బు చెల్లించలేని పరిస్థితులలో వుంటే, తన గొడ్లూ గోదా విక్రయించి చెల్లించ వలసి వస్తున్నది. చెల్లించక

పోతే అధికార్లు తప్పకుండా చర్య తీసుకుంటారు. భూములను వేలం వేయడానికి ప్రయత్నిస్తారు. అయితే ఆ రకంగా యిప్పుడు ఎక్కడయినా జరిగిందా, అని ప్రశ్నించవచ్చు. జరగడం, జరగక పోవడం అక్కడ అధికారుల దయా దాక్షిణ్యాలపై ఆధార పడి వుంది. రూల్స్‌లో మాత్రం ఆ విధంగా క్షమించడానికి వీలులేని పరిస్థితి వుందనే విషయం తమకందరికు తెలుసు. కనుక యిటువంటి పరిస్థితి ఏర్పడి నప్పుడు కనీసం కమిటీ కోరినప్పుడు, డిప్యూటీ రిజిస్ట్రార్ రికమెండ్ చేస్తే కనీసం ఒక సంవత్సరం లోపల అతను డబ్బు చెల్లించు కొనడానికి వీలుగా time limit కు ఒప్పుకుంటారని నేను ఆశిస్తున్నాను.

లాండ్ మార్ట్ గేజ్ బ్యాంకులు చాలా తక్కువగా వున్నాయి. డివిజన్ కు ఒకటి చొప్పున వున్నాయి. కొన్ని చోట్ల డివిజన్ కు ఒకటి కూడా లేదేమో. వీటి ప్రాముఖ్యం యీనాడు చాలా హెచ్చుగా వున్నది. అందువలన ప్రతి తాలూకాకు ఒక లాండ్ మార్ట్ గేజ్ బ్యాంకును ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ బ్యాంకులనుండి ఋణాలుపొందడానికి కనీసం ఒక సంవత్సర కాలమైనా పైరవీ చేయ వలసివస్తున్నది. సామాన్య రైతు యింతకాలం తహాశీల్దారు, రిజిస్ట్రార్, యితర కార్యాలయాలచుట్టూ తిరుగుతూవుంటే యింక తన జీవనోపాధికి ఏరకంగా పనిచేసుకోగలుగుతాడో ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను. కనుక యీ procedure ను కూడా శీఘ్రతరంచేసి రైతుకు యివి వుపకరించే విధంగా తీర్చి దిద్దవలసిందిగా కోరుతున్నాను. ఏదైనా ఒక సొసైటీ పేరుమార్చి, యింకొక సొసైటీ పేరు పెట్టుకొని, ఆ బైలాస్‌ద్వారా ఆ సొసైటీ వ్యవహరించాలంటే యిప్పుడు అమలునందున్న చట్టం ప్రకారం చాలా కష్టంగా వున్నది. కొన్ని సొసైటీలకు సంబంధించి యిదివరకు కార్యాయిలు చేయబడ్డాయి. పద్ధతి ప్రకారంగా తీర్మానాలు జరిపి అయిదారు సంవత్సరాలు అయినప్పటికి, యింతవరకు వాటి పేరు మార్పు జరగలేదు. దీనిని గూర్చి మంత్రిగారు ఆలోచించాలి. మనం అన్ని విషయాలు ఆలోచించి శాసనాలు చేస్తాముగాని స్టాఫ్ వాటిని సక్రమంగా అమలుజరుపటంలేదు. దీనిపై మంత్రిగారు తగుచర్యలు తీసుకొనకపోతే వీటిని మనం చేసిన వుపయోగం యేమీవుండదని మనవి చేస్తున్నాను. అలాగే కొత్తగా ఎవరైనా దరఖాస్తులు పెట్టుకొని మెంబరుగా చేరాలని సంవత్సరాల తరబడి పైరవీ చేస్తున్నప్పటికి వారికి సభ్యత్వం దొరకడంలేదు. సొసైటీలోని పాతవారు కొత్తవారు రావటానికి యిష్టపడడంలేదు. ఎవరు మెంబరు కావలెయుననుకున్నా వారికి అవకాశం వెంటనే కల్పించే పద్ధతిని అమలు జరపడానికి చర్యలు తీసుకొనవలసిందిగా కోరుతున్నాను.

ఇంక, ఎన్నికల విషయమున్నది. అధ్యక్షులే రిటర్నింగ్ ఆఫీసరుగావుంటారు ఎన్నికలు నడుపుతారు. ఎవరిపైనావారు డిఫాల్టర్ అనిరాస్తే వారు ఎప్పీలుకు వెళ్ళవచ్చు. కాని ఆచరణలో ఇది ఏవిధంగా నడుస్తున్నదో మాత్రం ఒకసారి గమనించ వలసినదిగా కోరుచున్నాను. గత 30 వ తేదీనాడు కొల్హాపూర్ మూడవ బ్యాంకు ఎలక్షన్స్‌జరిగాయి. డిఫాల్టర్సు కాకపోయినప్పటికి,యిద్దరిని డిఫాల్టర్సుగా రిటర్నింగ్ ఆఫీసరు కొట్టివేశారు. నెలరోజుల నుండి అధికారులచుట్టూ తిర గడమవుతున్నది. ఏ రకంగా అపీలు చేసుకోవాలో జైలాన్‌లో స్పష్టంగాలేదు. ఆ సమాచారం సేకరించే నిమిత్తం నేను రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళ్ళాను. 'ఏ' సెక్షన్‌కు 'ఎన్' సెక్షన్‌కు వెళ్లమంటారు. 'ఎన్' సెక్షన్‌కు వుడితే 'సి' సెక్షన్‌కు వెళ్ళ మంటారు. ఆఫీసరు వద్దకు వెళితే డెప్యూటీ రిజిస్ట్రార్ వద్దకు వెళ్ళండి, లేకపోతే కర్నూలు వెళ్ళండి అన్నారు. కనీసం information కూడా రిజిస్ట్రార్ ఆఫీసులో యివ్వలేని పరిస్థితిలో వుంటే యింక మనం ఎన్ని చట్టాలనుచేసి ఏమి ప్రయోజనం? ఏమి చేసినా సామాన్యుడికి అందుబాటులో వుండాలి. నా బోటివాడే ఆ ఆఫీసు లకు వెళ్లి అడిగితే సమాచారం దొరకని విధంగావుంటే, యింక సామాన్య పౌరుడు ఎంత కష్టపడాలో ఆలోచించండి. కనీసం యికముందు చేయబడే రూల్సులో నైనా మంత్రిగారు యీవిషయాన్ని స్పష్టంగా తెలియజేయ వలసిందిగా కోరు తున్నాను,

లోన్స్ కొరకు చాలా సొసైటీలు సెంట్రల్ బ్యాంక్ దగ్గరకు వెళ్లవలసి వుంటుంది. సెంట్రలుబ్యాంకు డైరెక్టరులకు దయగలిగితే అప్పటికప్పుడు ఏదో చేస్తారు. లేకపోతే 2, 3, 6, నెలల సమయంవరకు ప్రొలాంగ్ చేస్తూంటారు. ఈ విధానం తొలగించాలి. డిఫాల్టు కాకుండా డబ్బు న్యాయంగా చెల్లిస్తూ తనకు చెందవలసిన డబ్బు కోరే సొసైటీలకు తక్షణమే డబ్బు యిచ్చే అవకాశం కలుగజేయాలని మనవిచేస్తూ, అధ్యక్షులవారికి ధన్యవాదాలర్పిస్తూ విరమి స్తున్నాను.

• శ్రీ వి. సత్యనారాయణ : అధ్యక్షా, ప్రభుత్వంవారు ఆంధ్రదేశమంతా తర్జన భర్జనలుచేసి, చాల టైముతీసుకొని యీ కో-ఆపరేటివ్ బిల్లు ప్రవేశపెట్టు తున్నారు; అయితే, ప్రస్తుతంవున్న ఆక్టులోవున్న లోపాలన్నీ పోయి దీనివల్ల సహ కారం వస్తుందేమోననీ ఆశతో ఎదురుచూడడం జరిగింది. కాని తీరా బిల్లు చూచిన తరువాతగాని, మంత్రిగారి వుపన్యాసం విన్న తరువాతగాని యిందులో అట్టిదేమీ లేదనేది స్పష్టంగా తెలుతోంది. గత ఆక్టులోకంటె కొన్ని విషయాలలో బాగానే వుంది. కాని ఉత్పత్తిలో అభివృద్ధి సాధించడమే కో-ఆపరేటివ్ మూవ్‌మెంటు

యొక్క ప్రథమ ధ్యేయం అని చెప్పుకుంటూ. ఉత్పత్తిలో ముఖ్యపాత్ర వహిస్తున్న వ్యవసాయకూలీలకు, చేతివృత్తుల వారికి ఏ రూపేణా, సహకారం లేకుండావున్న యీ బిల్లు పరిపూర్ణత కలిగివున్నదనికాని, మొత్తం సమాజాన్ని కో-ఆపరేటివ్ మూవ్‌మెంటువైపుకు నడిపించడంకోసం దోహదమిస్తుందనికాని చెప్పే సూత్రాలకు విలువ లేదని తెలుస్తోంది. క్లాజు 6 లో పదిమంది సభ్యులు కలిసి సొసైటీని ఫారం చేయవచ్చు, అని వుంది. గ్రామాలలో పదిమంది సభ్యులు అంటే పెత్తందారుల కుటుంబములోని పదిమంది సంతకాలుపెట్టి సొసైటీని రిజిష్టరు చేసుకొనే అవకాశం వుంది. అంటే, బయట ప్రజలకు అందుబాటులో లేకుండా యీ సొసైటీలోవుంటూ, లాభాలు వారే అనుభవించే సంఘటనలు ఆంధ్రదేశంలో చాల వున్నాయి. అవి మంత్రిగారి దృష్టికి వచ్చేవుంటాయి. ఒకసారి సొసైటీ అట్టివారి చేతులలోకి పోతే మంత్రిగారు ఇంటర్‌ఫియర్ అయినా ఆ ప్రశిడెంటు చేతిలోనుంచి తీసుకోలేమనే సంగతి మంత్రిగారికికూడ తెలుసు. అందువల్ల పదిమంది సంతకాలు పెట్టితే సొసైటీని రిజిష్టరు చేసుకోవచ్చుననేది మార్చాలి. సొసైటీ ఫారం అయ్యేటప్పుడు మొత్తం ప్రజలందరికీ తెలిసేటట్లు వైడ్ పబ్లిసిటీ యివ్వాలి. మొత్తం 50–100 మంది సభ్యులు చేరిన తరువాతనే సొసైటీని రికగ్నైజ్ చేయాలనే క్లాజు లేకపోతే యీ సొసైటీలు కొన్ని కుటుంబాల గుత్త సంస్థలుగా వుండిపోయే ప్రమాదంవుంది. ఒకసారి ఒక కుటుంబపరం అయితే ప్రజలచేతిలోకి తీసుకోడానికి యింక ఎవరి తరంకూడకాదు. ఇటువంటి ఉదాహరణలు పశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించి అనేకం యివ్వగలను. వేలివెన్ను సొసైటీ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఎవరినీ చేర్చుకోరు, వారు, వారి అనుయాయులు అందులో వుంటారు. క్లాజు 33 లో నామినేషను పద్ధతివుంది. ప్రభుత్వం 3 మంది మెంబర్లవరకు నామినేట్ చేయవచ్చు. ఆ సొసైటీ ఛైర్మనుకు సంబంధించినవారు అందులో ముగ్గురు వుంటే ఇక సర్వకాల సర్వావస్థలయందు అది వారిచేతిలోనే వుంటుంది. నో-కాన్ఫిడెన్సు మోషను లేనప్పుడు యీ బిల్లులో ఎన్ని క్లాజులు పెట్టినా ప్రశిడెంటయినవారిని బ్రహ్మానందరెడ్డిగారు ఎంత ప్రయత్నం చేసినా దించలేరు గ్రామాలలో అందరికీ యీ కో ఆపరేటివ్ సంస్థలద్వారా లాభాలు కలిగేటట్లు చేయాలి. అధికారంలోవున్న ప్రశిడెంటు కాన్ఫిడెన్సుపోతే— నో-కాన్ఫిడెన్సు మోషనుపెట్టి దింపే అధికారం మైనర్టీలకివ్వవలసిన అవసరం వుంది. అది యీ బిల్లులో ఎక్కడాలేదు. క్లాజు 35 ప్రకారం లార్జ్ స్కేల్ సొసైటీలోగాని అర్బన్ బ్యాంకులోగాని అప్పుతెచ్చుకున్నప్పుడు వారిభూమి తాకట్టుగా వుంటుంది. ఆ భూమి మీదకు వెళ్లకుండా ప్రభుత్వం అప్పులుంటే—ఫస్ట్ ఛార్జిగా తీసుకొని—సెకన్డ్ యీ సొసైటీ బాకీ తీసుకోవాలి. మూవబుల్ ప్రాపర్టీ తీసుకోవచ్చు.

ఎడ్లు తీసుకోవచ్చు, నాగలి తీసుకోవచ్చు, ఇంప్లిమెంట్సు అన్నీ తీసుకోవచ్చు, ధాన్యం, గడ్డి తీసుకోవచ్చు, బంగారం తీసుకోవచ్చు-ఇట్లాగ అన్నీ తీసుకోవచ్చునని ఆ క్లాజులో పెట్టారు.

(Sri K. Punnayya in the Chair)

అది కాన్‌స్టిట్యూషనుకు కూడా విరుద్ధమేమో, మంత్రిగారు మరోసారి ఆలోచిస్తే బాగుంటుంది. సెంట్రల్ ఆక్టు, సి. పి. సి. ప్రకారం కూడ అందులోని 60 వ సెక్షనులో కొన్ని మినహాయింపులు వున్నాయి. అవికూడ దృష్టిలో లేకుండా ఫాడ్డర్, ఇంప్లిమెంట్సు మున్నగునవికూడ ఫస్ట్ ఛార్జిగా తీసుకుంటామని క్లాజులో పెట్టారు. అది ఏ దృష్టితో పెట్టారోకాని, జాగ్రత్తగా ఆలోచించవలసివుంటుంది. భూమి తనఖా వున్నది. దానిమీద డబ్బు యిచ్చాము. డబ్బు రానప్పుడు ఆ భూమిమీద తీసుకోవాలి కాని అతను బ్రతకడానికి ఆధారమైన ధాన్యం, ఎడ్లు మున్నగునవి తీసుకోవడం ఏమంత మంచిదికాదు. చాల చిక్కులు వస్తాయని మంత్రివర్యులు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. క్లాజు 22 లో అప్పు యివ్వడంలో ప్రెశిడెంటు అన్యాయం చేస్తే అపీలు చేసుకోవచ్చునంటున్నారు. అసలు అటువంటి క్లాజు పెట్టడమే తప్పు. ప్రతి సభ్యుడు కూడ అప్పు పొందేందుకు క్లాజువుండాలి. అట్లా కాకపోతే ప్రెశిడెంటు యిష్టా యిష్టాలమీద ఆధారపడి వుంటుంది. వారు యివ్వకపోతే రిజిష్టారుగారికి అపీలు చేసుకోవాలి. వారుకూడ యివ్వకపోతే కోర్టుకు పోవాలి. అసలు 200 రూపాయలు అప్పు కావాలంటుంటే కోర్టుకు పోయి అపీలు చేసుకొని, డబ్బు ఖర్చుచేసుకోడానికి స్థోమత ఎక్కడ వుంటుంది ? కోర్టుకువెళ్లే పద్ధతే యీ కో-ఆపరేటివ్ మూవ్‌మెంటులో వుంటే ప్రజలకు అందుబాటులో వుండదు. అది ఏ కొద్దిమంది వ్యక్తులకోమాత్రమే ఉపయోగించేలా వుంటుంది. అది వారు దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. అగ్రికల్చరు లేబరుకు ఇదివరకు జామీనువుంటే 25-50 రూపాయలు అప్పు యిస్తుండేవారు. ఇప్పుడు భూమివుండాలి, ఆస్థివుండాలి లేకపోతే యివ్వకూడదు అని యిందులోవున్నది. గ్రామాలలో అగ్రికల్చరల్ లేబరు, కమ్మరి, కుమ్మరి, మేదరి మున్నగు ఆర్టిజాన్స్‌కు పది రూపాయలు తీసుకోడానికి అవకాశం లేకుండావున్నది. ఈ బిల్లుద్వారా వున్నవారికే తప్ప లేని వారెవ్వరికీకూడ ఇందులో అవకాశం లేదని స్పష్టంగా చెబుతున్నారు. మంత్రివర్యుల దృష్టికి నేనొక సంఘటన తీసుకువస్తాను. వారు దీనికి సమాధానం చెప్పవలసివుంటుంది. మంత్రిగారికి నేను అనేక లెటర్సుకూడ వ్రాశాను. ఇప్పుడు ఒక కేసు మీ ముందు పెడుతున్నాను. దీనినిబట్టిచూస్తే ప్రజల సొమ్ము దుర్వినియోగమవుతుంటే ఎంక్వయిరీచేసి తగుచర్యలు తీసుకుంటామని వారు చెప్పేమాటలలో

సత్యంవుంటే యీ కేసు తక్షణం ఎంక్వయిరీ చేయిస్తే ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. బందరు తాలూకాలో బంటుమిల్లి అనే గ్రామం వుంది. అక్కడ రూరల్ బ్యాంకు వుంది. అందులో 20 గ్రామాలు చేరివున్నాయి. ఇది కృష్ణాజిల్లా కో-ఆపరేటివ్ సెంట్రలు బ్యాంకుకు 1 లక్ష, 25 వేల రూపాయల- ఓవర్ డ్యూ-బాకీవుంది. మంత్రిగారు యీ విషయాలను దృష్టిలోపెట్టుకోవాలని కోరుతున్నాను. ఈ బ్యాంకు జూరిస్‌డిక్షనులో లేనివారికి అప్పులు యివ్వడం, జాయింట్ ఫామి లీస్‌కు అప్పులు యివ్వడంద్వారా యిది నూలపడిపోయింది. ఇప్పుడు అధ్యక్షుల వారు ఒక టెక్నిక్ కొత్తగా కనిపెట్టారు. ఓవర్ డ్యూ వున్నది కాబట్టి అప్పురాదు. కాబట్టి కృష్ణాజిల్లా కో-ఆపరేటివ్ క్రాప్ అండ్ సేల్స్ సొసైటీనుంచి ఇన్‌ఫ్లుయన్స్ చేసి 2 లక్షల గ్రాంటు యిప్పించారు. క్రాప్ అన్నీ కూడ తనఖా పెట్టినట్లు రికార్డులు సృష్టించి లక్షా 50 వేల రూపాయలు తెచ్చారు. అక్కడ పిటిషనులు వున్నాయి. అప్లికేషనులు తీసుకున్నారు, ఏ ఒక్క అప్లికెంటుకు కూడ వంద రూపాయల అప్పుకూడ యివ్వకుండా లక్షా 25 వేల రూపాయలు తీసుకువెళ్లి ఆ బ్యాంకు ఓవర్ డ్యూ కట్టారు. ఇదంతా మీ పరిపాలనలో మీ ఎదురుగుండానే సాగుతోంది. మా గ్రూపువారు, మా శాసన సభ్యులు అని మీరు అనుకోకుండా enquiry చేయిస్తే వాస్తవమని ఋజువవుతుంది. ఈ బ్యాంకు విషయంలో cash balance 42 వేల రూపాయిలుండగా డిప్యూటీ రిజిష్ట్రారు వెళ్ళి చూస్తే అక్కడలేదు, ఎందుకు లేదో ఇంతవరకు enquiry లేదు. కో-ఆపరేటివ్ ఉద్యమానికి మచ్చు తునక బంటుమిల్లి. ఈ రకంగా రెండు లక్షలలోనుంచి 125 వేల బినామీలోన్స్ శాంక్షన్ చేయించుకున్నారు. బంటుమిల్లి రూరల్ బాంకు, సెంట్రల్ బాంకు Crop and loans society కి ముగ్గురికి ఇందులో సంబంధాలున్నాయి, మంత్రివర్యులు దానిని serious గా తీసుకుని enquiry చేయిస్తే ఋజువవుతుంది. ఈ fraud కు బాధ్యులైన వారిపై చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాను. పశ్చిమ గోదావరి జిల్లా పరిస్థితులు మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అక్కడ కో-ఆప రేటివ్ సెంట్రల్ బ్యాంకు పరిస్థితులు చాలా దారుణంగా వున్నాయి. కొమ్మర ప్రసిడెంటు గారు లక్ష రూపాయిలు తినేశారు. వేరొకరు 20 వేల రూపాయిలు తినేశారు. అవి unlimited societies కాబట్టి ప్రజలనుంచి వసూలు చేస్తాము, వారిపై చర్య తీసుకుంటామని అన్నారు. పోలీసు కేసు పెట్టామన్నారు: ఇప్పుడు under ground అయిపోయాడు, దొరకడంలేదు అంటున్నారు. నిజానికి పోలీసు లేదు, enquiry లేదు, ఏమీలేదు. అతడు అక్కడే ఉన్నాడు. మంత్రిగారు ఈ floor మీద ఇచ్చిన సమాధానానికి ఆచరణ ఈ విధంగావున్నది. తాడేపల్లిగూడెం ఫెడరేషన్ గోడావున్‌లో 240 బస్తాల అమోనియం సల్ఫేటు భ్రమింపజేశారు. ఈ

విషయమై మంత్రివర్యులకు letter కూడా వ్రాశాను. బాంకు అధికార వర్గం వారు తినేసి దొంగలు ఎత్తుకొని పోయారని పోలీసు రిపోర్టు ఇచ్చారు. పోలీసు enquire చేసినతరువాత ఒక డైరెక్టరు గోడౌవున్‌లో దొరికింది. వారు అధికార పక్షంవారు. వారిపై కేసు పెట్టే విషయమై D.S.P. తటపటాయిస్తూండగా పోయినది అమోనియం సల్ఫేటుకాదని, ఏదో రంగువేశారని బమ్మిని తిమ్మి చేసి ఊరుకున్నారు. తాడేపల్లిగూడెం ఫెడరేషన్ డిపోలో జరిగింది ఇది. అది గంగా ప్రవేశం అయిపోయింది. కొవ్వూరులో 30 వేలవరకు సరుకు ఉండవలసింది పోతే అగ్రికల్చరు డిపార్టుమెంటువారు case పెట్టారు, గవర్నమెంటులో కేసు పెడితే కో-ఆపరేటివ్ డిపార్టుమెంటువారు accounts సరిచేసి సక్రమంగా distribute చేశారని రికార్డుతయారుచేశారు. ఈ విషయాలన్నీ మంత్రివర్యుల దృష్టికి తెస్తున్నాను. పరిస్థితులు ఇలా ఉన్నందువల్ల అల్లరి వస్తుందనే ఉద్దేశ్యంతో మధ్య కురిసిన వర్షాలలో కొన్ని వేల అమోనియం సల్ఫేటు గంగలో కలిసి పోయిందని రిపోర్టు వ్రాయించారు. వేలకొలదీ రూపాయిలు ఈ విధంగా mismanagement అయిపోతున్నాయి. మంత్రివర్యులు రిప్లైఇవ్వరు ; enquiry చేయించరు. వర్షాలు వచ్చాయనే అవకాశం చూచుకొని లక్షరూపాయిలు కాజేయాలనే ప్రయత్నం జరుగుతోంది. ఈ రకంగా లక్షలు కైంకర్యం చేస్తున్నారంటే చర్యలు తీసుకోరు. పేదవారికి అప్పులు యివ్వడానికి scope పెట్టారు. ఈ బిల్లుప్రకారం కొద్దిమంది పెత్తన దారులు: భూస్వాముల కుటుంబాలు ఈ సొసైటీలను చేజిక్కించుకొని సౌకర్యాలను వాడుకునే ప్రమాదంవుంది. పేద వారికి అవకాశాలు లేవు. ఈ బిల్లు fundamental గా మార్పులు చేయవలసిన అవసరం ఉందని మనవి జేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ. ఎమ్. వీరరాఘవరావు (ప్రత్తిపాడు) : అధ్యక్షా, కో-ఆపరేటివ్ బిల్లును సెలక్టు కమిటీకి పంపబోయేముందు జరిగిన చర్చలోకూడా కొన్ని ముఖ్యమైన సూచనలు చాలామంది సభ్యులు చేశారు. కో-ఆపరేటివ్ సంస్థలో ప్రశిడెంటులుగా ఉన్నవారు వారే ఎన్నికలు జరిపించటమువల్ల ఎప్పుడూ వారే అధికారంలో ఉంటున్నారని వారిని ఎవరూ దింపలేక పోతున్నారని ఇందువల్ల సంఘాలలో చాల అన్యాయాలు జరుగుతున్నాయని సభ్యులు సూచించారు. ఈ విషయాన్ని కూడ లెక్కచేయకుండా పాత పద్ధతినే ఎన్నికలు జరిపిస్తామని బిల్లులో సూచించారు. పంచాయితీ బోర్డు లగాయితు పార్లమెంటు ఎన్నికల వరకు backward classes కు scheduled castes కు కొన్ని సీట్లు రిజర్వేషన్ చేస్తూనే ఉన్నారు కాని కో-ఆపరేటివ్ సంస్థలలో మాత్రం అటువంటి రిజర్వేషన్ లేదు. అక్కడ

కూడా న్యాయం జరగాలంటే పేద తరగతి రైతులకు రిజర్వేషన్ కావాలి. ఆ విధంగా రిజర్వేషన్ చేస్తే ఎన్నికలలో వారు పాల్గొనటం, ఆ వర్గానికి సంబంధించిన మెంబర్ల కష్టసుఖాలను గురించి కమిటీసమావేశాలలో మాట్లాడి సేవచేయడం, న్యాయంకోసం దెబ్బలాడడం జరుగుతుంది. అయిదెకరాల లోపు భూమిఉన్న రైతులకు ప్రతి సొసైటీ మానేజింగ్ కమిటీలోను మూడుసీట్లు కేటాయించేటట్లు నిబంధన ఉండాలని సూచిస్తున్నాను, ఈ విధంగా పెట్టకపోతే ప్రతిగ్రామంలోని కో-ఆపరేటివ్ సొసైటీలోను పెద్ద భూస్వాములు వారి బంధువులే డైరెక్టర్లుగాను సెక్రటరీలుగాను ఉండి మధ్య తరగతి వారికి పేదవారికి లోన్స్ రాకుండా బాధ పెట్టడం జరుగుతుంది. ఇప్పుడు జరుగుతున్నది కూడా అదే. చిన్న సొసైటీ లలో 5 ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు మూడు స్థానాలు రిజర్వ్ చేయించే ఏర్పాటు కలిగించాలని కోరుతున్నాను. చెరుకు ఉత్పత్తిదారుల కొరకై Sugarcane growers societies ను నిర్మించారు. అవి ఎన్నో రకాలుగా సహాయ పడుతూ ఉండేవి. దరిమిలా రిజర్వ్ బ్యాంకువారు ఆ సొసైటీలను ఆపుచేయాలని వాటికి లోన్స్ యివ్వకుండా చేశారు. అందువల్ల చెరకు ఉత్పత్తి దారులకు పెట్టుబడి నిమిత్తమై అప్పులు దొరకక చెరుకు ఉత్పత్తి దెబ్బతినే పరిస్థితి కలిగి చెరుకు పండించే రైతులు చాలా బాధలు పడిపోతున్నారు. సెంట్రల్ కో-ఆపరేటివ్ డిప్యూటీ మినిష్టరు గారైన బి.ఎస్. మూర్తిగారికి కాకినాడలో ఒక మెమొరాండము ఇచ్చాము. వారు పరిశీలించి సహాయ పడతామని వాగ్దానము చేశారు. ఈ కారణం వల్లనే Sugarcane growers' societies బదులు agriculture improvement societies పెట్టండి అని కాకినాడలో డిప్యూటీ రిజిష్ట్రారుగారు sugarcane growers' societies ప్రెశిడెంట్లను పిలిచి సమావేశం ఏర్పాటుచేసి కొన్ని బైలాస్‌ను రూపొందించి ఇచ్చారు. ఇది చాలాసంతోషించ వలసిన విషయం. చెరుకు ఉత్పత్తిదారులకు ప్రత్యేక సౌకర్యాలు లేకపోతే చెరుకు ఉత్పత్తి దెబ్బతినడమేకాకుండా పంచదార ఎగుమతి, dollar exchange సౌకర్యాలుకూడా నశించిపోతాయని మనవి చేస్తున్నాను. sugarcane growers societies అను పేరుతో కాకుండా agricultural development Co-operative societies అను పేరుతో తొందరలో ఏర్పాటు చేయించాలనికోరుతున్నాను. Field labour cooperative society లను అన్ని గ్రామాలలో వున్న ప్రజలు పెట్టుకోడానికి అవకాశం వుండడములేదు. తూర్పు గోదావరిజిల్లా పత్తిపాడు తాలూకాలోని కొన్ని గ్రామాలలో ప్రజల దగ్గరనుంచి రు. 500/- ల చొప్పున వసూలుచేసి కాకినాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో డిపోజిట్ చేయడము జరిగింది. ఎంతోకాలమునుంచి ఈ డబ్బు ఆ bank లో వుంది. ఈ రోజువరకు

సొసైటీలు రిజిష్టరు అయినట్లుగాని, లేక డబ్బును తిరిగి తీసుకొని పొమ్మనిగాని చెప్పకుండా ఆ డబ్బును అలాగే బ్యాంకులో వుంచుకొన్నారు. కొన్ని బ్యాంకులలో ఆ రకమైన అన్యాయము జరుగుతున్నపుడు ప్రభుత్వము గట్టి చర్యలు తీసుకొన వలసిన అవసరమువుంది అని మనవిచేస్తున్నాను. ఈ వర్గము, ఆ వర్గము అనే భేదము లేకుండా గ్రామాలలో వున్న పేద ప్రజలకు కో-ఆపరేటివ్ సంస్థల ద్వారా విరివిగా సహాయము చేయడము చాల అవసరము. F. L. C. Society లు ప్రతి గ్రామములోను వుండేటట్లుగా చూడాలని ఆయా ప్రాంతాలలో వున్న కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులకు ఆదేశించాలని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎ. కృష్ణయ్య (వెంకటగిరి) : అధ్యక్షా మహాశయా, సహకార శాఖా మంత్రిగారు తెచ్చిన ఈ బిల్లును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. ఇప్పుడు సహకార సంఘాలను విస్తృతముగా స్థాపించుకొనడము సులభమే. అటువంటి సంఘాలు సుస్థిరముగా వుండడానికి ప్రతి మెంబరుకు చిరకాలము న్యాయము జరిగేరీతిగా పరిపాలన చేసే పాలకవర్గము, ప్రెసిడెంట్సు వుండడము అవసరము అని మనవి చేస్తున్నాను. అందుచేత ఎట్లా అయితే పంచాయతీ ఎలక్షన్సు అధికారుల ఆధ్వర్యాన జరుపబడుచున్నవో ఆ విధముగానే ఈ సహకార సంఘాలకు సంబంధించిన ఎన్నికలు కూడ జరుపడము న్యాయము, అవసరమని మనవి చేస్తున్నాను. ప్రతివారు మెంబరుగా చేరే అవకాశము ఈ బిల్లులో కలుగచేసినందుకు మంత్రిగారికి అభినందనములు తెల్పుతున్నాను. అయితే ఈ సంఘాలను విరివిగా స్థాపించి, విరివిగా మెంబర్సును చేర్చుకొన్నపుడు అందరికి సరిపోయిన ధనము ఇచ్చే పద్ధతి ఈ బిల్లులో చూపించలేదని మనవి చేస్తున్నాను. Weaker sections కి ఎక్కువ సహాయము చెందే రీతిగా ఒక నిబంధన వుండడము అవసరము. ఇక ఋణాలు 2, 3 రకాలుగా ఇస్తున్నారు. ఈ డబ్బులో సామాన్య ప్రజలకు surety loans ఇచ్చేదానికి ఎక్కువగా కేటాయించాలని మనవి చేస్తున్నాను. ఈ సంఘాలు ఉద్యోగుల మూలముగా మంచి పరిస్థితులలో నడవవచ్చు. లేక వారికి అనుభవము లేకపోవడమువల్ల నిస్సహాయకారిగా వుండవచ్చు. అందువల్ల వారికి కూడ ఒక ప్రత్యేకమైన సర్వీసు కేడర్‌ను ఈ బిల్లులో ఏర్పాటు చేస్తే బాగుంటుంది. Service surety ని ఇవ్వడమువల్ల వారు ఉత్సాహముగా ఈ సంఘాలలో పని చేసేదానికి వీలవుతుంది. జాయింటు కో-ఆపరేటివ్ ఫార్మింగ్ సొసైటీలను విస్తృతముగా స్థాపించి, వాటి ద్వారా రైతు అందరికి ఆర్థిక స్తోమతను చేకూర్చి, రైతులకు reliable surety ని కల్గించాలని ప్రచారముచేస్తున్నాము. ఆ విధముగా చాల నిర్మించబడినవి. భూ సంస్కరణవల్ల వచ్చిన భూమిని పేదవారికి ఇచ్చి, వారికి-

తగిన ఆర్థిక వసతిని కూడ సమకూర్చి వ్యవసాయము చేసుకొనే దానికి ఉపయోగ పడే విధముగా ఈ బిల్లులో తగు ఏర్పాటు కావాలని ప్రార్థిస్తున్నాను. వడ్డీ వ్యాపారస్థులు ఈ సహకార సంస్థలలో మెంబర్సుగా వుంటారు. విచక్షణ లేకుండా చేర్చుకోవాలని దీనిలోవుంది. ఎవరిని చేర్చుకోవాలి, ఎవరిని చేర్చుకోకూడదు అనే విచక్షణ వుండడము కొంత అవసరము. అయితే ఇక ముందు మాత్రము వడ్డీ వ్యాపారస్థులను ఈ సంఘాలలో చేర్చుకొనడమువల్ల ఏరీతిగానూ ఉపయోగపడదని మనవి చేస్తున్నాను. ప్రస్తుత విధానంలో వున్న unlimited liability అనేది ప్రమాదకరముగావుంది. అటువంటి దానిని తీసివేసి limited liability ని ప్రతి సంఘములోను పెడితే ధైర్యముగా ప్రతి ఒక్కరూ తోడి మెంబర్సుకు సహాయము చేయడానికి పూనుకోగలరని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. మల్లారెడ్డి (సుల్తానాబాద్): అధ్యక్షా, కోపరేటివ్ సొసైటీలకు సంబంధించిన ఈ బిల్లును ప్రభుత్వం ఎన్నిరోజులలో తయారుచేసినదో తెలియదు కాని జాయింట్ సెలక్టుకమిటీలో దాదాపు 14 sittings లో నెలరోజులపాటు చర్చించబడి నట్లు తెలుస్తున్నది. అభివృద్ధికరమైన క్లాజులను మంత్రిగారు దీనిలో చేర్చారా లేదా అన్నవిషయం నేనిక్కడ చెప్పవలసిన అవసరంలేదు. ఆంధ్రలో 1982 వ సంవత్సరంలో కోపరేటివ్ సొసైటీలు అమలులోనికి వచ్చాయి. తెలంగాణా చాలా వెనుకబడిన ప్రాంతం. దాదాపు 20 సంవత్సరాల తరువాత 1952 వ సంవత్సరంలో ఈ ప్రాంతంలో ఈ సొసైటీలు రావటం జరిగింది. ప్రభుత్వం మనదేశంలో వున్న బీదతనాన్ని దృష్టిలో పెట్టుకొని కోపరేటివ్ మూవ్‌మెంట్‌ను ముందుకు తీసుకు పోవాలని, సొసైటీలను ఏర్పాటు చేయటం అవసరమనే లక్ష్యంతో వున్నట్లు ప్రభుత్వం యొక్క planning వల్ల తెలుస్తున్నది. కాని జరుగుతున్న విధానం చూస్తుంటే అది సక్రమంగా అమలు జరగటంలేదు. ప్రజలు షేర్‌హోల్డర్స్ చేసే చిక్కులలోపడి, లిటిగేషన్స్‌లోపడి, ఏమాత్రం లాభపడటం లేదని తెల్పటానికి సాహసిస్తున్నాను. ఈ బిల్లును అమలు జరిపేముందు లిటిగేషన్స్‌ను తీర్చటానికి మంత్రిగారు స్వయంగా పూనుకొంటారా అని అడుగుతున్నాను. ఒకవైపు పేద ప్రజలు పెట్టుబడి పెట్టుకొనే శక్తి లేక ప్రభుత్వం మీద ఆధారపడి సొసైటీలవైపు చూస్తున్నారు. కాని సొసైటీలు పెట్టి లిటిగేషన్స్‌ను భరించలేక, వాటిని పరిష్కరించుకోలేక ప్రభుత్వంవైపు చూస్తున్నారు. ఈ విధంగా ఏ ఉద్దేశంలో సొసైటీలను ఏర్పాటు చేశామో వాటిని నెరవేర్చక నిర్లక్ష్యం చేస్తే దేశంలో ఉత్పత్తి ఆగి పోతుంది. ప్రజలకు ఎన్నో ఇక్కట్లు కల్గుతాయి. ప్రభుత్వం వాటన్నింటిని దృష్టిలో వుంచుకోవాలి. ఇది దైనందినచర్యగా ప్రభుత్వం భావించాలి. అన్ని విషయాలను

పరిశీలించినప్పుడు 127 క్లాజులు చాలవని అనుకోవచ్చు. జాయింట్ సెలక్టు కమిటీలోని సభ్యులు, వున్న ఇబ్బందులన్నీ చెప్పుకొని వుండవచ్చు. లేకపోతే దానిని పరిశీలించటానికి ఇన్నిరోజులు అవసరమై వుండదు. ఈ లిటిగేషన్స్ విషయాలన్నీ వారు పరిశీలించారోలేదో. నాకు బాధ కల్గించే విషయం ప్రజలు రిజిష్ట్రారు చుట్టూ, డిప్యూటి రిజిష్ట్రార్ చుట్టూ తిరగటం, సొసైటీలవైపు చూడటం అసహ్యంగా వుంటుంది. అది ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తుందని మనవి చేస్తున్నాను. అనేక రకాల సహకార సంఘాలు వున్నాయి. వీటిలో ముఖ్యంగా వ్యవసాయ సహకార సంఘాలపట్ల ప్రభుత్వానికి ఇష్టం వున్నదో లేదో తెలియదు. వీటిని చిన్నచూపు చూస్తున్నదనిపిస్తున్నది. వాటికి సంబంధించి ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోవటంలేదు. సహకార వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేయాలనేది కేంద్ర ప్రభుత్వం పాలసిగా పెట్టుకొని orders పంపిస్తే మన ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నామన్నంత మాత్రాన ప్రజలకు లాభం కలుగదు. వ్యవసాయ సహకార సంఘాలకు సంబంధించి ప్రభుత్వ పాలసీ ఏమిటని నేనొక short notice question ఈ మధ్య పంపించాను. మన రాష్ట్రంలోని రైతులకు ఈ సంఘాలపట్ల అనుమానం వుంది. కలెక్టివ్ ఫార్మింగ్ అంటూవుంటుంటే రైతుకు వ్యక్తిగత స్వాతంత్ర్యం వున్నదా అనే అనుమానం వారికి కల్గుతున్నది. నేనా ప్రశ్న అడిగినప్పుడు దానికి సమాధానం చెప్పవలసిన అవసరం ఏముందని అనుకోవచ్చు లేదా వారికి బాధకల్గివుండవచ్చు. కోపరేటివ్ ఫార్మింగ్‌కు, వ్యక్తిగత స్వాతంత్ర్యానికివున్న తారతమ్యం రైతులకు తెల్పితే వారు అర్థం చేసుకొని ముందుకు వస్తారు. ఈనాడు ఎంతోమంది రైతులు పెట్టుబడి లేక ఇబ్బందిపడుతున్నారు. కోపరేటివ్ ఫార్మింగ్‌లో ప్రభుత్వం సహాయం చేస్తుందని చెబితే వారు చేరటానికి భయపడరు. అందువల్ల కోపరేటివ్ ఫార్మింగ్ గురించి విరివిగా ప్రచారం జరగాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. ప్రసాదరావు (ఖమ్మం): అధ్యక్షా, మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశపెడుతూ ఇది సర్వరోగ నివారిణి అని గ్రామీణ ప్రజలయొక్క ఆర్థిక సంక్షేమాన్ని సాధించటానికి ఇది చక్కనిబిల్లు అని హర్షించారు. సర్వరోగాలు పోగొట్టటానికి కాని లేక గ్రామీణ ప్రజలయొక్క ఆర్థిక పరిస్థితిని బాగుచేయటానికి కాని ఈ బిల్లులో అవకాశాలు కల్పించారా అని నేను అడుగుతున్నాను. ఆంధ్రలో ఒక చట్టం, తెలంగాణాలో ఒక చట్టం వుండేవి. వాటిలో వున్న అంశాలకంటే కొత్తగా విషయాలను, మంచి విషయాలను ప్రవేశపెట్టారాఅని ప్రశ్నిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం కోపరేటివ్ ఎక్స్‌పర్ట్స్ కమిటీనివేసి మోడల్ బైలాస్‌ను తయారు

చేయించింది. స్టేట్ ఎడ్వైజరిబోర్డు కొన్ని సలహాలు ఇచ్చింది. ఈ బిల్లు సెలక్టు కమిటీకి, రీజినల్ కమిటీకి వెళ్ళి, ఆ సలహా లన్నీ దృష్టిలో పెట్టుకొని పబ్లిక్ ఒపీనియన్‌తో తీసుకురాబడిందని మంత్రిగారు చెప్పారు. అది వాస్తవమే కావచ్చు. కాని నూతనమైన మార్పులు, నూతనమైన పోకడలు ఈ బిల్లులో లేవు. ఈనాడు గ్రామసీమలలో వున్న పరిస్థితులను బాగుచేయాలంటే ఈ బిల్లులో వున్నవాటికి భిన్నమైన పద్ధతులు అవలంబిస్తే తప్ప లేకపోతే అది సాధ్యం కాదని మనవిచేస్తున్నాను. సహకార ఉద్యమం పెద్ద మోసంతో కూడుకొన్న ఉద్యమంగా వుందని దీనిలో భూస్వాములు, పెత్తందారీశక్తులు ప్రవేశించి ఆ సంఘాల గొంతు నులుముతున్నాయన్న సంగతి అందరకు తెలుసు. మొట్టమొదట ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పుడే మంత్రిగారు ఈ సహకార సంఘాలు గుత్త సంస్థలుగా తయారవుతున్నాయని, ఎవరి చేతుల్లో మినిట్స్ బుక్ వుంటుందో అది వారి చేతుల్లోనుండి బైటకు రావటం లేదని, దానిని మార్పించటానికే పెద్ద ప్రయత్నం చేశామని చెప్పారు. కాని దానిని ఈ బిల్లులో ఏవిధంగా సాధించదలచుకొన్నారో నాకు అర్థం కావటం లేదు. ఈనాడు సహకార సంఘాలలో ఉన్న పరిస్థితులను గురించి ప్రభుత్వం ఆలోచించాలి. ఈనాడు సహకార ఉద్యమంలో పెద్ద అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నవి. సహకార సంఘాల ద్వారా వచ్చే డబ్బు చాలా కొద్దిమంది చేతులలోకి బినామి లోన్సు రూపంలో పోతున్నది. ఈ సహకార సంఘాలను రాజకీయ లాభంకోసం, రాజకీయాలను బలపరుచుకోవడం కొరకు పాలకవర్గ పార్టీ ఒక సాధనంగా ఉపయోగించుకుంటున్నదనే విషయం కూడ సభ ముందుకు వచ్చింది. అయితే ఈ విషయాలగురించి మంత్రిగారు ఔను అనవచ్చు లేదా కాదు అనవచ్చు. ఒక విషయం మాత్రం స్పష్టం. సహకార ఉద్యమం ఎవరికొరకు ఉద్దేశించబడింది ? నిజంగా గ్రామీణ ప్రజల అభివృద్ధికోసం ఉద్దేశించబడినచో గ్రామీణ ప్రజలలో ఉన్న పేద ప్రజలకోసం ఇది ముందుగా ఉపయోగపడాలి. కాని సహకార ఉద్యమం, సహకార శాసనం అటువంటి ప్రజలకోసం ఉపయోగపడలేదని చెప్పాలి. అటువంటి వారికోసం ఉపయోగపడనిచో ఎందుకు మనం చర్చలు జరుపుకోవాలి. నాల్గవ సహకార కాంగ్రెస్ ఢిల్లీలో జరిగింది. వారు ఇచ్చిన రిపోర్టును పరిశీలించవచ్చు. ఈవేళ రైతాంగానికి కావలసిన పరపతులలో, గ్రామసీమలలో అవసరమైన పరపతులలో నూటికి 15 వంతులు మాత్రమే ఈ సహకార సంఘాలద్వారా సర్దుబాటుకావడం జరుగుతున్నదని వారు ఇచ్చిన రిపోర్టు ద్వారా తెలుస్తున్నది. 10-12 సంవత్సరాలుగా సహకార ఉద్యమాన్ని అభివృద్ధిచేయుటకు ఇన్ని ప్రయత్నాలు జరిగిన తర్వాత కూడ సహకార సంఘాల ద్వారా నూటికి 15 పాళ్ళు మాత్రమే credit ఇవ్వగలుగుతున్నా

రంటే ఈ రూపంలో ఎన్ని సంవత్సరాల తర్వాత ప్రజలకు అవసరమైన credit ఈ సంఘాల ద్వారా మనం ఇవ్వగలుగుతాం? ఎన్ని ప్రణాళికల ద్వారా మనం దానిని సాధించగలమో కూడ అనూహ్యంగా ఉన్నది. దీనితోపాటు నేడు గ్రామ సీమలలోని పరిస్థితులను చూచిన నూటికి 85 పాళ్ళు ఈ పరపతి వడ్డీ వ్యాపారం నుండి వస్తున్నదని ఇదే రిపోర్టులో వ్రాశారు. బహుశః ఇది ఏ మోడల్ సర్వీసులను బట్టో ఈ రిపోర్టు తయారై ఉంటుంది. కాబట్టి ఇంకా చాలా అధికభాగమే ఈ credits వడ్డీ వ్యాపారస్థులనుండి రావడం జరుగుతున్నది. ఆ ఇచ్చే 15 పాళ్ళు credit కూడ ఎవరికి పోతున్నది? ఇప్పటికీ అనేక రూపాలలో ఆస్థులు, భూములు, ధనం ఉన్నట్టి వర్గం చేతులలోకే పోతున్నది. తమ ఉత్పత్తికి గాని తమ లాభాలకు గాని ఏ ఇతర resourses అవసరంలేనట్టి వర్గమే ఈ credit ద్వారా వచ్చు సౌకర్యాలను కూడ అనుభవించడం చాలా దారుణమైన విషయం. మనం ఎన్ని చట్టాలు చేసినా, ఎన్ని విధానాలు రూపొందించినా, బినామి లోన్సును బట్టి పోయినా, ఆస్తులను బట్టిపోయినా, పరపతులను బట్టిపోయినా బాగా ఆస్తి యున్నవారికే ఈ సొసైటీల ద్వారా credit లభిస్తుంది. అది లేనివారికి credit లభించదు. కాబట్టి నూటికి 80 మందిగా గల పేద ప్రజలు, వ్యవసాయ కూలీలు ఈ సొసైటీలతో సంబంధం ఉంచుకోవలసిన అవసరం లేదు. ఇందులో కొన్ని సొసైటీస్ security loans ఇస్తున్నప్పటికి అవి ఎవరికి ఉపయోగపడడం లేదు. ఈ ఇచ్చే అప్పులు గ్రామసీమలలో ఉన్న పరిస్థితులను బాగుపరుస్తున్నవా? రైతాంగపు ఋణ భారాన్ని తీర్చుటకు ఉపయోగపడడం లేదు. ఇదివరకున్న అప్పులో ఇది కూడ ఒక భాగంగా పోతున్నది. చిన్న, మధ్యరకపు రైతులు ఋణ భారంనుండి విముక్తికావడానికి అవకాశాలు లేక బాధపడుతున్నారు. అందువల్ల productive side లో డబ్బు ఖర్చు చేయలేకపోతున్నారు. ఒక్కొక్క సభ్యునికి average గా 144 రూ॥లు వచ్చినట్లు ఇదే రిపోర్టు చెపుతున్నది. బాగా ఆస్తులున్న వారికి రెండువేలు, మూడువేలు వస్తవి. లేనివారికి 10–20 రూ॥లు వస్తవి. ఈ పది రూ॥లతో ఉత్పత్తిని అధికం చేసేది ఎలా? గ్రామసీమలలో అసమానత్వాన్ని తొలగించేది ఎలా? వడ్డీ వ్యాపారుల దగ్గరకు పోకుండా ఉండేది ఎలా? భూస్వాముల పెత్తనాన్ని ఎదుర్కొనేది ఎట్లా? ఇటువంటి పరిస్థితులలో గ్రామ సీమలను మెరుగుపరుస్తుందంటూ ఈ బిల్లును గురించి మంత్రిగారు చెప్పడం చాలా ఆశ్చర్యకరమైన విషయం. అలాంటి మార్పు తీసుకరావడం ఈ చట్టం ద్వారా సాధ్యంకాదు. వారు ఏ వినాదం చెప్పినా— ప్రజాస్వామ్య సోషలిజం అని చెప్పినా దేశంలో జరుగుతున్నదిమాత్రం పెట్టుబడిదారీ విధానం. అందులో గుత్త పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందుతున్నది అని జయపూర్ కాంగ్రెసులో

చాలా మంది కాంగ్రెసు సభ్యులే చెప్పారు. భూ సంస్కరణలు అని చెప్పి కౌలుదార్లను ఆంధ్ర ప్రాంతంలో వెళ్ళగొట్టిన సంగతి మనకు తెలుసు. పంచాయితీరాజ్, భూస్వామ్య వికేంద్రీకరణ గ్రామసీమలలో కాంగ్రెసుపార్టీ అధికారాన్ని బలపర్చుకోవాలనే దృష్టితో తప్ప పరిస్థితులను ముందుకు తీసుకపోవడానికి జరుగుటలేదు. అందువల్ల నినాదాలు ఎన్నియో చెప్పవచ్చు. ఈ నినాదాలను ఆచరణలో పెట్టడం వచ్చేసరికి మన పరిస్థితులు రోజు రోజుకు దారుణంగా తయారౌతున్నవి. గ్రామసీమలలో ఉన్న సహకార సంఘాలను భూస్వాముల కంట్రోలునుండి, కాంగ్రెసు పార్టీ సభ్యుల యొక్క ఆధిపత్యంనుండి తప్పించి ప్రజా స్వామ్యయుతంగా నడిపించిన నాడే ఈ బిల్లు ఆశించిన ఫలితాలు నెరవేరుటకు అవకాశం ఉంటుంది ఆ విధంగా ఈ బిల్లును మార్పుచేయాలి. ఈ బిల్లులో 'అ నుండి ఱ వరకు' రిజిస్ట్రారుకు అధికారాలు ఉన్నవి. చాలామంది సభ్యులు చెప్పినట్లు ఇది సహకార సంఘాల బిల్లు అనుటకంటె సహకార సంఘాల రిజిస్ట్రారు యొక్క అధికారాల బిల్లు అనడం మంచిది. అందులో ఏమాత్రమూ అతిశయోక్తి లేదు. అసలు రిజిస్ట్రారు లేనట్టి సెక్షన్లుగాని, క్లాజులుగాని బహు స్వల్పం సభ్యులు విమర్శిస్తారని మంత్రిగారికి ముందే తెలుసు. సహకార సంఘాలను ప్రజాస్వామ్యయుతంగా చేయాలని ప్రయత్నాలు జరుగుతున్న పరిస్థితులలో రిజిస్ట్రారు ఎక్కడినుండి వస్తారు ? మన రాష్ట్రంలోని వేలాది సొసైటీలను అభివృద్ధి చేయుటకు ఆయనకు శక్తి ఎక్కడ ఉన్నదో నాకు అర్థం కావడంలేదు. ఒక ఊరిలో మాకు సొసైటీ కావాలని అప్లికేషన్ పెట్టిన దగ్గరనుండి ఈ రిజిస్ట్రారు రంగంలోకి వస్తాడు. ఆయన అనుమతి, అభీష్టం లేకుండా సొసైటీ ఏర్పడదు. అసలు model bylaws తోనే ప్రారంభమౌతుంది. model bylaws లేకుండా ఎవరైనా తమకున్న అనుభవంతో ఒక bylaw ను తీసుకవెళ్ళి రెజిస్టరు చేయమంటే రిజిస్ట్రారుగారు చేస్తారనే నమ్మకం లేదు. అందువల్ల model bylaws దగ్గరనుండి సొసైటీస్ సూపర్ సీడ్ చేయడం దాకా, wind up చేసేదాకా వారికే అధికారం ఉంది. ఎక్కడైనా అధికారం చాలదంటే అక్కడ ప్రభుత్వం రంగంలోకి వస్తుంది. ఇది ప్రజాస్వామ్యమేనా ? ఈ సహకార సంఘాలను అభివృద్ధి చేయుటకు ఈ బిల్లు ద్వారా ఏవిధంగా ప్రయత్నం చేస్తారు? ఈ సహకార సంఘాలను ప్రజాస్వామ్యయుతంగా చేయాడానికి ఏరకంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి? అయితే దీనిని ఎక్కడో ఒకచోట మొదలు పెట్టాలి. వీటిని అభివృద్ధి చేయాలంటే భూస్వామ్య వర్గాల కంట్రోలునుండి తప్పించాలంటే, వీటిల్లో వున్నవారికే కాకుండా పేదవారికి ఉపయోగపడాలంటే దీనిలో మౌలికమైన మార్పులు తీసుకురావాలి. అయితే ఎక్కడనుంచి తీసుకురావాలి? ఎక్కడనుంచో ఒకచోట ప్రారంభించకపోతే ప్రజాస్వామ్యయుతం కాదు.

అయితే యిందులో ఒక ముఖ్యమైన విషయం ఉన్నది. ఇప్పుడు ఏ 10 మంది సభ్యులు అయినా సొసయిటీ పెట్టుకోవచ్చు. గాని అలా register చేస్తారా? ఆ గ్రామంలో ఒక సొసయిటీ వుండి ఎవరయినా 10 మంది సభ్యులు మాకు ఆ సొసయిటీలో చేరడం యిష్టంలేదని మేము వేరే Society పెట్టుకుంటామంటే register చేస్తారా? ఇందులో వ్రాసుకున్న Bye-laws కు అనుగుణ్యంగా 10 మంది సభ్యులు సంతకాలు పెట్టాలి. అప్పుడే సొసయిటీలకు ఆర్థిక సౌష్టవం వుంటుంది. అయితే సొసయిటీలు register అవుతాయా అంటే లేదు. అనేక సందర్భాలలో చేయలేదు. ఇకముందు చేస్తారేమో తెలియదు. చట్టానికి అనుకూలంగా Bye laws కు అనుగుణ్యంగా వుండి యీ సొసయిటీ అభివృద్ధి అవుతుంది అనే నమ్మకం Registrar లో వుండాలి. ఆయనను నమ్మించేది ఎట్లా? ఇది అభివృద్ధి అవుతుందని 10 మంది లేక 20 మంది సభ్యులకు నమ్మకం కలిగితే చాలదు. Registrar గారికి నమ్మకం వుంటేనే register చేయాలనే అధికారాలు ఎందుకు యివ్వాలి? ఇది రాజ్యాంగానికి విరుద్ధంగా వుందని చాలామంది సభ్యులు చెప్పారు. కావచ్చు. అసలు ప్రభుత్వం ఒక Policy నిర్ణయించుకున్నప్పుడు స్పష్టంగా ఒక అభిప్రాయానికి రావాలి. అసలు ఎవరైనా కొంతమంది సభ్యులు కలసి ఒక సొసయిటీలో మేము చేరము అంటే మీ గ్రామంలో యిదివరకే ఒక సొసయిటీ వుంది కాబట్టి మీరు కూడా అందులోనే చేరాలి అని నిర్బంధంద్వారా చేర్పించడం చాలా అసమంజసంగా వుంటుంది. ఎవరైన కొంతమంది కలసి ఒక కొత్త సొసయిటీ పెట్టుకొనే అవకాశం కావాలని Select Committee stage లో అడిగాం. పోనీ వేరే గ్రామం యొక్క శివార్లలో గాని యింక ఎక్కడయినా సొసయిటీ పెట్టుకుంటాం అన్నాం. Split చేయడానికి అవకాశం యివ్వమంటే మొత్తం సొసయిటీలో 2/3 majority కావాలన్నారు. ఒక పెద్ద గ్రామంనుండి ఒక చిన్నగ్రామం విడిపోవాలంటే ఏ పెద్ద గ్రామం అంగీకరించదు. అసలు యిటువంటి majority హక్కులు రక్షించడానికి మన బిల్లులో తీసుకొనిరావలసిన అవసరం లేదు. Minority వర్గంవారు ఏ కారణం వల్లనైనా రాజకీయ కారణాలు కావచ్చు, యింకేదైనా కావచ్చు. వారికి యిష్టం లేకపోయినప్పుడు ఒక కొత్త సొసయిటీని పెట్టుకోవలసివస్తే ఆ విధంగా పెట్టుకోవడానికి Bye laws లో ఎక్కడ అవకాశం లేదు. దానికి 2/3 majority కావాలి. దానినిబట్టి ఏమి విదితం అవుతుందంటే అటువంటి సొసయిటీ చీలిపోవడం మాకు యిష్టంలేదు, అది సాధ్యంకాదని చెప్పడమే. కాని సభ్యులకు ఎటువంటి అధికారమూ లేదు. కాని Registrar గారికి మాత్రం రెండు సొసయిటీలను కలపడానికి గాని ఒక సొసయిటీని రెండుగా విడదీయడానికిగాని లేక వాటి assets ను liabilities ను మార్చడానికి అధికారం యిస్తున్నారు. సభ్యులు చెప్పిన సూచనలను వారు అంగీ

కరించవలసిన అవసరంలేదు. కాని మీ సొసయిటీ కలసి వుండడానికి వీలులేదు విడిపోవాలని తాఖీదు పంపితే విడిపోవాలి. లేకపోతే విడగొట్టినట్లు చెరొక Certificate వారేయిస్తారు. ఈ అధికారం వారికి యిచ్చారు. విడిపోతామని majority కాకుండా minimum కొంతమంది అంటే విడిపోయే అవకాశం వారికి యివ్వకపోవడం రిజిస్ట్రార్‌కు మాత్రం అధికారాలు యివ్వడం చాలా అన్యాయం. అలా కలసి వున్నప్పుడు Registrar తో consult చేసేది Finance bank సభ్యులు మాత్రం consult చేయవలసిన అవసరం లేదు. సభ్యులను Direct చేస్తారు గాని సంప్రదించడం మాత్రం Finance Bank తో. ఇది ఏవిధమైన ప్రజాస్వామ్యమో నాకు అర్థం కాలేదు. ఆ విధంగా model Byelaws గవర్నమెంటునుంచి వస్తవి. గవర్నమెంటు ఫలానా amendment చెయ్యాలంటే చేస్తారు. గాని సభ్యులు amendment తెస్తే ఎవరు తీసుకుంటారు ? సభ్యులు amendment తెస్తే అంగీకరిస్తారో లేదో నాకు తెలియదు. మా Central Bank అనేక amendments పంపించింది. రిజిస్ట్రార్ గారు తిరస్కరించారు. గాని Registrar గారు అనేక amendments direct చేస్తే అంగీకరించాలి. Byelaws యివిగో ఫలానా తారీఖు లోగా చేస్తే మంచిదే. లేకపోతే మేమే చేసి పంపిస్తాం అంటారు. ఈ సొసయిటీలను ప్రజా ఉద్యమాలని చెప్పుకొని ప్రజలే నడపాలని చెప్పుకొన్నప్పుడు అందుచేత వాటిని Voluntary సంస్థలే నిర్వహించాలని అనుకొన్నప్పుడు Registrar గారికి ఎందుకు ఇటువంటి అధికారాలు యివ్వాలి ? ఇక membership గురించి చాలా మంది సభ్యులు చెప్పారు. ఎవరైనా సరే major అయిన వ్యక్తి చేరవచ్చు. గాని ఆ సెక్షన్ మొత్తం చదివితే తెలుస్తుంది. దామోదరరెడ్డిగారు కూడా చెప్పారు. Eligibility మాత్రం వుంటుంది. చేర్చుకోవడం చేర్చుకోకపోవడం సొసయిటీ యిష్టంపై వుంటుంది. చేర్చుకోకపోతే తగిన కారణాలు చెప్పాలి. Sufficient cause వుండాలి. సొసయిటీలో చేర్చుకోడానికి నాకు యిష్టంవుంటే చేర్చుకుంటాను. ఏదో Cause తో report చేస్తే ఎవరికిపోయి appeal చేసుకోవాలి. పోనీ అలాంటి దేమీ అక్కరలేకుండానే కొత్తగా సొసయిటీలు పెట్టుకోడానికి అవకాశం యివ్వండి అంటే అది వీలుకాదు అంటారు. Area of operation వస్తుంది. ఇంకొకటి వుంటుంది. Withdrawal గురించి యిందాకనే చెప్పాను. ఇప్పుడు shares ఉన్నాయి. యీ shares withdrawal తెలంగాణాలో ఆక్టు వుండేది. కాని మన ఆక్టులోమాత్రం అది లేదు. ఎందుకు అలాంటి provision లేదంటె యీరకంగా అందరూ పోతూవుంటె సొసయిటీలు పోతాయి అనే ఉద్దేశ్యంతో కావచ్చు లేక యింకొక కారణం కావచ్చు. Withdraw చేసుకోవాలంటె సభ్యుడు చచ్చిపోయిన తరువాత ఆయన వాటాకు వారసులు శేర shares ను గాని interest ను గాని

withdraw చేసుకోవచ్చు. బ్రతికి వుండగా ఒకసారి ఆ సొసయిటీలో చేరితె ఆ సొసయిటీ నుండి బయటకు రావడానికి అవకాశం వుండదు. Withdraw చేసుకోవాలంటె ఏమిటి నష్టం అని మంత్రిగారిని అడుగుతున్నాను. కొంపలు ఆరిపోయాయా ? అంతమాత్రాన మా తెలంగాణాలో ఎన్ని సొసయిటీలు ఆరిపోయాయి ? సొసయిటీలో చేరడానికి సభ్యులకి ఏవిధంఅయిన హక్కు వుందో విడిపోడానికి కూడా అదేవిధంఅయిన హక్కు వుండాలి. అది సత్సాంప్రదాయం. Voluntary గా ఏర్పడుతున్న సంఘాల నుండి విడిపోడానికి హక్కు లేదు. రాజీనామాకు అధికారం వున్నప్పుడు withdraw చేసుకోడానికి ఎందుకు యివ్వరో నాకు అర్థంకాలేదు. ఇక Management యొక్క అధికారాలు వగయిరా విషయాలు ఉన్నాయి. General body కు అధికారం వుంది అన్నారు. ఏమిటి ఆ అధికారం ? General body రిజిష్ట్రార్ గారి అక్షమతాన్ని ఏరూపాన కాదనలేదు. అన్ని అధికారాలు వారికి యిచ్చినతరువాత general body అధికారం ఏమి వుంటుంది ? 3 మాసాల వరకు కమిటీలు పనిచేసుకోవచ్చు. ఆతరువాత అవసరం అయితె registrar గారు extend చేయవచ్చు. ఎంతకాలం అవసరంఅయితె అంతకాలం చేయవచ్చు. ఆ provision యిందులో పెట్టారు. అందులో యిలావుంది.

"Provided also that where the bye-laws so provide the Government or the Registrar may nominate all or any of the members of the committee for such period as may be specified therein" Bye laws ను ఆమోదించేది specify చేసినవారు. వాటిని వ్రాసేది కూడ వారే. ఎన్నాళ్లు అయినా nominate చేయవచ్చు ప్రభుత్వం. దానితోపాటు general body సమావేశాలను call for చేయడం committee meeting ను పెట్టడంలేదు. అధికారాలు registrar కు తద్వారా ప్రభుత్వానికి వుంది. ఎక్కడైనా ఒక సొసయిటీలో తగాదా వస్తె registrar గారు ఫలానా సొసయిటీ ఎన్నికలకు సమావేశం కావాలని ప్రభుత్వం పిలవవచ్చు రిజిష్ట్రార్ గారి ద్వారా. తగవు వుంటె తగవుమీద తీర్పు చెప్పాలి పరిష్కారము చేయాలి కాని ఆరోపణలు చేయడం మాత్రం సరియైనది కాదు. ఇక సూపర్ సెషన్ విధాన మున్నది. సొసైటీ ఏర్పాటు వడంతో మొదలుపెట్టి 34 వ క్లాజు వచ్చేవరకల్లా సూపర్ సెషన్ విధానము రూపొందించబడింది. సూపర్ సెషన్ అనేది మన రాష్ట్రంలో ఎక్కడకు వెళ్ళినా అధికార పార్టీ యొక్క ప్రాముఖ్యత కే జరుగవచ్చు. లేకపోతే ప్రతిపక్షములను ఇబ్బంది పెట్టడానికి, నష్టపరచడానికి జరుగవచ్చు. మా అనుభవములో అలా జరిగింది. మా ఖమ్మం Central Bank ను ఆవిధముగా చేయడం జరిగింది గాన మంత్రివర్గకాలంలో ఈ సూపర్ సెషన్ అధికారమును ప్రభుత్వం ఏదో తప్పనిసరి

అయిన పరిస్థితులలో ఉంచుకుంటే ఉంచుకోవచ్చునేమో కాని ఇతర పరిస్థితులలో అనవసరం. రిజిష్ట్రారుగారికి ఇష్టం లేకపోతే మీరు తీసుకుంటారా లేదా అనడం పాత మంత్రివర్గము చేసినటువంటి అలవాటు. అటువంటి అలవాట్లు మన సహకార ఉద్యమంలో ప్రజాస్వామ్యాన్ని ప్రవేశపెట్టడానికి ఉపయోగపడుతున్నాయో లేదోమాత్రం నాకు తెలియదు. Societies ను wind up చేయడానికి ఉన్నటువంటి అధికారాలు చూడండి. అనేక సొసైటీలు dorment గా ఉన్న సొసైటీలకు సరైన నాయకత్వము ఉన్నట్లయితే అభివృద్ధిలోనికి తీసుకొనివచ్చిన ఘటనలు మనకు తెలుసు. కాని ఆ రకంగామాత్రం inspection చేస్తే లేకపోతే enquiry చేసినతరువాత, ఈ రెండూ జరిగిన తరువాత రిజిష్ట్రారుగారు wind up చేస్తే చేయవచ్చు. 12 వ క్లాజులో ఒక పొజిషన్ ఉన్నది. గవర్నమెంటుకు బోలెడన్ని అధికారాలు. ఏ కేస్‌లో అయినా సరే రిజిష్ట్రారుగారిని enquiry చేయమనవచ్చు Proceedings నడపమనవచ్చు ఆ రిపోర్టు వచ్చినతరువాత లేక ఆ proceedings తెప్పించుకొని దానిపైన గవర్నమెంటువారికి ఏది ఉచితమని తోస్తే అటువంటి చర్య తీసుకోవచ్చు. ఏదైనా ఒక చర్య తీసుకొనేటప్పుడు చట్టానికి అనుకూలముగానో, చట్టానికి వ్యతిరేకముగానో ఒక చర్య తీసుకొనడం సహజంగా మనం ఎరుగుదుము. కాని ప్రభుత్వానికి ఏదిఇష్టముంటే ఆ ఇష్టమైన చర్య రిజిష్ట్రారుగారు అంగీకరించినా అంగీకరించకపోయినా వారి దగ్గరనుంచి files తెప్పించుకొని తమ ఇష్టమువచ్చినటువంటి orders వేయవచ్చు, వారికి ఇష్టముంటే చాలు అదే క్లాజుకు పెట్టుకున్నట్లయితే ప్రభుత్వం దయమీద ఆధారపడవలసి ఉంటుంది. వారికి ఏ నిమిషంలో ఏమిటొస్తుందో మనకు ఏమి తెలుసు. ఈవాళ్ళ ఒక సొసైటీని రద్దుచేయాలనవచ్చు లేక ఒక సొసైటిని పెట్టాలనవచ్చు. Enquiry చట్టం ప్రకారంగా, చట్టానికి భిన్నంగా తమకు ఇష్టమున్న విధానాన్ని ఉపయోగిస్తారా లేదా అనేది అక్కడ ఉండే మనుష్యులను బట్టి ఉండే ప్రభుత్వాన్ని బట్టి ఉంటుంది. కాని ఆచరణలోమాత్రం ఇవన్నీ దృష్టిలో పెట్టుకున్నట్లయితే వీటిని ఎన్నోసార్లు దుర్వినియోగము చేయడం జరిగింది. ఒకవేళ అటువంటి ఉద్దేశం లేకపోతే అటువంటి అవకాశాలు ఉంటాయని అనుకోకపోతే అటువంటి క్లాజును పెట్టుకోవడం ప్రజాస్వామ్యం అనిమాత్రం అనిపించుకోదని నేను మనవిచేస్తున్నాను. అయితే ఈవాళ రిజిష్ట్రారుగారు ఉండవలసిన అవసరం లేదని, ఈ cooperative movement లో రిజిష్ట్రారుగారి agency అవసరంలేదని నేను చెప్పలేదు. రిజిష్ట్రార్ agency లేక మరో agency ఉండాలి. రిజిష్ట్రార్ agency ని మనం అంగీకరిద్దాము. కాని ఆ agency యొక్క స్వరూపము ఎట్లా ఉండాలో గమనించాలి. Congress ను inaugurate చేస్తూ Prime Minister గారు చెప్పినట్లుకూడా అసలు

ఈ అధికారం నుండి ఈ cooperative movement స్వేచ్ఛగా ఉండాలి అని అనేకసార్లు చెప్పారుట; ఈవాళ పత్రికలలో వార్త వచ్చింది. ప్రతిపక్షసభ్యులు చెప్పిన మాటలు కాకపోయినా లేక కొందరు చెప్పిన మాటలు కాకపోయినా కనీసం ప్రధానమంత్రి చెప్పిన మాటలనైనా మనము ఒప్పుకోవచ్చు. ఈ బిల్లులో దానికి అనుగుణముగా మార్పులు పెట్టుకోవచ్చు. కాని మొదటినుంచి చివరదాకా, 'అ' నుంచి 'క్ష' దాకా రిజిష్ట్రారుగారికి, ప్రభుత్వానికి అధికారాలు పుచ్చుకొనిన తరువాత ఈ సహకార సంఘాలు స్వేచ్ఛగా ఉంటాయని స్వేచ్ఛగా తమ కార్యకలాపాలు కొనసాగించుకొంటాయనే నమ్మకం మాత్రం లేదు. అందువల్ల ప్రధాన మంత్రి సలహాలను బిల్లులో పొందుపరచారని అనుకోవడానికి వీలులేదు. అందువల్ల రిజిష్ట్రారుగారికి technical గా, financial issues లో guide చేయడం, audit చేయడం, enquiry చేయడం, దానిని సర్దుపాటు చేయడం అవసరమైన సలహాలు ఇవ్వడం చేస్తే బాగుంటుంది తప్ప direct చేయడం, control చేయడం లేకపోతే dismiss చేయడం supersede చేయడంవంటి అధికారాలు ఇవ్వడం ప్రజాస్వామ్యం మాత్రం కాదు. Guide చేసే మాటలు పెట్టండి, address చేసే మాటలు పెట్టండి. ఎక్కడైనా తప్పనిసరి పరిస్థితులు వస్తే action తీసుకోవడానికి ప్రభుత్వానికి rare occasions లో చర్య తీసుకోవడానికి కొన్ని provisions పెడితే బాగుంటుంది. ఆ limitations ఏమీకాకుండా 'as they think fit, as they feel necessary' అనేటటువంటి vague మాటలను పెట్టి అటువంటి బిల్లులో గ్రామీణ సంక్షేమ రాజ్యాన్ని తీసుకొనివస్తామని, బిల్లులో అటువంటి క్లాజులను పెట్టుకుంటే పాత బిల్లులకంటె ఇది ఏమాత్రం కూడా ఆరోగ్యకరమైనది కాదు. ఇంకా ఎక్కడైనా specific provisions లేకపోతే అటువంటి అధికారం specific గా తీసుకోవడానికి ఈ బిల్లులో చాల పెద్ద ప్రయత్నం జరిగినదని ఈబిల్లును మార్చడానికి ప్రయత్నం చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. వారి పార్టీలోకూడా ఏవో చర్చలు జరిగాయని, కాని ఆ చర్చలయొక్క పర్యవసానము గాని, లేక వారు ఇచ్చే amendments యొక్క పర్యవసానము గాని ఏదైనా ప్రజాస్వామ్యాన్ని కాస్తో కూస్తో బాగుచేయడానికి యత్నిస్తే మంచిదితప్ప ఈ ఉన్నబిల్లు వల్ల ప్రజలను ఇంకా ఆర్థికంగా వెనుకకు తీసుకొని వెళ్ళడానికి ప్రయత్నం చేయవద్దని కోరుతూ నేను ప్రార్థిస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, నేను మొదట బిల్లును ప్రతిపాదిస్తూ ఉపోద్ఘాతంలో చెప్పినట్లు ఇది rural economic welfare కు సంబంధించినటువంటి బిల్లుకాబట్టి పెక్కుమంది సభ్యులు దానిలో ఎంతో శ్రద్ధ వహించి

అనేకమైనటువంటి విమర్శలు, సూచనలు, సలహాలు వగైరా ఇచ్చినందుకు నేనెంతో సంతోషిస్తున్నాను. అయితే కొన్ని ఉపన్యాసాల ధోరణి చూచి నప్పుడు ఎక్కువ దృష్టిని ఇప్పుడు ఉన్నటువంటి పాతచట్టంలో వున్న లోపాల పైనఎక్కువగా లగ్నముచేసినట్లు కనిపిస్తున్నది. క్రొత్త బిల్లులోని మార్పులు, ఇప్పుడున్నటువంటి పరిస్థితిని ఏ విధముగా కొంతవరకు మెరగు పరచడానికి ఉపయోగకారి అవుతుందనేటటువంటి దానిపైన దృష్టి కొంచెము తక్కువ అయినదేమోనని నేను బాధ పడుతున్నాను. ఇప్పుడు ఉన్నటువంటి పద్ధతులగురించి సహేతుకమైన విమర్శలు కూడాలేకపోలేదు. కాని మనము మొత్తము పైన చూచుకొన్నపుడు విమర్శలు ఏవో specific instances కానివ్వండి, general గా మాట్లాడడం కానివ్వండి ఏమైనప్పటికి, మెంబర్సుగా చేర్చుకోవడంలేదు, వారి యిష్టం వస్తే చేరుకుంటారు లేకపోదే లేదా? Misappropriation జరుగుతున్నది, మీరుఏమీ తగిన శ్రద్ధ తీసుకోవడంలేదు, శీఘ్రంగా చర్యతీసుకోవడం లేదు, అప్పులు వారిష్టంవచ్చిన వారికి ఇస్తున్నారు ఎన్నికలువారిష్టం వచ్చినట్లు జరుపుకుంటున్నారు అనేటటువంటి మాటలు మొత్తంమీద మాసభ్యుల దగ్గర నుంచి కానివ్వండి ఎదరి సభ్యుల దగ్గరనుంచి కానివ్వండి వచ్చి ఉన్నాయి. ఇది కొంతనిజం కాదని చెప్పడానికి కూడా వీలులేదు. అది ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితి. ఈ పరిస్థితిని బాగుపరచాలి. సాధ్యమైనంత వరకు మనము ప్రయత్నం చేసి చట్టములో వచ్చేటటువంటి పద్ధతుల వల్లకాని ఇతర రూపములోగాని మనము దానిని బాగు పరచాలి. ఒక ప్రక్కన democretise చేయాలి, మీరు అధికారం అంతా రిజిస్ట్రారు చేతులలో పెడుతున్నారు అనేటటువంటి ఒక విమర్శ చూస్తే పరస్పరముగా కొంచెము విరుద్ధముగా ఉన్నది. రెండవ ప్రక్క membership చేర్చుకోకుండా పోతే మీరు ఏమి చేస్తున్నారు, ఎన్నికలు పెట్టకపోతే మీరు ఏమి చేస్తున్నారు misappropriation వస్తే మీరు ఏమి చేస్తున్నారు, లేక ఈ అప్పులు కొంతమందికి select people కే యిస్తున్నారు, ఈ service ఒక set of people కు దొరకుతున్నది, మీరు ఏమి చేస్తున్నారు అనేటటువంటి మాట మనము వింటున్నాము. మనము అటువంటి వన్నీ బాగు పరచడానికి ఏదైనా ఏజన్సీని work చేసుకోవలెనా, లేదా అనేది మనము దీర్ఘంగా ఆలోచించుకోవాలి. ముఖ్యంగా పెద్దవారు పండిత్ నెహ్రూ గారు చెప్పినటువంటిది లేకపోతే ఈ రోజు పత్రికలలో వచ్చినటువంటి దానిని కూడాను అసందర్భంగా ప్రయోగించడము కూడా జరిగింది. నిజమే నేను కోరుతున్నాను. అందరూ కోరుతున్నాము, ఇది సహకారోద్యమము, ఇది ప్రజా ఉద్యమముగా మారాలి. మారే దానికి మనము దోహదము చేయాలి అనేటటువంటిది నిస్సందేహమైనటువంటి

మాట. అదితప్పకుండా అందరూ కూడా ఒప్పుకోవలసిందే. పండిట్ జవహర్లాల్ నెహ్రూగారు my grateful thanks, Sir,—చెప్పతూ, ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మహారాష్ట్ర, ఇవి చక్కగా చేస్తున్నాయని ఒక compliment కూడా ఇచ్చారు. కాని ఆవిధంగా అన్నంత మాత్రాన, అంత చక్కగా ఉన్నదని అనుకోడానికి వీలులేదు. లోపాలు ఉన్నాయి. లేవని కాదు, ఒక విధంగా, బాగా చేస్తున్నాయని. మాడండి, బీహారు గాష్ట్రంలోగాని, మధ్యప్రదేశ్ రాష్ట్రంలోగాని, ఇంకా ఉత్తర రాష్ట్రాలలో ఈ రోజుకు అనేక మైనటువంటి Co-operative సంస్థలకు ఉద్యోగస్తులే అధ్యక్షులుగాను, Secretaries గానూ వర్గా రాగాఉంటూ కార్యక్రమం జరుపుతున్నారు. ఆ పరిస్థితి ఇక్కడ లేదు. ఇక్కడ దీంట్లో ఏమిటి ఉన్నదీ official interference ? ఒక సంఘాన్ని గాని, ఒక Bank ను గాని ఒక marketing societies ని గాని ఇంకొకటిగాని, నడుపు కోడానికి సర్వాధికారాలు వాళ్లకే ఉన్నాయి. కాని మనము కొన్ని కట్టుదిట్టాలు చేసుకోవలసిన అవసరం ఉన్నది. ప్రశ్నోత్తరాల సమయంలో, సర్వేశ్వరరావుగారు, దేశపాండేగారు కొన్ని instances చెప్పారు, మూడు సంవత్సరాలుగా ఒకాయన elections జరపలేదు, ఏమీ చేయలేదని సర్వేశ్వరరావుగారు చెప్పారు. ఒకాయన లక్ష రూపాయిలు తీసుకొని పరిగెత్తిపోయినాడని, ఇంకొకాయన 20 వేలు తీసుకొని పరిగెత్తి పోయినాడని చెప్పినారు. మరి దీనిని remedy గా ఏమి చేయాలి ? ఏదైనా తగు చర్య time లో తీసుకోలేదంటే నేను ఒప్పుకుంటాను. కాని దీనికొక supervisory authority ని గాని లేక ఒక guidance authority లేకపోతే, ఏదైనా పొరపాట్లు జరుగుతున్నప్పుడు, దానిని correct చేసేటటువంటి authority అనేటటువంటిది ఉండవలసిన అవసరం ఉన్నదా లేదా? ఇప్పుడు ప్రసాదరావుగారు, ఒక మాట చెప్పినా, చాలా చక్కని మాట చెప్పారు; మనకు ఒక agency ఉండి రాలని. Agency ఉండి రాలని అనుకొన్నప్పుడు, ఈ agency కి ఉండవలసిన అధికారాలు ఏమిటీ ? మనము clause by clause కు పోయినప్పుడు, ఆ విమర్శలలోకి రావచ్చును, తప్పకుండావస్తాము కూడాను. Misappropriation జరిగితే, ఈ రోజుకు Registrar గారికి అధికారంలేదు ఆ పుస్తకాలైనా cease చేయడానికి. misappropriation అని తెలుసు కోవాలంటే cash book తీసుకోవాలి, ఆ Resolutions తీసుకోవాలి, ఇతర records తీసుకోవాలి. వారు ఆ పుస్తకాలతోసహా గైరుహాజరు, కాబట్టి Registrar గారికి ఆ Powers ఉండవలెనా లేదా ? గౌరవసభ్యులు అనవచ్చును cases త్వరగా పెట్టండని. కాని ఆ పుస్తకాలు మొదలైనవి తీసుకోవాలంటే, 5 సార్లు ఆఫీసర్లు పోయినా అవి దొరకవు. ఆఫీసు తాళము వేసి ఉంటారు. ఇటువంటి అనేకమైన

ఇబ్బందులు ఉన్నాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని, ఇది democratic institution గా grow కావాలనేటటువంటి విధానానికి అడ్డురాకుండ సాధ్యమైనంతవరకు తప్పులుజరగకుండా ఉండేందుకు ఒకరకమైన correctional attitude, ఒక guidance attitude మనము పెట్టుకోవాలా! అందుకనే మనము కూడా అనుకొంటున్నాము. మీకు తెలియనిది కాదు. Audit Wing separate గా పెట్టాలని అనుకొన్నాము. Audit wing should be completely separate subject to the general superintendence of the Registrar అని పెట్టాము తప్ప day to day working లో గాని, administrationలో గాని Registrar గారికి ఏమీ సంబంధం ఉండదు. నేను ఇంకొక రహస్యం చెప్పదలచుకొన్నాను. 2, 3 రోజుల క్రితమే నేనొక decision తీసుకొన్నాను. Chief Auditor అనేవాడు ఏదో Departmental man గా అసలు, ఒక Deputy Registrar promoted as Joint Registrar లేక ఒక Joint Registrar గాని ఉండడానికి వీలులేదు. దానికి ఒక Chartered Accountant ను తీసుకొని అతనిని ఒక separate wing గా పెట్టుకొని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకొనాలని అనుకొన్నాము. ఆ కార్యక్రమం ప్రకారమే పోతున్నాము. అనేకమైనటువంటి తప్పులు గాని, ఒప్పులుగాని ఇందులో లేకపోలేదు. దీనిని ఎట్లా మనము correct చేయాలనేది మనము ఆలోచించాలి. ఏదో ఉపన్యాసాలు చెప్పితేకాదు. అనేక రకాలైన సంస్థలు ఉన్నాయి. credit societies, urban societies, marketing societies, Central Banks ఇంకా ఈవిధంగా Riksha Pullers Associations మొదలుకొని అనేక సొసైటీలు ఉన్నాయి. మొత్తము 27,936 సంస్థలు ఉన్నాయి. ఈ సంస్థలు, అవి కేవలం ఒక ప్రత్యేకమైనటువంటి అధికారియొక్క నిత్య పర్యవేక్షణక్రింద జరిగి ఇదంతా సక్రమంగా చేయడం అంటే అసంభవము. అందుకని మనము కొంత institutional changes చేసి, ఏవైతే evils వాటిలోకి రావడానికి అవకాశము ఉన్నదో, వాటిని సాధ్యమైనంతవరకు pluck చేయాలని, వాటిని నిరోధించాలని ప్రయత్నం చేస్తున్నాము. For instance, ఈ cooperative societies లో membership విషయం ఉన్నది. చాలామంది అంటున్నారు, ఏమిటి ఈ Registrar గారికి appeal power అన్నారు. ఈ cooperative society అనేదేమీ charitable institution కాదు, లేక ఏదో ఒక political institution కాదు. పంచాయిత్ బోర్డు అంటే మనం ఒకటే ఉత్తరువు వేయించవచ్చు, దీంట్లో ఉన్నటువంటి ఈ adults నంతా enrol చేయండి, వారు సభ్యులయి ఉంటారు; వారికి వోటింగు ఉంటుందని. అంతేగాని, cooperative society లో, every adult in a village is a member అనడానికి వీలులేదు. మనము చేస్తున్నటువంటిది సాధ్యమైనంత

వరకు గ్రామంలో ఉండేటటువంటి వారికి ఈ cooperative society లో చేరడానికి, వారిని చేర్చుకోడానికి సరిఅయినటువంటి అవకాశాలు ఇవ్వాలి. All right, Registrar గారికి power పెట్టవద్దు, ఆ power తీసివేస్తాము అనుకొంటె. ఒకాయన నా సంఘములోకి చేరుతాను అంటాడు. 'No, you are not eligible get out' అంటాను నేను. మరి, దానికి ఏమిటి remedy? ఎవరు remedy? ఒక delegated authority, ఒక Registrar, దానినేమైనా చూడవలసిన అవసరమున్నదా లేదా? నేను get out అంటె get out అనేనా? కాబట్టి confuse చేయరాదు మనము. Open membership లాంటి, ప్రతి ఒక్కరికి సంఘములో చేరడానికి అవకాశం ఇవ్వాలి. దానికి మనము తగు చర్యలు తీసుకోవాలి. దీంట్లోనే ఒకటి పెట్టినాము, సెక్షను 7 లోనో 8 లోనో, ఒక insane person గాని insolvent person గాని, ఈ కారణాలు ఉంటె అతడు అర్హుడు కాడు అని ఇవి disqualifications అన్నాము. ఇంతకంటె disqualifications లేవు గాని ఏమైనా ప్రత్యేక సందర్భాలలో, sufficient cause ఉన్నప్పుడు, అని పెట్టాము. అదికూడా Joint Select Committee లో దీర్ఘంగా ఆలోచించాము. Sufficient cause అంటె ఊరికే Registrar నాకు ఇష్టంలేదు అని తన ఇష్టప్రకారం చేయడానికి వీలులేదు. Sufficient cause అంటె, దానికి సహేతుకమైన కారణం చక్కని కారణం ఉండాలి, courtలో చెల్లగలిగేటటువంటి కారణం చూపించాలి తప్ప, నీవు నాకు ఇష్టంలేదు, నీవు నల్లగ ఉన్నావు, తెల్లగ ఉన్నావు అని అనడానికి వీలులేదు. ఇంకొక ప్రక్కగ్రామములో ఉన్నటువంటి సభ్యుడు అనేక కారణాల వల్ల, ఇక్కడ కూడా చేరతానని అంటాడు, దానికి కారణాలు ఉంటాయి, మనము చెప్పలేము. అందుకని ఇటువంటి ప్రత్యేకమైనటువంటి కారణాలు ఉంటాయి. ప్రతిఒక్కదాన్ని మనము చట్టములో ఉదహరించలేము. అందుకనే దానికొక general clause పెట్టాము, sufficient cause అనే పదాలు పెట్టి. But the general tendency is that it must be open membership. It must be eligible for everybody. మేము దీర్ఘంగా ఆలోచించాము. ఇట్లా చేస్తూఉంటె, ఇతరులు appeal పెట్టడము, applications పెట్టడం, ఇవి నెలలతరబడి సంవత్సరాల తరబడి అట్లాగే ఉండి ఉంటాయి. కాబట్టి మనము ఏదైనా తగు చర్య శీఘ్రంగా తీసుకోడానికి అవకాశం కలిగించాలని, two months లోపల ఏదైనా సహేతుకమైన కారణాలతో గనుక నీవు member కావడానికి వీలులేదు అనేది వ్రాస్తవమైతే తప్ప, automatically he becomes a member of the Cooperative Society అన్నాము. అతనికి సరిఅయినటువంటి హక్కు ఇచ్చి, అతనిని eligible చేయడమే కాకుండా, తప్పకుండా అతడు చేరడానికి మనము

అవకాశం ఇస్తున్నాము. ఇంతకంటె పెద్ద అవకాశము ఇంకొకటి లేదని మనవి చేస్తున్నాను. ఎక్కడైనా సహేతుక కారణాలవల్ల refuse అయినాడనుకొంటె, appeal చేసుకోడానికి అధికారము ఉన్నది. అందుకని restricted membership అని గాని, చేరదలచుకొన్నవారికి సరియైన అవకాశాలు లేవనిగాని అనుకోడం సరిఅయినది కాదని, నేను తమ ద్వారా మనవిచేస్తున్నాను. సొసైటీస్ అన్ కాన్స్టిట్యూషనల్ అని దేశపాండేగారు ఒక చిన్న పాయింట్ లేవదీశారు. ఇందులో ఏమీ అన్ కాన్స్టిట్యూషనల్ లేదు. అంతా క్వయట్ కాన్స్టిట్యూషనల్. ఈ సూపర్ సిషన్లు. యీఅరేంజ్ చేసిన యాక్ట్స్— అనేక మైనటువంటివి సుప్రీమ్‌కోర్టుకు, హైకోర్టుకు ఆల్ పాజిబుల్ కోర్ట్సుకు వెళ్ళినటు వంటివి— ఇవన్నీ ఇదివరకే నిర్ణయించబడినవికాబట్టి నేను పెద్దగా దానినిగురించి చెప్పవలసిన అవసరం లేదు.

సొసైటీస్ రిజిష్ట్రేషన్‌గురించి విశ్వేశ్వరరావుగారు, మరికొందరు పెద్దలు మాట్లాడుతూ "360 లక్షలమంది ప్రజలు ఆంధ్రదేశంలో ఉన్నారు; అందులో దాదాపు సగంమంది అడల్ట్స ఉంటారనుకొంటే, 180 లక్షలమంది అడల్ట్స ఉన్నారు; ఒక గ్రామంలో 2000 మంది జనాభా ఉన్నారు. ఆ ఒక గ్రామంలో వెయ్యిమంది అడల్ట్స ఉంటారు. పదిమందికి మీరు సంఘం ఇవ్వవచ్చునని అన్నారుకదా, పది మందిని చొప్పున చేర్చుకొంటూ గ్రామానికి ఓ వంద సంఘాలు పెట్టకూడదా ? ఇందులో ఏమి వచ్చింది నష్టం ?" అన్నారు. దానికి నేను వేరే కారణాలు చెప్ప నవసరం లేదు. It won't be a corporate body or society దానిపైన పెద్ద ఆర్గ్యుమెంట్ నేను చెప్పవలసిన అవసరం లేదు. కో-ఆపరేటివ్ లా కు సంబం ధించిన ఎక్స్‌పర్ట్స కమిటీకానీండి, ఇతరులు కానీండి "దానికి ఒక రిస్ట్రిక్షన్ ఉండాలి" అన్నారు. ఇప్పుడు ఎవరైనా ఐదుగురు కలిసి ఏదైనా ఒక సంఘం పెట్టుకోవాలనుకొంటే లక్షణంగా పెట్టుకోనివ్వండి. ఎవరికి ఆక్షేపణలేదు. అయితే— It wont' get the necessary assistance from the Government or it won't get the assistance from other Banks. అంతే తప్ప, ఐదుగురు చేరి లక్షణంగా ఏ సంఘమైనా పెట్టుకోవచ్చును; ఏమీ ఇబ్బందిలేదు. నేను ఇందాక చెప్పినట్లు ఈ రాష్ట్రంలో 27936 సంస్థలు ఉన్నవి. మెంబర్స 36,42. మంది ఉన్నారు. పెయిడ్ అప్ షేర్ కేపిటల్ సుమారు 22 కోట్లవరకు ఉంది. రిజర్వు ఫండ్స- ఇతర ఫండ్స సుమారు 11 కోట్లు ఉంది. బారోయింగ్స 101 కోట్ల పై చిల్లర ఉంది లోన్స్ ఇస్యూడ్ 105 కోట్లు పై చిల్లర ఉంది. డిపాజిట్స 16 కోట్లు ఉన్నవి. వర్కింగ్ కేపిటల్ 150 కోట్లు ఉన్నవి. కాబట్టి ఇవి కేవలం

డబ్బుతో కూడుకొన్నటువంటి సంస్థలు. అందుకని "మనం ఇష్టం వచ్చినట్లు గ్రామాలలో పార్టీలున్నాయి కాబట్టి అడిగినవాడికల్లా ఒక సంఘం ఇస్తే తగాదాలు తగ్గిపోతాయి" అని అంటే ఇది కొంచెం అర్థరహితమైన మాట అని నేను అనుకొంటున్నాను. ఒక పొలిటికల్ పార్టీస్ యేకాదు. పదిమంది చేరవచ్చును. నాకు ఒక సంఘం ఇవ్వమనవచ్చును. మనం యీ బిల్లులోని క్లాజులో ఏమి పెట్టామంటే— ప్రమోట్ చేయటానికి పదిమంది అయినా ఉండాలని అన్నాము. ఇప్పుడు యీ క్వశ్చన్ పెద్ద రెయిజ్ కాదండి. ఇప్పటికి— 99 per cent of the villages are covered by the societies... and in some districts like Krishna, it is hundred per cent...కాబట్టి మనం ఆర్గనైజ్ చేయవలసినవి, రిజిష్టర్ చేయవలసినవి చాలా సొసైటీలు ఉన్నవి. ఇందాక వెంకటరత్నంగారు చెప్పినట్లు ఇది ఒక లైఫ్ ఆఫ్ సొసైటీ. ఒక క్రెడిట్ సొసైటీ ఉన్నదనుకోండి- ఒక విలేజ్‌కు ఒక సొసైటీ; వన్ లైఫ్ ఆఫ్ సొసైటీ. ఒక విలేజ్‌లో ఒక లేబర్ కాంట్రాక్ట్ సొసైటీ ఉండవచ్చును. లేకపోతే ఒక టెనంట్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఉండవచ్చును: లేకపోతే హేండ్‌లూమ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఉండవచ్చును. కాని క్రెడిట్ సొసైటీ అనేటటువంటిది- వన్ విలేజ్ వన్ సొసైటీ- అని మన పెద్దలు చెప్పినారు. మొట్టమొదట నేను ఓపెనింగ్ స్పీచ్‌లోనే చెప్పినట్లు కో-ఆపరేటివ్‌లాకు సంబంధించిన ఎక్స్‌పర్ట్ కమిటీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా. మన చుట్టుప్రక్కల రాష్ట్రాలలో ఉన్న చట్టాలు, మన జాయింట్ సెలక్ట్ కమిటీ, రీజినల్ కమిటీ- పరిశీలనచేసి వడపోసిన తర్వాత వచ్చినటువంటిదే యీ బిల్లు, అంతేగాని ఏదో తాత్కాలికంగా మనస్సులో అనుకొని తీసుకువచ్చినటువంటి బిల్లు కాదు ఇది. అక్కడక్కడ కొన్ని గ్రామాలలో రెండు ఉంటే ఉండవచ్చును. దాని విషయమై ఇంటర్‌ఫియరెన్స్ అయ్యేది ఏమీలేదు. ఫ్యూచర్ రి-ఆర్గనైజేషన్ ఆఫ్ సొసైటీస్‌లో— ఒక గ్రామానికి ఒక సొసైటీ— అది రిజిష్టర్ చేసినటువంటి సొసైటీ— ఉండాలని అనుకొన్నాము. one village— one society... కొన్ని లార్జ్ సైజ్డ్ సొసైటీస్ ఉన్నవి. "సొసైటీలను ఎమాల్గమేట్ చేయటానికి, లేదా ఒక సొసైటీని డివిజన్ చేయటానికి మీ పెత్తనం ఏమి ఉంది ? ఎవరైనా ఒక గ్రామం వారు విడిపోవాలనుకొని వారు తీర్మానం చేసుకొంటే ఎందుకు విడిపోకూడదు ?" అనే మాట కూడ వచ్చింది. విడిపోవాలంటే ఎవరైనా విడిపోవచ్చును. విడిపోవటం చాలా సులభము. ఈ సొసైటీనుండి విడిపోవాలని' అనవచ్చును; విలేజ్‌కి వచ్చేటప్పటికి— మా వీధి విడిపోవాలని ఒకడు అనవచ్చును; ఇంకో వీధి విడిపోవాలని అనవచ్చును. అదికాదు ఉన్నటువంటి విషయము. అయితే ఆ సొసైటీకి అప్పులిచ్చిన సంఘంవారిని (డిస్ట్రిక్ట్ సెంట్రల్ బ్యాంక్‌గాని, ఎవరైతే ఆ సొసైటీకి అప్పు

లిచ్చారో వారిని) కనుక్కోవాలి. "ఈ లార్డ్ సైజ్డ్ సొసైటీ సంఘం ఇక్కడ ఉంది; ఇంతమంది సభ్యులు ఉన్నారు; ఇన్ని గ్రామాదులవాళ్లు ఉన్నారు" అనిచెప్పి— సెంట్రల్ బ్యాంక్ 4 లక్షలో, 3 లక్షలో, 5 లక్షలో అప్పు ఇస్తే "నేను దీంట్లోంచి తప్పించుకొని ఎగిరిపోతాను; వేరే ఇంకో సంస్థగా ఫారమ్ అవుతాను" అంటే ఫైనాన్స్ బ్యాంక్ వారి యొక్క సలహా తీసుకోవాలి. మనం జాయింట్ సెలక్టు కమిటీలో సుదీర్ఘంగా చర్చించి, ఆలోచించి "ఏదైనా విడిపోవాలని అనుకొన్నప్పుడు, లేక కలవాలని అనుకొన్నప్పుడు ఉన్నటువంటి సంస్థయొక్క టుతర్డ్ మెజారిటీ కావాలని అన్నాము. టు తర్డ్ మెజారిటీతో నిర్ణయించుకొంటే - ఫైనాన్స్ బ్యాంక్సుతో కన్సల్టు చేసి విడిపోవటానికి అవకాశం ఉంది. కాని, కొన్ని ప్రత్యేకమైన సందర్భాలు రావచ్చును. నీ కోరిక న్యాయంగా ఉన్నప్పటికీ, సహేతుకంగా ఉన్నప్పటికీ, ఫైనాన్స్ బ్యాంక్ వారు ఒప్పుకొన్నప్పటికీ టు తర్డ్ మెజారిటీ రాని పరిస్థితి ఉండవచ్చును. ఏదైనా రెండు గ్రామాలు కలిసి ఉండి, ఒక గ్రామంలో అమితమైన మెంబర్ షిప్ ఉండి, విడిపోయేటటువంటి గ్రామంలో చిన్న మెంబర్ షిప్ ఉంటే,— వారు కోరినటువంటిది సహేతుకమైనప్పటికీ, ఫైనాన్స్ బ్యాంక్ వారు ఒప్పుకొన్నప్పటికీ మేము విడగొట్టము అని అనవచ్చును. అటువంటి సందర్భంలో ఒక రిజిష్ట్రార్ కు—ఒక ఏజన్సీకి-మనం అధికారం ఇచ్చాము. "నీ అంతటనీవు కూడ, సూమోటోగా యాక్షన్ తీసుకోటానికి అవకాశం ఉన్నది" అన్నది కూడ యీ బిల్లులో అవకాశం కలుగజేశాము. మన ఇష్టంవచ్చినట్లు డివైడ్ చేసుకోటానికి, మన ఇష్టం వచ్చినట్లు ఎమల్గమేట్ చేసుకోవటానికి అక్కడి సభ్యుల ఒపీనియన్‌గాని, ఫైనాన్సింగ్ బ్యాంక్ యొక్క ఒపీనియన్‌గాని గమనించకుండా ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు తీర్మానం చేసి వెళ్లిపోయే పరిస్థితి వస్తే అది చాలా ఇబ్బందులకు దారితీస్తుంది. అది న్యాయమైనది కాదు. మహారాష్ట్ర చట్టంలోను, మద్రాసు చట్టంలోను కూడ మనం బిల్లులో ఏర్పాటుచేసిన ప్రొవిజన్‌యే ఉందితప్ప, ఇష్టం వచ్చినప్పుడల్లా, ఓ పదిమంది కూర్చుని మేం వెళ్ళిపోతామనటానికి, లేదా, రేపు ప్రొద్దున మళ్లీ దీంట్లోకి వస్తామని గాని అనటానికి— ఆటోమేటిక్‌గా ఎమల్గమేట్ కావటానికి, ఆటోమేటిక్‌గా డివిజన్ కావటానికి ఏమాత్రం అవకాశం లేదని నేను మనవిచేస్తున్నాను.

లిమిటెడ్, అన్‌లిమిటెడ్ లైబలటీస్ విషయం ఉంది. సెలక్టు కమిటీలో చర్చ చేశాము. ఇప్పుడు చాలా సంఘాలకు అన్‌లిమిటెడ్ లైబలటీ ఉంది. అవి లిమిటెడ్ లైబలటీలోకి వస్తున్నవి. ఈ అన్‌లిమిటెడ్ లయబిలిటీ, లిమిటెడ్ లైబలటీ అన్నప్పుడుకూడ ఫైనాన్స్ బ్యాంక్‌ను కనుక్కోవాలి. అప్పు ఇచ్చినది వారు; [illegible]

అన్‌లిమిటెడ్‌గా మీరు అప్పుతీసుకొని, రేపుపొద్దున మీరు లిమిటెడ్ అనేటప్పటికి ఫైనాన్స్ బ్యాంక్ ఏమవుతుంది ? ఆ రెస్‌పాన్సిబులిటీ ఏమవుతుంది, ఎవరిపైన పడుతుంది, అన్నది చూచుకోవాలి. కాబట్టి సాధ్యమైనంతవరకు ముందు వచ్చేటటువంటి సొసైటీస్ అన్నీ లిమిటెడ్ లైబలిటీ— అన్నాము. అన్‌లిమిటెడ్ లైబలిటీ అయితే ఒక చిక్కు ఉన్నది. లిమిటెడ్ లైబలిటీ అయితే ఒక చిక్కు ఉన్నది. అన్‌లిమిటెడ్ లైబలిటీగా ఉన్నప్పుడు—— కాస్త కాస్త ఆస్థి ఉన్నవారు. గ్రామంలో ఏమి ఆస్థి లేకపోయినవారు కూడ ఇందులో చేరతామంటే- అన్‌లిమిటెడ లైబలిటీకి వారు ఒప్పుకోరు. మనం అవన్నీ లిమిటెడ్ లైబలిటీ క్రింద కావాలని అనుకొన్నాము. దానికి చాలామంది వస్తూనే ఉన్నారు. లిమిటెడా, అన్‌లిమిటెడా, అన్న అధికారం కూడ మనం ఆ సంస్థలకే ఇచ్చాముతప్ప మన చేతిలో పెట్టుకొన్నది ఏమీ లేదు.

నేను ఇప్పుడే మనవిచేసినట్లు సెపరేట్ ఆడిట్‌కు కూడ మనం ప్రయత్నాలు చేస్తున్నాము. దానియొక్క విషయంగురించి చెప్పాను. అక్కడక్కడ గవర్నమెంట్ నామినేషన్స్ ఉంటూ ఉన్నవి, వన్‌తర్డ్ వరకు ఉన్నవని చెప్పాము. ఎక్కడైతే మనం షేర్ కేపిటల్‌లో పార్టిసిపేట్ చేస్తున్నామో అటువంటిచోట్ల మనం వన్‌తర్డ్‌కు పెట్టుకొన్నాము. అయితే, దీనిలో ఒక విషయము చెప్పినాము. అక్కడ అధికారులు, ఉద్యోగస్థులు ఎవరైతే ఉంటారో వారికి యీ ఎలక్షన్స్‌లో వోటు లేదు అని చెప్పాము. వారు నిలబడటానికి వీలులేదనికూడ మనం కండిషన్స్ పెట్టాము. అక్కడ సక్రమంగా జరుగుతోందా లేదా అన్నది చూడటానికి వారు ఉపయోగపడతారు; ఇతరత్రా సలహా సంప్రతింపులు ఇవ్వటానికి ఉపయోగపడతారు ఎలక్షన్స్‌లో ఏదో తారుమారుచేయటానికి వారియొక్క అఫీషియల్ యొక్క బలం తీసుకొని వారే నిలబడి అధ్యక్షులు కావటానికి అవకాశం లేకుండా చేసిన విషయం సభ్యులకు జ్ఞాపకం చేస్తున్నాను.

సుగర్ ఫ్యాక్టరీస్ గురించి పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు, ప్రసాదరావుగారు మాట్లాడుతూ "ఇవి షుగర్ ఎస్టేట్సా ?, లేక ఇవి కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీసా ? పేరు కో-ఆపరేటివ్ కాని అవి ఒక వ్యక్తిచేతిలో పెట్టిపోయినట్లు ఉంది; వీటిలో గవర్నమెంట్ జోక్యం ఎక్కువగా ఉండాలని" అన్నారు. రాజగోపాలనాయుడుగారు "గవర్నమెంట్ ఇంటర్‌ఫియరెన్స్ ఏమిటి ? దీనిలో అసలు నామినేషన్స్‌యే ఉండకూడదు" అన్నారు. మనం అబ్‌జక్టివ్‌గా ఆలోచించటం లేదేమో, కొంచెం సబ్‌జక్టివ్‌గా ఆలోచిస్తున్నామేమోనని నేను భయపడుతున్నాను. ఈ సందర్భంలో ఇదివరకే గవర్నమెంట్ ఒక నిర్ణయానికి వచ్చింది.

130 లక్షలు, 140 లక్షలు పైచిల్లర ప్రతి కో-ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీకి గవర్నమెంట్ షేర్ కేపిటల్ అనండి, గవర్నమెంట్ గ్యారంటీచేసి అక్కడ పెట్టింది అనుకోండి, ఇంత ఎక్కువగా ఉంది. మనం దానిని సేఫ్‌గార్డ్ చేసుకోవలసిన అవసరం ఉంది. పాలకొల్లు కో-ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీ మొదలగు కో-ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీస్ యొక్క వర్కింగ్ గురించి చాలామంది సభ్యులు చెప్పినారు.

(*Mr. Speaker in the Chair*)

అందుకని యిది ఉంటే బాగా ఉంటుందని మేము అనుకున్నాము. 10 మందితో చర్చ చేసినాము. పెద్దల యొక్క అభిప్రాయాలు తీసుకున్నాము. Government of India వారి అభిప్రాయం, Reserve Bank వారి అభిప్రాయం కూడ తెలుసుకున్నాము. మేము ఒక నిర్ణయానికి వచ్చినాము. Cooperative Sugar factories కు మనం కట్టవలసిన షుమారు 20, 25 లక్షల రూపాయలు, వాళ్ళు కట్టినట్లయితే వాళ్ళనే elections జరుపుకోనీయండి. నిరాక్షేపణీయమని అనుకుంటున్నాము. గవర్నమెంటు వాటిల్లో జోక్యం పుచ్చుకోడానికి కారణం-ఇంత డబ్బు ఎక్కువగా ఉన్నది. దానిని సక్రమంగా వినియోగించడానికి, అక్కడి రైతాంగానికి ఉపయోగపడేటట్లు చేయడానికి, ఆ సంస్థ సరిగా crush చేయవలసినటువంటి quantity crush చేసే సదవకాశాలు కల్పించడానికి తప్ప ఇంక వేరే కాదని మీ అందరికి వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. Sugar Factories లో Business Manager గా ఉన్న Deputy Registrars కొంచెం small people ఏమో, 150 లక్షల రూపాయలు నిర్వహించే సంస్థకు ఒక Deputy Registrar అనేవాడు ఉండడం సరైనటువంటిది కాదేమో ! Better type of officers ను వేసుకుంటే మంచిదేమోననేదికూడా ప్రభుత్వఆలోచనలో లేకపోలేదు. దీనిలో tribunals కు చక్కని అధికారాలు కల్పించినాము. Registrar కు Judicial Powers, quasi judicial Powers ఉన్నాయి. They are appealble to the Tribunals. ఎవరో మంత్రిగారికి కాదు. Tribunals కే అధికారము పెట్టినాము. Poor administration లో తప్ప Judicial functions, election disputes ఉన్నాయి. Registrar గారు yes no అంటారు అనుకోండి. ఆ పైన Appellate Authority Tribunal. ఆ Tribunal కు కూడా మద్రాసు రావలసిన పనిలేదు. కేంద్రస్థానాలకుపోవలసిన పనిలేదు. Credit society అయితే District Munsif ఇంకా పెద్ద సంస్థ అయితే Subordinate Judge of the local area అని ఈ శాసనంలో పెట్టు

కోవడం జరిగింది. అది చక్కని clause. ఏదైనా అన్యాయం జరిగింది, Deputy Registrar అన్యాయం చేశారంటే they are appellable to Tribunals. అది ఆవిధంగా correct చేసుకోడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. Election విషయంలో ప్రభుత్వ ఉద్దేశ్యం నేను మొట్ట మొదటే మనవి చేశాను. Joint Select Committee లో అత్యధిక సంఖ్యాకులు feel చేసిన అభిప్రాయం, పెద్దలు చెప్పినటువంటి సలహాయిది. సాధ్యమైనంతవరకు ఆ Cooperative సంస్థలే ఎన్నికలు నిర్వహించాలి. ఎక్కడైనా reasonable apprehesion ఉన్నప్పుడు వేరే ప్రత్యేకమైన పద్ధతులలో గవర్నమెంటు శ్రద్ధతీసుకుంటుంది. ఇదికూడా మేము Rules తో పెట్టాలనుకుంటున్నాము. పెద్ద సంస్థలు, Central Banks, Distrtct Co-operative Marketing societies Apex Banks, తాలూకాలో ఉన్న కొన్ని పెద్ద సంస్థలు, 3 వేలు, 4 వేలు సభ్యత్వం కలిగిన సంఘాలు. వీటిల్లో కొంత వరకు పరిమితంచేసి secret balolt పద్ధతిలోనే చేయాలని అనుకున్నాము. దానిని కూడా rules లో provide చేయాలని మేము యిదివరకే అనుకోవడం జరిగింది. 27 వేల చిన్న సంఘాలలో కేవలం ఉద్యోగస్థుల ద్వారాగాని, యితరుల ద్వారాగాని ఎన్నికలు పెట్టాలంటే కొన్ని లక్షల రూపాయిలు ఖర్చేతప్ప దానిలో వచ్చే ప్రయోజనంలేదు. అందుకని ఆ పద్ధతిని కూడా మేము ప్రవేశ పెట్టబోతున్నాము అని మనవి చేస్తున్నాను. Loans యివ్వడంలో కొంత delay జరుగుతున్నదని చెప్పినారు. ఒక సంవత్సరం కూడా land mortgage bank లో అవుతుందని గౌరవసభ్యులు చెప్పారు. అది పురాతన పరిస్థితేమోగాని యిప్పుడున్నటువంటి పరిస్థితిని బట్టి దాదాపు 3 మాసాలలోగానే loan యివ్వడమో ఏదో తేలిపోవడం జరుగుతున్నది. ఇది దీర్ఘకాలపు ఋణం. కొన్ని వేల రూపాయిలకు సంబంధించిన ఋణం; 20 సంవత్సరాలకు పైగా తీర్చే ఋణం. ఇది short term loan కాదు. Long term కాబట్టి కొంత enquiry చేయవలసిన అవసరం ఉన్నది. ఎవరి భూమినో ఎవరు తాకట్టు పెడితే దానివల్ల వచ్చే ప్రమాదం మనకు తెలుసు, వెంటనే ఒక ప్రశ్న వస్తుంది, వారి భూమి తాకట్టు పెట్టినారని: కాబట్టి కొంత enquiry అవసరం. అతను తాకట్టు పెట్టే భూమిమీద అతనికి హక్కు ఉన్నదా లేదా అని primafacie enquiry చేసి యివ్వడం జరుగుతున్నది. చాల period ను cut short చేశారు. ఆ safeguard తీసుకోవలసిన బాధ్యత ఉన్నది. ఈ రోజున మనం Land Mortgage Bank ద్వారా 4 కోట్ల రూపాయల పైచిల్లర అప్పులు యిస్తున్నాము. ఈ Third Plan end కు షుమారు 6 కోట్ల రూపాయలవరకు పోవాలని ఉన్నది. అటువంటి సంకల్పం

ఉన్నప్పుడు సాధ్యమైనంతవరకు delay తగ్గించి తొందరగా అందేటట్లుగా ప్రయత్నాలు చేస్తున్నారు. Consistent with security. అదికూడా చేస్తున్నారు అని మనవి చేస్తున్నాను. Ultimate గా రైతుకు పోయేటప్పటికి యింత percent interest ఉండడానికి వీలులేదు. దీనిని తగ్గించడానికి ప్రయత్నం చేయమన్న రాజగోపాలనాయుడుగారు చెప్పినారు. ఇది అనేకసార్లు, Central Bank, Apex Banks, Land mortgage Banks, ఈ సంస్థలన్నిటిలో చర్చచేయటం జరిగింది. తాలూకా బ్యాంకుగాని, District Bank గాని, Village society గాని యిటువంటి margins అన్నీ పెట్టుకుంటే అది 6½, 6 3/4, కో వస్తుంది. అదికూడా మేము Apex Banks కు Land Mortgage Banks కు చెప్తున్నాము. Ultimate గా ryot కు పోయేటప్పటికి ఈ వడ్డీపైన అతనికి ఉండడానికి వీలులేదు అనేదికూడా మనం శ్రద్ధగా చూస్తున్నాము. ఇవికొన్ని ముఖ్యమైన అంశాలు. ప్రస్తుతం అమలులోఉన్న చట్టంలో కొన్నిలోపాలు ఉన్నాయి. ఆ లోపాలు సరిదిద్దాలని మనం ప్రయత్నం చేస్తున్నాము, ఈ institutional changes ద్వారా, open membership Elections సక్రమంగా జరిపించడం, misappropriation జరిగితే వెంటనే account seize చేసి తగినచర్య తీసుకోవడం వీటన్నిటిద్వారా కొంతవరకు లోపాలు సర్దడానికి ప్రయత్నం చేసినాము. ఇంకొక complaint కూడ ఉన్నది. Co-operative society ల నుంచి రైతులకు అందే loans ఎప్పుడూ perticular number of Persons కే అందుతున్నాయి. యితరులకు దొరకడంలేదు. co-operative సంఘాలలో ఎక్కడైతే servicing తగ్గుతుందో అక్కడ attraction తగ్గుతుంది అనే complaint ఉన్నది. అది కొంతవరకు justifiable. Unjustifiable అనడానికి వీలులేదు, దీనిని ఏదైనా ఒక rotation పద్ధతిలో పెడితే బాగాఉంటుందనేది కూడా ఆలోచిస్తున్నాము, దానికి కూడా కొన్ని చిక్కులు ఉన్నాయి. ఇక్కడ ఈ సలహా వచ్చిన తరువాత అధికారులతో నేను యిది సంప్రతించినాను. ఈ సంవత్సరం loan తీసుకున్నవాడు next year రాకుండా పై next year రావచ్చు. ఎన్ని విమర్శలు చేసినా credit ముఖ్యమైనది. కడమ సంస్థలు ముఖ్యమైనవికాదని నేను చెప్పడంలేదు. Credit చాల important, నేను యిదివరకు కూడా ఒకసారి ఈ సభలోనే మనవిచేశాను. ఆంధ్రప్రదేశ్ లో సకాలంలో రైతుకు ఉపయోగపడి ఎక్కువ Production చేయించాలన్నా, సకాలంలో ఉపయోగపడాలన్నా షుమారు 200 కోట్ల రూపాయలు అయితేగాని రైతుకు సంతృప్తిగా సకాలంలో సహాయం చేశాము అనే పరిస్థితి రాదు. ఈ రోజు short term Credit కొన్ని కోట్ల రూపాయలు, medium term loan కొన్ని కోట్ల

రూపాయలు, 4 కోట్ల రూపాయలు దీర్ఘ కాలపు loan అంతా కలిపి 30, 35 కోట్ల రూపాయిలలోనే ఉన్నది. వచ్చే credit తక్కువగా ఉన్నది. Credit ఎక్కడనుంచి వస్తుంది. ఈ credit కు మన share ధనం కావాలి. Share ధనం ఎక్కువ కావాలంటే servicing దొరకాలి. servecing దొరికితేగాని సభ్యులు రారు. సభ్యులు వస్తేనేగాని share ధనం రాదు. కాబట్టి ఒక సమస్యలో ఒకటి యిమిడి పోయినది. మన share ధనం ఎక్కువచేసుకోడం ఎక్కువమందిని attract చేసుకోవడం. Deposits ను కూడ మనం ఎక్కువ attract చేయాలి దీనికి అనేకమైన ఆటంకాలు ఉన్నాయి. Private market లో 12%, 15%, 16% వస్తుంది. 5% కు బ్యాంకులో deposit చేయమంటే ఎంతమంది ముందుకు వస్తారో ఆలోచించాలి. ఈ మధ్య గవర్నమెంటు ఒక నిర్ణయం చేసినది. ఎవరైతే Central Bank లో deposit చేస్తారో, co-operative institutions లో వేస్తారో, 3 సంవత్సరములకు లోపుకాకుండా fixed deposit చేస్తే దానికి మేము గ్యారంటీ యిస్తాము. ఈ డబ్బును గురించి భయం లేదు. Co-operative సంస్థ ఏమైనప్పటికీ Government is responsible for the amount అని మేము నిర్ణయం చేసినాము, నిర్ణయంచేసిన తరువాత రిజర్వు బ్యాంకువారు ఆక్షేపణ చెప్పారు— 'మీరు అట్లా చేయడానికి వీల్లేదు' అని. అందుకు వారికి అనేక కారణాలు వున్నాయనుకోండి. ఏమి వున్నప్పటికీ, సాధ్యమైనంత వరకు మనం better administration చేసుకోవాలి. షేర్ కాపిటల్ డిపాజిట్స్ కనుక ఎక్కువ వచ్చినట్లయితే రిజర్వు బ్యాంకునుండి వచ్చే కన్సెషన్ ఆఫ్ ఫైనాన్స్ కూడా యింకా ఎక్కువగా వస్తుంది. దాని వలన మనం రైతులకు యింకా ఎక్కువ సౌకర్యం కలిగించడానికి వీలవుతుంది. ఈ రోజున, నాకు వున్న information ప్రకారం- ఈ Co-operative institutions వలన యీనాడు 56% రూరల్ ఫామిలీస్ కవర్ అవుతున్నాయి.

శ్రీ టి నాగిరెడ్డి : 46% రూరల్ ఫామిలీస్ కవర్ అవుతున్నాయనే in. formation ఎక్కడ వున్నది.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి : అదినాకు అధికారులు యిచ్చిన information.

శ్రీ టి. నాగిరెడ్డి : ఆంధ్ర దేశానికి సంబంధించి ప్రతి సంవత్సరం రిజర్వు బ్యాంకువారు, యితరులు యిస్తున్న రిపోర్టులువున్నాయి. ఇతర సర్వే రిపోర్టులు వున్నాయి. ఈ రిపోర్టులో ఎక్కడా యీ information లేదే.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : వారికి గనుక అనుమానం వుంటే నేనుకూడా ఒకసారి చూస్తాను. 46% రూరల్ ఫామిలీస్ దీనిక్రింద cover అవుతున్నాయనేది information. అయితే యిందులో యింకొక ముఖ్యమైన విషయం గమనించవలసి వున్నది. ఇప్పుడు ఒక కుటుంబంలో నలుగురైదుగురు సభ్యులు వుండవచ్చు. అందులో ఒకరు వచ్చినా కుటుంబం cover అయినట్లేననే వుద్దేశ్యంతో యిది చెప్పబడింది. మనం రిజర్వుబ్యాంకునుండి ఎక్కువ సంపాదించాలంటే మన షేర్ ధనం ఎక్కువ చేసుకోవాలి. డిపాజిట్సు ఎక్కువ చేసుకోవాలి. అందుకుమనం ప్రయత్నం చేసుకుంటున్నాం. నేను ముఖ్యంగా చెప్పేవిషయమేమంటే నాకు సంవత్సరమున్నర క్రిందట ముఖ్యమంత్రిగారు యీ శాఖను అప్పగించారు. అప్పటినుండి ఈ కో-ఆపరేటివ్ సంస్థలను కొంతవరకైనా అభివృద్ధి చేయాలని, యిదివరకటి out look లో కొంత change తీసుకురావాలని, కొంత చైతన్యం తీసుకురావాలని ప్రయత్నం చేయడం జరుగుతున్నది. 30 వేల సంస్థలతో కూడి, లక్షలాది ప్రజలతో కూడినప్పుడు యిందులో ఏమీ పొరపాట్లు వుండవని ఎవరూ అనుకొనడానికి అవకాశంలేదు. వుంటాయి. వున్నప్పటికి, కొంత activity ని తీసుకురావాలనే ప్రయత్నం చేసుకుంటున్నాం. సాధ్యమైనంత వరకు evils ను అదుపులో పెట్టుకొనడానికి ప్రయత్నం చేస్తున్నాం. అంతేకాక, గ్రామాలలో వుండేవారికి యిబ్బందులను దూరంచేసి, ప్రతిఒక్కరికి వుపయోగపడే నిమిత్తం టెరిటోరియల్ జూరిస్‌డిక్షన్ అనేదానిని ఏర్పాటుచేసి, 4,5 జిల్లాలకు ఒక జాయింట్ రిజిస్ట్రార్‌ను పెట్టి, స్టాట్యుటరీ ఆబ్లిగేషన్స్ తప్ప, తతిమ్మా పవర్స్ అన్ని వారికి యిచ్చి, కార్యక్రమం చురుకుగా నడపడం జరుగుతున్నది. దీనితోబాటు, నేను యిందాక చెప్పినట్లుగా యిందులో 'ఆడిటింగ్' చాలా ప్రధాన మైనది. దీనికి మనవద్ద వుండే తాబేదారుడు కాకుండా ఒక చార్టర్డ్ అక్కౌంటెంట్‌ను, యిండిపెండెంట్ ఆఫీసరును నియమించడం జరుగుతున్నది. రిజిస్ట్రారు జనరల్ సూపరింటెన్‌డెన్స్ తప్ప వారు ప్రత్యేకంగా పని చేస్తారని మనవి జేస్తున్నాను. దీని వలన వారు ఎక్కువ త్వరితగతిని కార్యక్రమం కొనసాగించడానికి వీలు వుంటుందని మనవి జేస్తున్నాను. దీంట్లో మనం కొంచెం new outlook తీసుకువస్తే బాగుంటుందని సీనియర్ I.A.S. ఆఫీసరును రిజిస్ట్రారుగా పెట్టుకొనడమే గాకుండా, రేపో మాపో కలెక్టర్ అయ్యేవారిని తీసుకువచ్చి, యిద్దరు I.A.S, Officers ను Joint Registrar గా పెట్టుకొనడం జరుగు తున్నది. దీనివలన కొంతకొత్త వాతావరణం ఏర్పడుతుందని ఆశిస్తున్నాం. తప్పులు జరుగు తున్నాయని, పై నుండి influence వస్తుందని ఆ influence కు వారు లోను అవుతున్నారని, యిటువంటి complaints కొంతవరకు తగ్గిద్దామనే

వుద్దేశంతో యీ చర్యలు తీసుకోనడం జరిగిందని మనవి జేస్తున్నాను. కొంత దీనిపై విమర్శచేసినప్పటికి, చాలా ముఖ్యమైన మార్పులతో సక్రమమైన పంథాలో నడిచే విధానాలతో యిది తీసుకురాబడుతున్నదనే విషయం అందరూ ఒప్పుకోవాలి. కేవలం రిజిస్ట్రారును omnipotent చేశారనడం సబబు కాదని మనవి జేస్తున్నాను. ఈ కో-ఆపరేటివ్ సంస్థలలో ముఖ్యమైన విషయాలు గమనించాలి. ఇవి independent institutions. ఆడిట్ సూపర్ విజన్, గైడెన్స్ యివి తప్ప ఏమి ప్రత్యేకమైన అధికారాలు యిస్తున్నాము. ఎవరి కుత్తుక అయినా పిసికెయ్యడానికి అధికారం యిస్తున్నామా! ఆయనకు యిష్టంలేకపోతే ఏ సంస్థనైనా తీసిపారెయ్యడానికి అవకాశం యిస్తున్నామా; అదేమీలేదే. ఇది ఒక ఏజన్సీ మనకు. ఇది వుండి తీరాలి. నేను మొట్టమొదట చెప్పినట్లుగా, ఒక సీనియర్ ఆఫీసరు మనకు ఆ ఉద్యోగిగా వుండి యీ కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పడమే తప్ప యింకొకరి చేతుల్లో పెడుతున్నా మనేదేమీలేదు. ఈ కో-ఆపరేటివ్స్‌కు యిప్పుడేకాకుండా రాబోయే ప్రణాళికలలో ఎక్కువ ప్రాముఖ్యం రాగోరుతున్నది. గ్రామీణ జీవన విధానాల నన్నింటిని యిది ఎంబ్రేస్ చేస్తుంది. ఈ విధంగా యీ కార్యక్రమాలను అభివృద్ధి చేసుకుందామని ప్రయత్నం చేస్తున్నాం, దీనిలోకూడా అనేక ఆటంకాలు రోజు రోజుకు వస్తున్నవి. అవికూడా మనకు తెలియక పోలేదు. ఒక ప్రైవేటు ట్రేడ్ దీనికి ఎంక్రొంచ్ అయి వున్నది. ఆరితేరిన వారు అనేక విధమైన కాంపిటీషన్‌తో వుంటారు. Day to day care తో మనమీ కార్యక్రమాలు చేస్తే తప్ప లాభంలేదు. అ పద్ధతులలోనే చేసుకుంటున్నాం. ఈ బిల్లుకు సంబంధించి అనేకమైన అమెండ్‌మెంట్స్‌ను నేను జాయింటు సెలెక్టు కమిటీలో ఒప్పుకున్నాను. ఇంకా అసెంబ్లీలో ఒప్పుకోనడం సాధ్యంకాదు ఆ విషయం నేను ముందే మనవిజేశాను. ఏవైనా సహేతుకంగా వుంటే ఒప్పుకోననికాదు. సాధ్యమైనంతవరకు గవర్నమెంటు తరఫున నేనుకూడా కొన్ని అమెండ్‌మెంట్సు యివ్వడం జరిగింది. రిజిస్ట్రారుకు సంపూర్ణ అధికారాలు యిస్తున్నామని, యింకా కొన్ని మీరు చెప్పారు. అది మాత్రం అపోహ అని నేను చెప్పవలసి వస్తున్నది, దానిని పాస్ చేయవలసిందిగా కోరుచున్నాను.

శ్రీ వావిళాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఈబిల్లును చాలా advanced గా తయారు చేశాము అంటున్నారు, జరగబోయే ఎలక్షన్స్ యీబిల్లు చట్టమై అమలు లోనికి వచ్చేవరకు ఆపే ప్రయత్నం ఏమైనా చేస్తారా; అందుకేమైనా డైరెక్టివ్ వెంటనే యిస్తారా ?

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, మంత్రిగారు ఒక విషయాన్ని mis-represent చేశారు. పదిమంది వెళ్లి సొసైటీ ఏర్పాటు చేయమంటారు అని నేను చెప్పినట్టుగా చెప్పారు. నేను ఆవిషయాన్నిగూర్చి స్పష్టంగా చెప్పాను, ఒక గ్రామానికి ఒక క్రెడిట్ సొసైటీ వుండాలి. నాన్ క్రెడిటు సొసైటీ వచ్చినప్పటికి, అక్కడ పరిస్థితులనుబట్టి వాటిని ఎక్కువగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నించాలి. ప్రతి పదిమంది వెళ్ళినప్పుడు సొసైటీని ఏర్పాటుచేయాలి అనికాదు. దీనికి మంత్రి గారు మిస్ రిప్రజెంట్ చేస్తున్నారు.

అలాగే ఎలక్షన్స్‌గూర్చికూడా నేను చాలాస్పష్టంగా చెప్పడం జరిగింది.మంత్రి గారు మొదట చెప్పినట్లుగాక, యిప్పుడు మళ్లీ నాన‌ఫిషియల్ జరపాలి అంటూ ఎందుకు వెనక్కి వెళ్ళిపోతున్నారో అర్ధంకావడంలేదు. వారు యిదివరకు చెప్పి నట్లుగా అఫిషియల్స్ ఎలక్షన్స్ జరపడం, దానిపై అప్పీలుకు ట్రిబ్యునల్‌కు వెళ్ళడం వుండాలి. దానికి వారిప్పుడు ఎందుకు అంగీకరించడం లేదో తెలియడం లేదు.

శ్రీ జి. సి. వెంకన్న : అధ్యక్షా, క్లాజు 6 (B) లో పదిమంది—

మిష్టర్ స్పీకర్ : ఆ క్లాజు వచ్చినప్పుడు మీరావిషయం చెప్పవచ్చును.

శ్రీ జి. సి. వెంకన్న : పదిమంది అప్లికేషన్ పెడితే రిజిష్ట్రార్ ఆలోచిస్తారు అని మంత్రిగారు చెప్పారు. అయితే అది చూడడానికి బాగానే వున్నదిగాని. ఆచరణలో ఆవిధంగా జరగడంలేదు. రెండేళ్ళ క్రిందట గుంతకల్ తనఖా బ్యాంకుకు సంబంధించి కొంతమంది అప్లికేషన్ పెట్టుకున్నారు. ఇంతవరకు దానిని రిజిష్టర్ చేయలేదు. సిఫార్సు అయింది. ఆ సిఫార్సును నేటివరకు అలాగే అట్టిపెట్టారు. కారణమేమిటంటే ప్రకటన చేయలేదు. ఎవరికి తెలియకుండా చేయుటమేమిటని అంటున్నారు. Stay ఇచ్చారు. ఒకటిన్నర సంవత్సరం అయిన ప్పటికి యింతవరకు vacate చేయలేదు. ఇదివరకు చెప్పడానికి బాగానే వుంటుంది గాని, ఆచరణలో జరగడం లేదని మనవి చేస్తున్నాను. దీనికి మంత్రిగారు సమా ధానం యివ్వాలి.

అలాగే మరొక విషయం వుంది. ఇందులో పశువుల మేత, సేద్యపు పని ముట్లు మొదలైనవి జప్తుచేయడానికి అవకాశం యిచ్చారు. రెవిన్యూ కలెక్షన్స్ చేసేటప్పుడు కూడా రెండెద్దులు, దున్నుకొనడానికిగాను ధాన్యం, మేత, పని ముట్లు జప్తు చేయకూడదని రెవిన్యూ ఆక్టులోవున్నది. ఆ విధంగా యిందులో కూడ దానిని పొందుపర్చనందుకు విచారాన్ని తెలియజేస్తున్నాను.

కరువుకాటకాలు, వడగండ్లవాన వచ్చి. పంటలు పోయినప్పుడు ప్రభుత్వం శిస్తు రెమిషను యిచ్చేటప్పుడు సహకార సంఘాలు అంటున్నాము కాని సహకారం పోయి అహంకారం వస్తుంది. శిస్తు రెమిషను యిచ్చినప్పుడు కూడ పోస్ట్‌పోన్ చేయడానికికూడ క్లాజులో పొందుపరచలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ : Misappropriation కు సంబంధించి-బంటుమిల్లి. తాడేపల్లిగూడెం, కొవ్వూరు, ఏలూరు- సహకార సంస్థలగురించి ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. అవి ఎంక్వయిరీలో వున్నాయా, ఎంక్వయిరీ చేస్తారా ? మంత్రిగారు వాటిగురించి ఏమీ చెప్పకుండా వదిలేశారు.

శ్రీ కె. గోవిందరావు : కో-ఆపరేటివ్ సంస్థల ఆడిట్ ఎ. జి. పర్యవేక్షణ క్రింద జరపడానికి ప్రభుత్వానికివున్న ఆక్షేపణ ఏమిటి ? లేకపోతే, శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి కూడ అధికారం లేకుండా పోతున్నది.

శ్రీ టి. నాగిరెడ్డి : 124 వ క్లాజుగురించి మంత్రిగారేమైనా చెబుతారేమో అనుకున్నాము. ఈ చట్టమునంతను తూటుపొడిచే సెక్షను యిది. The Government may, by order, direct the Registrar to make an enquiry or to take appropriate proceedings under this Act in any case specified in the order. తమ యిష్టం వచ్చినట్లు, యిష్టం వచ్చినప్పుడు ఎంక్వయిరీ చేయడానికి ప్రభుత్వానికి సర్వాధికారం వున్నది. రిజిస్ట్రారుగారు యిచ్చిన రిపోర్టు....

In any case in which a direction has been given under sub-section (1), the Government may, notwithstanding anything in this Act, call for and examine the record of the proceedings of the Registrar and pass such orders in the case as they may think fit.

The Government may pass any order under this sub-section and the person likely to be affected by such order shall be given an opportunity of making his representations. ప్రభుత్వం ఇంత సర్వాధికారం ఎందుకు తీసుకుంది ? దానికి సంబంధించిన సూచనలు సెలక్టు కమిటీలో రాలేదా ? వస్తే అట్టి అధికారం జుడిషియల్ పర్సనల్‌కు యివ్వడానికి ప్రభుత్వానికి వచ్చిన అభ్యంతరం ఏమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, వెంకన్నగారికి చెప్పేదేమంటే— ఇది ఉరవకొండ బిల్లుకాదు, కో-ఆపరేటివ్ సొసైటీల బిల్లు. సిస్తు రెమిషనుకు, దీనికి ఏమాత్రం కూడ సంబంధం లేదు. రెమిషను విషయం వచ్చినప్పుడు మాట్లాడవచ్చు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు యీ చట్టం అమలుకు వచ్చేవరకు ఇప్పటి ఎలక్షనులు ఆపకూడదా అన్నారు. ఇప్పుడున్న చట్టం క్రింద ఎలక్షనులు ఆపడానికి ప్రభుత్వానికి అధికారం లేదు. అధికారం వుంటే సంతోషించేవాడనే కాని అట్టి అధికారం ఏమాత్రం కూడ లేదు.

శ్రీ వంకా సత్యనారాయణగారు ఉత్తరం కూడ వ్రాశారు. కొమ్మర వీలేజీగురించి, ఏలూరు సెంట్రల్ బ్యాంకు గురించీ. విచారణ జరుగుతూనే వున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ నాగిరెడ్డిగారు చెప్పినదానికి... ఇప్పుడు కొమ్మరలో misapptop-riation జరిగిందని allegations చేశారు. 40 వేలు ఎవరో తినిపోయారన్నారు. రిజిష్ట్రారో, శాసన సభ్యుడో వచ్చి 40 వేలు యీ సంస్థలో పోయిదంటే I have no power to direct the Registrar to go immediately and enquire into the matter.

Sri T. Nagi Reddy : Enquiry is different from taking any action and that action too has to be taken by your own authority and simply without leaving...

Sri K. Brahmananda Reddy: Why should I not take action.

Sri T. Nagi Reddy: I do not think that the Government is so anxious to take all powers into its hands. An enquiry can be made and after enquiry is made certain delegation of authority may be given. We have known decisions wherein certain political decisions were taken. Why not leave it to a judicial authority.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, ఇది కమ్యూనిస్టు పార్టీ గౌ॥ సభ్యులు యిక్కడ చెప్పిన అనేక విషయాలకు విరుద్ధంగావుంది "మీరు action తీసుకోవడం లేదు, misapproriation జరుగుతోంది, రెండు సంవత్సరాలనుంచీ ఎట్లా కూర్చు

న్నారు"; అనే దానికి వీరు చెప్పేదానికి విరుద్ధంగా వుంది. ఇందులో The Government may, by order, direct the Registrar to make an enquiry...

Sri T. Nagi Reddy: Enquiry on what ? The question is if you have got a particular power on a particular subject, it is a different matter. You want to make an enquiry. We have had the experience where the Government has taken certain decisions which are not in consonance with the democratic practice. Would the Government after making an independent enquiry see that it does not decide on its own like this.

మేము ఏ ఖమ్మం రూరల్ బ్యాంకు సంగతో యితర సంగతో చెప్పవలసిన అవసరం లేదు. అటువంటివి వారి నెత్తిమీదకు రాకుండా మార్గం ఆలోచించవలసిన పని లేదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఖమ్మం బ్యాంకు విషయం యిప్పుడు ఎందుకు ? మూడేళ్లయిపోయింది, మళ్లీ ఎలక్షన్సు అయినాయి.

Sri T. Nagi Reddy : I am again repeating,-would the Government after making an independent enquiry see that it does not decide on its own ?

Sri K. Govinda Rao : About the auditing of the Co-operative institutions, may we know under whose supervision it should be done. Why not under the supervision of the Accountant General ?

Sri K. Brahmananda Reddy: For all these functions, the Registrar is the final authority. The Accountant General does not come into the picture subject to the general supervision. As far as possible we want the auditing to be done independently. అక్కడ కూడ subject to the general superintendence అన్నాం గాని as far as possible audit కు ఎక్కువ ప్రాధాన్యత వున్నదని మనవిచేశాను. Under the general supervision of the Registrar అనుకుంటే పొరపాటు వుండదు. నాగిరెడ్డిగారికి

మళ్ళీ మనవి చేస్తున్నాను. Provided that before passing any order under this sub-section, the person likely to be affected by such order shall be given an opportunity of making his representations. There is nothing extraordinary.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :: నేను రెండు amendments పంపించాను. సెలక్టు కమిటీకి యిప్పుడు పంపడానికి direct గా వీలులేదు "రీజినలు కమిటీద్వారా సెలక్టు కమిటీకి" అని ఒకటి, రీజినలు కమిటీకి పంపాలని వారొకటి యిచ్చారు. యీ contingency వస్తుందనే ఉద్దేశంతోనే, select committee కి commit చేసే అధికారం రూల్సు ప్రకారం వున్నది. రీజినలు కమిటీవచ్చింది, దానిని circumvent చేయడానికి వీలులేదు. Original గా Rule 127 ప్రకారం వచ్చిన హక్కు రీజినలు కమిటీ వచ్చినంత మాత్రాన పోతుందా అనేది ప్రశ్న. రీజినలు కమిటీ ద్వారా సెలక్టు కమిటీకి పంపాలనేది ప్రధానమైన సంగతి, ఏ కారణం వల్ల యీ అమెండు మెంటు rule out చేశారో సెలవివ్వవలసి వుంటుంది. 127 Rule suspend అయిపోయిందా, Cancel అయిపోయిందా వుంటే దాని Position ఏమిటి.

Mr. Speaker: There is one amendment in the name of Sri Vavilasa Gopalakrishnayya:

Sri Vavilala Gopalakrishnayya: I have sent two amendments.

Mr. Speaker: The other one is disallowed.

Sri Vavilala Gopalakrishnayya: So far as the one amendment which is allowed is concerned, it seeks that the bill be recommitted to the Regional Committee. According to Rule 127 of the Assembly Rules, if the member in charge moves that the Bill as reported by the Select Committee be read a second time, any member may move as an amendment that the Bill be recommitted or be circulated or re-circulated for the purpose of obtaining public opinion or further opinion thereon. But here my point is, when the select committee sends a report, it naturally goes to the regional committee. When I request a recommittal to the Select Committee, it

naturally must go back to the Regional Committee. My intention is that it should go to the Regional Committee but ultimately for consideration to the Select Committee. It is clearly there. If I want to request the House to recommit to the Select Committee, what is the way? That is the position.

Mr. Speaker: This Bill is now under consideration before the House Under Rule 128-E, after the presentation of the report of the Regional committee on a bill, the member-in-charge may move that the bill as reported by the Regional Committee, be taken into consideration. That is the stage that the bill is before the House. Provided that any member of the Assembly may object to its being tāken into consideration if a copy of the report has not been made available for the use of members for seven days and such objection shall prevail, unless the Speaker allows the report to be taken into consideration. After the report is received, the Finance Minister has moved this motion. It has come from the Regional Committee.

Sri Tenneti Viswanadham: It is not a regional bill which affects Telangana area.

Mr. Speaker: That stage is passed. When a member in charge of a bill moves that the Bill be taken into consideration, any member may move that the bill be recommitted to the Select Committee.

The other amendment which you have given notice of is in order and that is why it has been admitted. This particular amendment does not arise at this stage. That stage has passed.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఇది రీజినలు కమిటీద్వారా వచ్చింది కనుక ఆ రిపోర్టు మీద రీజినల్ కమిటీకి వెళ్ళాలి అన్నాము.

Mr. Speaker : I am sorry, the time is over.

The House will now adjourn and meet again at 8-30 a. m. on Monday, the 2nd December, 1963.

1.32 P.M. The House then adjourued till Half past Eight of the Clock on Monday, the 2nd December, 1963.